

కాంగ్రెస్ పై నమ్మకం జూబ్లీహిల్స్ ఎన్నికతో స్పష్టమైంది : ఎమ్మెల్యే జారె


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం : హోం మంత్రి


సంపుటి : 03 సంచిక : 285 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 27-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


ఇక భారత్‌లోనే హామర్ స్మార్ట్ బాంబుల తయారీ..

## ఫ్రాన్స్‌తో బీఈఎల్ కీలక ఒప్పందం



70 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగల స్మార్ట్ బాంబు

60 శాతం విడిభాగాలు దేశీయంగానే ఉత్పత్తి చేసేలా ప్రణాళిక

నన్ను చాలెంజ్ చేస్తే..

## బీజేపీ పునాదులే కదిలిస్తా : సీఎం మమత



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు పశ్చిమ బెంగాల్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ ఇతర ప్రతి పక్షాలు సర్‌కు వ్యతిరేకంగా పోరాడు తున్నాయి. ఎస్ఐఆర్ వ్యతిరేక ర్యాలీలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి

మిగతా.. 2లో

## ప్రపంచకప్ విజేతలకు ప్రధాని అభినందన



న్యూఢిల్లీ: తొలిసారి నిర్వ హించిన అంధుల మహిళల టి20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టును ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రత్యేకంగా అభినం దించారు. ఈ విజయం సమష్టి తత్వం, అంకిత భావానికి నిదర్శ నమని ప్రధాని పేర్కొన్నారు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్య మిచ్చిన అంధుల మహిళల టి20 ప్రపంచకప్ ఫైనల్లో

మిగతా.. 2లో



వివరాలు 2లో..

## డిసెంబరు 6 నుంచి అమెరికాలో నారా లోకేశ్ పర్యటన...

8 వేల మందితో భారీ సభ!

- డిసెంబర్ మొదటి వారంలో మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన
- ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం
- డల్లాస్‌లో ప్రవాసాంధ్రులతో భారీ సమావేశం
- వివిధ నగరాల్లో పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యే అవకాశం

## ప్రపంచ మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న 18 పంటలు

# ఈ ప్రాంతంలో పండుతున్నాయి

### సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బృహత్ ప్రణాళికను సిద్ధం

- పూర్వోదయ నిధులతో రాయలసీమ అభివృద్ధికి రూ.40 వేల కోట్ల ప్రణాళిక
- రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చాలని లక్ష్యం
- 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగుకు కార్యాచరణ
- సీమ ఉత్పత్తులను దుబాయ్ మీదుగా అంతర్జాతీయ మార్కెట్లకు తరలించే ప్రణాళిక
- ఉద్యాన రైతులకు మౌలిక సదుపాయాల కల్పనపై సీఎం చంద్రబాబు సమీక్ష



రాయలసీమ, ప్రకాశం జిల్లాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బృహత్ ప్రణాళికను సిద్ధం చేసింది. పూర్వోదయ పథకం కింద లభించే నిధులను సద్వినియోగం చేసుకొని, ఈ ప్రాంతాన్ని ఉద్యాన పంటల కేంద్రంగా (హార్టికల్చర్ హబ్) తీర్చిదిద్దేందుకు రూ.40 వేల కోట్ల వ్యయంతో కార్యాచరణను రూపొందించింది.

మిగతా.. 2లో

ముంచుకొస్తున్న మరో తుపాను...

## రైతులను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు



దక్షిణ అండమాన్ సముద్రంలో తీవ్ర అల్పపీడనం

48 గంటల్లో తుపానుగా మారే అవకాశం

పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రైతులకు అచ్చెన్న సూచన

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

### విద్యుత్ రంగం ప్రధానంగా ఈ భేటీ జరిగినట్లు మంత్రులు వెల్లడి

మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది

రాబోయే పదేళ్లకు సరిపడే విద్యుత్ అవసరం పై సుదీర్ఘ చర్చ

2 వేల మెగావాట్ల పంప్ స్టోరేజ్ పవర్ కొనుగోలు చేయాలని నిర్ణయం

ప్రభుత్వ అంతర్గత విషయాలు బయటకు చెప్పేవారిపై కఠిన చర్యలు



హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు ఆమోదం తెలిపింది. హైదరాబాద్ శివారులో ఉన్న మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. అలాగే.. అలాగే విద్యుత్ రంగం ప్రధానంగా ఈ భేటీ జరిగినట్లు మంత్రులు వెల్లడించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాటలాడుతూ.. ఆదిభట్ల, పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి.. ఇలా అర్బన్ లోకల్‌బాడీలను జీహెచ్ఎంసీలో

మిగతా.. 2లో

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 : నేటి నుంచి సీఎం సమీక్షా సమావేశాలు





నవంబర్ 27న జరగనున్న సమావేశానికి మంత్రులు

ప్రతి రోజు వేర్వేరు అంశాలపై అధికారులు, మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

సమ్మిట్‌కు వచ్చే దేశీయ, విదేశీ ప్రతినిధుల రవాణా, నివాసం, భద్రత వంటి లాజిస్టిక్స్ అంశాలపై ప్రత్యేకంగా చర్చ

మౌలిక వసతులపై అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వనున్నారు.

రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీని దాటి పోవాలనుకుంటున్నారు



- రూ.4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపణ
- రేవంత్ రెడ్డి తన మునిమనవలు కూర్చుని తిన్నా తరగని ఆస్తి వెనుకేసుకోవాలని చూస్తున్నారని విమర్శ
- తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్న కేటీఆర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే దెబ్బతో అదానీ, అంబానీలను దాటిపోవాలని చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పారిశ్రామిక వాడల భూములను విక్రయించి రూ. 4 లక్షల కోట్లకు పైగా భూకుంభకోణానికి పాల్పడాలని చూస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తమ మునిమనవలు, వారి మునిమనవలు

మిగతా.. 2లో

## హక్కుల గురించి మాట్లాడతారు కానీ... బాధ్యతల గురించి ఆలోచించరు

- మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థినిని అభినందించిన మంత్రి లోకేశ్
- హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని విద్యార్థులకు సూచన
- ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన భోజనం అందించేందుకు కృషి
- విద్యార్థిని కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా
- మంగళగిరి తన కుటుంబంలా మారిపోయిందని లోకేశ్ వ్యాఖ్య



రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి అందరూ మాట్లాడతారని, కానీ బాధ్యతల గురించి ఆలో చించరని, హక్కులతో పాటు బాధ్యతలు కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంగళగిరిలోని మున్సిపల్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని కూర్మాల శ్రీ కనకపుట్లమ్మ, బుధవారం జరగనున్న 'స్టూడెంట్ మాక్ అసెంబ్లీ'కి

మిగతా.. 2లో

కేంద్రమంత్రి వ్యాఖ్యలు.. తేల్చేయాలంటూ అధిష్ఠానానికి సిద్ధరామయ్య సూచన



కర్ణాటకలో ఆగని ముఖ్యమంత్రి మార్పు అంశంపై చర్చ

రాష్ట్ర కాంగ్రెస్ గందరగోళంలో ఉందన్న కుమారస్వామి

ఇలాంటి ప్రచారానికి ముగింపు పలకాలని సిద్ధరామయ్య విజ్ఞప్తి

కర్ణాటక ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య మరోమారు స్పందించారు. కాంగ్రెస్ అది ,కారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటింది.

## భారత్‌లో తాలిబన్ మంత్రి.. ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ దాడులు.. పది మంది మృతి



మళ్లీ భగ్గుమన్న ఆఫ్ఘన్-పాక్ సరిహద్దు

మృతుల్లో 9 మంది చిన్నారులు

ఇరు దేశాల మధ్య మరోసారి పెరిగిన ఉద్రిక్తతలు

ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తార స్థాయికి చేరాయి. నిన్న అర్ధరాత్రి ఆఫ్ఘన్‌లోని ఖోస్ట్ ప్రావిన్స్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ డ్రోన్ దాడుల్లో నివాస గృహాలు ధ్వంసం కాగా...

మిగతా.. 2లో



## డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు..

ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు సర్వం సిద్ధం

సభ సజావుగా సాగేందుకు కేంద్రం కసరత్తు

ఓటర్ల జాబితా సవరణ అంశంపై కేంద్రాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్షాలు

డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది.

- ప్రధాని మోదీ, భగవత్ చేతుల మీదుగా ధ్వజారోహణం
- అయోధ్య రామ మందిరంపై కాషాయ పతాకం ఆవిష్కరణ
- ప్రధాని మోదీ, మోహన్ భగవత్ చేతుల మీదుగా ధ్వజారోహణ ఉత్సవం
- పారాచ్యూట్ నిపుణుడిచే ప్రత్యేకంగా తయారైన 22 అడుగుల జెండా
- మందిర నిర్మాణ పూర్తికి గుర్తుగా ఈ కార్యక్రమం
- రామ దర్బార్, సప్త మందిరాల్లో ప్రధాని ప్రత్యేక పూజలు



## అయోధ్య రామ మందిరంపై కాషాయ పతాకం..

రామజన్మభూమి ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ ఇవాళ ఆలయ శిఖరంపై పవిత్ర కాషాయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ 'ధ్వజారోహణ్ ఉత్సవ్' కార్యక్రమంలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పాల్గొన్నారు. ఈ వేడుక తో ఆలయ నిర్మాణ ప్రక్రియ సంపూర్ణమైంది. ఆలయం కోసం ప్రత్యేకంగా రూపొందించిన

మిగతా.. 2లో

## బాలకృష్ణ సినిమా వేడుకకు చీఫ్ గెస్ట్ గా సీఎం రేవంత్ రెడ్డి!



'అఖండ 2' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్

ఈ నెల 28న ఘనంగా జరగనున్న వేడుక

షూటింగ్ బిజీ వల్ల రాలేకపోతున్న అల్లు అర్జున్

డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల

డిసెంబర్ 4న ప్రీమియర్ షోలకు ప్లాన్ చేస్తున్న నిర్మాతలు

అఖండ భూమి



## ఇక భారత్‌లోనే హామర్ స్మార్ట్ బాంబుల తయారీ..

# ఫ్రాన్స్‌తో బీఈఎల్ కీలక ఒప్పందం

భారత రక్షణ రంగం ఆత్మనిర్భరత దిశగా మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే 'హామర్' స్మార్ట్ బాంబులను తయారు చేసేందుకు ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ , ఫ్రాన్స్‌కు చెందిన సఫ్రాన్ ఎలక్ట్రానిక్స్ %ు% డిఫెన్స్ మధ్య అధికారిక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంపై బీఈఎల్ సీఎండీ మనోజ్ జైన్, సఫ్రాన్ ఈవీపీ అలెగ్జాండర్ జీగ్లర్ సంతకాలు చేశారు. ఈ రెండు సంస్థలు కలిసి 50:50 వాటాలతో ఒక జాయింట్ వెంచర్ కంపెనీని ఏర్పాటు చేయనున్నాయి. గతంలో 2025 ఫిబ్రవరిలో జరిగిన ఏరో ఇండియా ప్రదర్శన సందర్భంగా కుదిరిన అవగాహన ఒప్పందం ఇప్పుడు కార్యరూపం దాల్చింది. హామర్ అనేది ఫ్రాన్స్‌కు చెందిన అత్యంత అధునాతన ఎయిర్-టు-గ్రౌండ్ స్మార్ట్ బాంబు. రఫేల్ యుద్ధ విమానాల నుంచి ప్రయోగిస్తే ఇది 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న శత్రు బంకర్లు, కమాండ్ సెంటర్లు, రాడార్లను కచ్చితత్వంతో ధ్వంసం చేయగలదు. గగనతలంలో తన మార్గాన్ని మార్చుకోగల సామర్థ్యం, జామింగ్‌ను తట్టుకోగల శక్తి దీని సొంతం. ఈ ఒప్పందం వల్ల 'మేకిన్ ఇండియా' కార్యక్రమానికి పెద్దపీట వేసినట్లయింది. తొలుత కొన్ని విడిభాగాలను ఫ్రాన్స్ నుంచి దిగుమతి చేసుకున్నా, దశలవారీగా 60 శాతం ఎలక్ట్రానిక్, మెకానికల్ భాగాలను దేశీయంగానే తయారు చేస్తారు. తయారీ, పరీక్ష, నాణ్యత నియంత్రణ బాధ్యతలను బీఈఎల్ చూసుకోనుంది. దీనివల్ల భారత వాయుసేన, నౌకాదళం అవసరాలకు విదేశాలపై ఆధారపడటం తగ్గుతుంది. అలాగే తేజస్ యుద్ధ విమానాల్లోనూ వీటిని అమర్చే అవకాశం ఉంటుంది. త్వరలోనే ఈ అత్యంత శక్తివంతమైన ఆయుధం భారత గడ్డపై తయారీ కానుంది.

## నన్ను చాలెంజ్ చేస్తే.. బీజేపీ పునాదులే కదిలిస్తా : సీఎం మమత

మొదటి పేజి తరువాయి

మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తనను చాలెంజ్ చేస్తే దేశంలో బీజేపీ పునాదులు కదిలిస్తానని మమత వ్యాఖ్యానించారు. బొంగావ్‌లో జరిగిన ఎస్ఐఆర్ వ్యతిరేక ర్యాలీలో మమతా బెనర్జీ ప్రసంగిస్తూ, రాష్ట్రంలోని మతువా-మెజారిటీ ప్రాంతాలలోని ఓటర్లు పౌరసత్వం (సవరణ) చట్టం ప్రకారం తమను తాము విదేశీయులుగా ప్రకటిస్తే వారిని "వెంటనే జాబితా నుండి తొలగిస్తారు" అని కూడా మమతా బెనర్జీ పేర్కొన్నారు. బీజేపీ రాజకీయంగా తనను ఓడించలేదని గతంలోనే పదిసార్లు చెప్పానని మమత మరోసారి నొక్కి వక్కాణించారు. అంతేకాదు ఎన్నికల కమిషన్ ఇకపై నిష్పాక్షిక సంస్థ కాదు, కానీ బిజెపి కమిషన్‌గా మారిపోయిందంటూ భారత ఎన్నికల సంఘం (ఇసిఐ)పై విమర్శలు గుప్పించారు. "అక్రమ బంగ్లాదేశీయులను" తొలగించడమే లక్ష్యమైతే, బిజెపి పాలిత రాష్ట్రాల్లో SIR ఎందుకు నిర్వహిస్తు న్నారని మమత ప్రశ్నించారు. అంటే పార్టీ "డబుల్ ఇంజిన్ పాలిత రాష్ట్రాల్లో కూడా చొరబాటుదారులు ఉన్నారని అంగీకరిస్తుందా అని ఆమె ఎద్దేవా చేశారు. తానుఒక దేశంగా బంగ్లాదేశ్‌ను ప్రేమిస్తున్నాననీ తమ భాషా ఒకటేనని చెప్పారు. ఏదో ఒకరోజు తనను కూడా బంగ్లాదేశీ అని పిలుస్తారని విమర్శించారు. ఈ రాష్ట్రం నుంచి ఈ జాబితా ప్రకారమే 2024లో ప్రధాని మోదీ ఓట్లు గెల్చుకున్నారు. మరి ఆ ఓట్లు తీసేస్తే కేంద్ర ప్రభుత్వం కూడా తొలగించాలా కదా అన్నారు. అసలు సర్ నిర్వహణకు ఎందుకు ఇంత తొందర పడుతున్నారని సీఎం మమత ప్రశ్నించారు. "నేను ఇక్కడ ఉన్నంత వరకు, వారు మిమ్మల్ని వెళ్లగొట్టడానికి నేను అనుమతించను. ఎవరూ మిమ్మల్ని వెళ్లగొట్టలేరు" అంటూ రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇక్కడ బంగ్లాదేశీలే సమస్య అయితే, మధ్యప్రదేశ్ , యుపీలో SIR ఎందుకు నిర్వహిస్తున్నారు? అని మమతా అటు ఈసీపైనా, ఇటు బీజేపీపైనా నిప్పులు చెరిగారు. కాగా ఇటీవలి బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం తరువాత బిహార్ గెలిచేశాం. ఇక పశ్చిమ బెంగాల్ వంతు అని బీజేపీ నేత గిరిరాజ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలకే కౌంటర్‌గానే మమతీ ప్రతిసవాల్ చేసినట్టుగా భావిస్తున్నారు.

## ముంచుకొస్తున్న మరో తుపాను...

# రైతులను అప్రమత్తం చేసిన అచ్చెన్నాయుడు

రాష్ట్రానికి తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం, వాయుగుండంగా మారి రానున్న 48 గంటల్లో తుపానుగా బలపడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు తెలిపారు. పంట నష్టం జరగకుండా రైతులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ముఖ్యంగా వరి కోతలు పూర్తిచేసిన రైతులు, తమ ధాన్యాన్ని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం తడవకుండా కాపాడు కునేందుకు ప్రభుత్వం తరఫున రైతులకు ఉచితంగా టార్పలిన్ పట్టాలు పంపిణీ చేస్తున్నామని అచ్చె న్నాయుడు వెల్లడించారు. రైతులు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించి వాటిని పొందవచ్చని తెలిపారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆదే శించారు. సముద్రం అలజడిగా ఉన్నందున మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే వేటకు వెళ్లిన వారు వెంటనే తీరానికి తిరిగి రావాలని ఆదేశించారు. ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బ ందులు తలెత్తకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

## డిసెంబరు 6 నుంచి అమెరికాలో

## నారా లోకేశ్ పర్యటన... 8 వేల మందితో భారీ సభ!

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. డిసెంబర్ మొదటి వారంలో ఆయన అమెరికాలో పర్యటించనున్నారు. రాష్ట్రంలోకి కొత్త పరిశ్రమలను ఆహ్వానించడంతో పాటు, ప్రవాసాంధ్రులను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. ఖరారైన షెడ్యూల్ ప్రకారం, డిసెంబర్ 6 నుంచి 9వ తేదీ వరకు లోకేశ్ అమెరికాలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా తొలిరోజు డిసెంబర్ 6న డల్లాస్‌లో 'తెలుగు కమ్యూనిటీ విత్ నారా లోకేశ్' అనే కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత శాన్‌ఫ్రాన్సిస్కో, న్యూ యార్క్ వంటి నగరాల్లోనూ పర్యటించి పలువురు పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యే అవకాశాలున్నాయి. ఈ పర్యటనలో భాగంగా డల్లాస్‌కు సమీపంలోని గార్లాండ్‌లో ఉన్న కర్టిస్ కల్వెల్ సెంటర్‌లో ఒక భారీ సభను నిర్వహిం చనున్నారు. దాదాపు 8 వేల మంది ప్రవాసాంధ్రులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని, కెనడా నుంచి కూడా పలువురు వస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, పెట్టుబడులతో భాగ స్వాములు కావాలని లోకేశ్ ఈ సభలో ప్రవాసాంధ్రులను కోరనున్నారు. టెక్, ఐటీ రంగాల్లో అవకాశాలు, యు వ నాయకత్వం వంటి అంశాలపై చర్చించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభు త్వం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇటీవల విశాఖ పట్నం లో జరిగిన సీఐఐ సదస్సులో రూ.13 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు సాధించినట్లు ప్రభుత్వం ప్రకటిం చిన విషయం తెలిసిందే. ఈ స్ఫూర్తితోనే మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు తాజా పర్యటన చేపడుతున్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

## : 25 నుంచి సీఎం సమీక్షా సమావేశాలు

హైదరాబాద్: డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లను ప్రారంభించింది.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నేటి నుంచి సమీక్షా సమావేశాలు జరుగనున్నాయి. ప్రతి రోజు వేర్వేరు అంశాలపై అధికారులు, మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష చేయనున్నారు.

నవంబర్ 25 - సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లు

సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు సంబంధిత విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు పాల్గొని సమ్మిట్ నిర్వహణ, కీలక కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నారు. నవంబర్ 26న లాజిస్టిక్స్, ఇతర ఏర్పాట్ల గురించి సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క పాల్గొంటారు. సమ్మిట్‌కు వచ్చే దేశీయ, విదేశీ ప్రతినిధుల రవాణా, నివాసం, భద్రత వంటి లాజిస్టిక్స్ అంశాలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. నవంబర్ 27న జరగనున్న సమావేశానికి మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు కానున్నారు. సమ్మిట్ వేదిక, రోడ్లు, కమ్యూనికేషన్, విద్యుత్, అతిథి సదుపాయాలు మొదలైన మౌలిక వసతులపై అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వనున్నారు. నవంబర్ 28న సాయంత్రం 4 గంటలకు సీఎం, మంత్రి వాకాటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి పాల్గొని విద్యాసంస్థల భాగస్వామ్యం, యువజన కార్యక్రమాలపై సమీక్షిస్తారు. దాంతో పాటు ఆ రోజు సాయంత్రం 6 గంటలకు మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ పాల్గొని పర్యాటక ప్రోత్సాహక ప్రణాళికలను పరిశీలించనున్నారు. నవంబర్ 29న సాయంత్రం 4 గంటలకు మంత్రులు తుమ్మల నాగేశ్వ రరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వాకాటి శ్రీహరి పాల్గొనబోతున్నారు. రైతులకు కొత్త అవకాశాలు, సమ్మిట్‌లో అగ్రి-ఇన్నోవేషన్ సెషన్లపై చర్చించనున్నారు. సాయంత్రం 6 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క, మోహమ్మద్ అజరుద్దీన్ పాల్గొని సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించనున్నారు. నవంబర్ 30న సీఎంతో పాటు ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనరసింహ, సంబంధిత అధికారులు పాల్గొననున్నారు. రాష్ట్రం లోని హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, మెడికల్ టూరిజం అవకాశాలు, గ్లోబల్ హెల్త్ సెషన్లపై సమగ్ర సమీక్ష జరుగుతుంది.

## ప్రపంచకప్ విజేతలకు ప్రధాని అభినందన

మొదటి పేజి తరువాయి

ఆదివారం టీమిండియా 7 వికెట్ల తేడాతో నేపాల్‌పై గెలిచి ట్రోఫీ కైవసం చేసుకుంది. 'మొదటిసారి జరిగిన అంధుల మహిళల టి20 ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచి చరిత్ర సృష్టించిన భారత జట్టుకు అభినందనలు. ఓటమి ఎరగకుండా ట్రోఫీ నెగ్గడం మరింత గొప్పవిషయం. ఇది నిజంగా చారిత్రాత్మక విజయం. జట్టు సమష్టి కృషి, పట్టుదలకు ఇది నిదర్శనం. ప్రతీ క్రీడాకారిణీ ఒక చాంపియన్. ఈ ఘనత రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుంది' అని ప్రధాని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సెమీస్‌లో ఆస్ట్రేలియాపై విజయం సాధించిన భారత్ అంతకుముందు లీగ్ దశలో శ్రీలంక, ఆస్ట్రేలియా, నేపాల్, అమెరికా, పాకిస్తాన్‌పై నెగ్గింది. అదే విధంగా.. మహిళల కబడ్డీ ప్రపంచకప్ టోర్నీలోనూ

## ప్రపంచ మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న 18 పంటలు ఈ ప్రాంతంలో పండుతున్నాయి

మొదటి పేజి తరువాయి




ప్రపంచ మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న 18 రకాల పంటలు ఈ ప్రాంతంలో పండుతున్నాయని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రైతుల జీవన ప్రమాణాలు పెంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలో పూర్వోదయ పథకం కింద రాయలసీమ ఉద్యాన పంటల అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.

రూ.40 వేల కోట్లతో బృహత్ ప్రణాళిక

రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలోని 9 జిల్లాల్లో ఉద్యాన రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఈ భారీ ప్రణాళికను అమలు చేయనుంది. నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు ఈ ప్రాంతంలోని రహదారులు, జలవనరుల ప్రాజెక్టులు, పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. దీని ద్వారా 92 క్లస్టర్లలోని సుమారు 5.98 లక్షల మంది ఉద్యాన రైతులకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరనుంది. ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా సాగు నుంచి మార్కెటింగ్ వరకు వివిధ దశల్లో రైతులకు అండగా నిలిచేందుకు రూ.14,800 కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టనున్నామని, ఇందులో రూ.9,000 కోట్లను సబ్సిడీ రూపంలో అందించనున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

రాయలసీమను హార్టికల్చర్ హబ్?గా తీర్చిదిద్దడమే లక్ష్యం

"రాయలసీమను హార్టికల్చర్ హబ్?గా తీర్చిదిద్దటమే మన లక్ష్యం. ఈ ప్రాంతంలో మొత్తం 65 రకాల ఉద్యాన పంటలు పండుతుండగా, ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న 18 రకాల పంటలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. 50 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగును విస్తరించాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు. పంటల నాణ్యతకు సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వంటి ఆధునిక పద్ధతులు పాటించాలని సూచించారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటి వసతి కల్పించి, ఆర్గానిక్ సేద్య పద్ధతులను ప్రోత్సహించాలన్నారు. ఆక్వా రంగం తరహాలోనే ఉద్యాన రంగాన్ని కూడా అగ్రస్థానానికి తీసుకెళ్లగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అరటి, బొప్పాయి, దానిమ్మ, మామిడి, ఉల్లి, టమాటా, మిరప వంటి పంటలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.సీమలో పండిన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడమే ఈ ప్రణాళికలో కీలకమని ముఖ్యమంత్రి తెలిపారు. "రైతులకు అవసరమైన కోల్డ్ చైన్, లాజిస్టిక్స్, రవాణా సదుపాయాలు కల్పించాలి. దుబాయ్ వంటి అంతర్జాతీయ కేంద్రాలకు ఎయిర్ కార్గో ద్వారా మన ఉత్పత్తులను తరలించాలి. అక్కడి నుంచి ప్రపంచంలోని ఇతర దేశాలకు ఎగుమతి చేయడం సులభమవుతుంది. ఇది సాకారమైతే ఈ ప్రాంత రైతుల భవిష్యత్తు మారిపోతుంది" అని చంద్రబాబు అన్నారు. దీనివల్ల ఉద్యాన సాగు సులభతరమై, రైతుల ఆదాయం పెరగడమే కాకుండా భూముల విలువలు కూడా పెరిగాయని, ఇందుకు తన సొంత జిల్లా అనంతపురమే ఉదాహరణ అని వివరించారు. ఈ సమావేశంలో ఆర్థిక, వ్యవసాయ, ఉద్యాన, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, జలవనరుల శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ,

## అంబానీని దాటి పోవాలనుకుంటున్నారు

మొదటి పేజి తరువాయి

కూడా కూర్చుని తిన్నా తరగని ఆస్తిని వెనుకేసుకోవాలనే దురుద్దేశంతోనే ఈ భూకుంభకోణానికి తెరలేపారని అన్నారు. తక్కువ ధరకు 9,292 ఎకరాలను ధారాదత్తం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. ఇదివరకు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములలో ప్రైవేటు వ్యక్తులు అపార్టుమెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతిస్తోందని అన్నారు. గత ఐదారు దశాబ్దాలుగా హైదరాబాద్ నగరంలో 21 పారిశ్రామిక వాడలు ఏర్పడ్డాయని ఆయన గుర్తుచేశారు. ప్రజల భూములను తీసుకుని ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చాయని, నగరం విస్తరించడంతో పరిశ్రమలు నగరం మధ్యలోకి వచ్చాయని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీల ఏర్పాటుకు గ్రిడ్ పాలసీని తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక వాడల భూములను విక్రయించి రూ.4 లక్షల కోట్లకు పైగా కుంభకోణం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. 9,292 ఎకరాల భూమిని ధారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత తెలంగాణ ప్రజలదేనని, ముఖ్యంగా విద్యార్థులు ఈ దిశగా దృష్టి సారించాలని అన్నారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికి న్యాయం జరుగుతుందా? అని ప్రశ్నించారు. తెలంగాణపై బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని అన్నారు. తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఉద్ఘాటించారు.

## బాలకృష్ణ సినిమా వేడుకకు

## చీఫ్ గెస్ట్ గా సీఎం రేవంత్ రెడ్డి!

నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న భారీ చిత్రం 'అఖండ 2'. డిసెంబర్ 5న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర బృందం ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఈ నెల 28న నిర్వహించనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుంది. ఈ వేడుకను చాలా గ్రాండ్‌గా నిర్వహించేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఈవెంట్‌కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను కూడా మరో అతిథిగా ఆహ్వానించినట్లు సమాచారం. అయితే, ప్రస్తుతం ఆయన అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటంతో ఈవెంట్‌కు రాలేకపోతున్నారని తెలిసింది. సినిమా విడుదలయ్యాక జరిగే సక్సెస్ మీట్‌లో బన్నీ పాల్గొనే అవకాశం ఉందని అంటున్నారు. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ అచంట, గోపీ అచంట నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, 'జాజికాయ జాజికాయ' పాట ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మరోవైపు, డిసెంబర్ 4వ తేదీ రాత్రి నుంచే పెయిడ్ ప్రీమియర్ షోలు ప్రదర్శించాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం చిత్ర బృందం ఎదురుచూస్తోంది.

## కేంద్రమంత్రి వ్యాఖ్యలు..

## తేల్చేయాలంటూ అధిష్ఠానానికి సిద్ధరామయ్య సూచన

మొదటి పేజి తరువాయి



అది, కారంలోకి వచ్చాక సిద్ధరామయ్య ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, సిద్ధరామయ్య, డీ.కే. శివకుమార్ చెరో రెండున్నరేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారనే ప్రచారం మొదటి నుంచి ఉంది. ఈ క్రమంలో రెండవ దఫా సీఎంగా ఉప ముఖ్యమంత్రి డీ.కే. శివకుమార్‌కు అవకాశం ఉంటుందనే ప్రచారం కొంతకాలంగా కొనసాగుతోంది.పార్టీ పెద్దలు, సిద్ధరామయ్య, ఆయన వర్గం ఈ ప్రచారాన్ని ఖండిస్తున్నప్పటికీ, ఊహాగానాలు మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య ఈ అంశంపై మరోసారి స్పందించారు. ఇటువంటి ప్రచారానికి ముగింపు పలికేలా పార్టీ అధిష్ఠానం ఒక నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. సిద్ధరామయ్య ఐదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని డీ.కే. శివకుమార్ చెబుతున్నప్పటికీ, ఆయన వర్గం ఎమ్మెల్యేల తీరు మాత్రం మరో విధంగా ఉంది. ప్రస్తుత కర్ణాటక కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై కేంద్ర మంత్రి కుమారస్వామి స్పందించారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా తీవ్ర గందరగోళంలో ఉందని ఆయన అన్నారు. మరికొన్ని నెలల్లో అనూహ్య పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. కుమారస్వామి వ్యాఖ్యల నేపథ్యంలో సిద్ధరామయ్య అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు.

## హక్కుల గురించి మాట్లాడతారు కానీ...

## బాధ్యతల గురించి ఆలోచించరు

మొదటి పేజి తరువాయి

ఎంపికైన సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా అభినం దించారు. ఈ మేరకు విద్యార్థి నిని, ఆమె కుటుంబ సభ్యులను ఉండవల్లిలోని తన నివాసానికి పిలిపించి మాట్లాడారు. మంగళగిరి బీఆర్ నగర్‌లోని మున్సిపల్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న శ్రీ కనక పుట్లమ్మ, పాఠశాలలో నిర్వ హించిన వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఈ గౌరవాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా యువశక్తి ప్రాధాన్యత గురించి తరచూ చెబుతుంటారు. రాజ్యాంగ దినోత్సవం రోజున విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహించాలనే ఆలోచనను సీఎం గారితో చర్చించి నిర్ణయించాం" అని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని లోకేశ్ వివరించారు.

## అయోధ్య రామ మందిరంపై కాషాయ పతాకం..

మొదటి పేజి తరువాయి

ఈ జెండా 22 అడుగుల పొడవు, 11 అడుగుల వెడల్పు ఉంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన ఒక పారాచ్యూట్ నిపుణుడు దీన్ని తయారు చేశారు. సుమారు 2 నుంచి 3 కిలోల బరువుండే ఈ జెండా, ఎత్తైన ప్రదేశాల్లో బలమైన గాలులను సైతం తట్టుకునేలా రూపొందించబడింది. శ్రీరాముడి సూర్యవంశ వారసత్వానికి ప్రతీకగా సూర్యుడి చిహ్నంతో పాటు ఓం, కోవిదార వృక్షం గుర్తులు ఈ జెండాపై ఉన్నాయి. అంతకుముందు ప్రధాని మోదీ, భగవత్ వేద మంత్రోచ్ఛారణల మధ్య శ్రీరామ దర్బార్ గర్భగృహంలో శ్రీరామ లల్లాకు ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్యకు చేరుకున్న ప్రధానికి ఘన స్వాగతం లభించింది. సాకేత్ కాలేజీ హెలిప్యాడ్ వద్ద సీఎం యోగి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని రోడ్‌షోలో పాల్గొని ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని ఆలయ ప్రాంగణంలోని సప్త మందిరాలను కూడా సందర్శించారు.

### డిసెంబర్ 1 నుంచి పార్లమెంట్ సమావేశాలు.. ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

మొదటి పేజి తరువాయి

పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నవంబర్ 30వ తేదీన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ భేటీలో ప్రభుత్వం చర్చకు తీసుకురావాలనుకుంటున్న బిల్లులు, ఇతర ముఖ్యమైన అంశాలపై విపక్షాలకు వివరించి, వారి సహకారం కోరనుంది. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్న ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి. అయితే, ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని సభలో బలంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సభలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం వంటి అంశాలపై చర్చించేందుకు విపక్షాలు కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యే అవకాశం ఉంది. మొత్తం మీద, ఈ సమావేశాలు అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధానికి వేదికగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

### భారత్‌లో తాలిబన్ మంత్రి.. ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ దాడులు.. పది మంది మృతి

మొదటి పేజి తరువాయి

9 మంది చిన్నారులు సహా మొత్తం 10 మంది మరణించినట్లు తాలిబన్ ప్రభుత్వం ధ్రువీకరించింది. పలు ఇతర ప్రావిన్స్‌లపైనా ఈ దాడుల ప్రభావం ఉందని పేర్కొంది. ఆఫ్ఘనిస్థాన్ వాణిజ్య మంత్రి అల్హాజ్ నూరుద్దీన్ అజీజ్ ప్రస్తుతం భారత పర్యటనలో ఉండగా ఈ దాడులు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్థాన్‌లోని పెషావర్‌లో నిన్న జరిగిన ఆత్మాహుతి దాడికి ప్రతీకారంగానే ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం ఇస్తోందని పాక్ ప్రభుత్వం చాలా కాలంగా ఆరోపిస్తోంది. గతంలోనూ ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమీర్‌ఖాన్ ముత్తాఖీ భారత్‌లో పర్యటిస్తున్న సమయంలో పాకిస్థాన్ ఇలాంటి దాడులకే పాల్పడింది. అప్పుడు టీటీపీ చీఫ్ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు పాక్ ప్రకటించింది. కీలకమైన సందర్భాల్లో పాక్ ఇలా దాడులకు దిగడం ఇరు దేశాల మధ్య వైరాన్ని మరింత పెంచుతోంది.

### కాంగ్రెస్ పై నమ్మకం జూబ్లీహిల్స్ ఎన్నికతో స్పష్టమైంది : ఎమ్మెల్యే జారె

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బుధవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరయ్యారు.సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను జారె శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. జూబ్లీహిల్స్ విజయం కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. నవీన్ యాదవ్ ప్రజలకు మరింత చేరువై పని చేస్తారని.. పూర్తి విశ్వాసంతోనే ప్రజలు పట్టం కట్టారని ఎమ్మెల్యే జారె అన్నారు.

### శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం : హోం మంత్రి

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత న్నారు.వెలగపూడి సచివాలయంలోని కార్యాలయంలో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ ఐపీఎస్, స్పెషల్ సెక్రటరీ విజయ్‌కుమార్ ఐపీఎస్, పీటీవో ఎస్పీతో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిక్షణకు సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలోని శాంతిభద్రత పరిస్థితులు, నేర నియంత్రణ, టెక్నాలజీ వినియోగం, పోలీస్ విభాగానికి అవసరమైన వనరులపై సమగ్రంగా చర్చించారు. నేర నియంత్రణకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వసతుల విషయంలో ప్రభుత్వం రాజీపడదని స్పష్టం చేశారు. త్వరలోనే అన్ని పోలీస్ స్టేషన్లకు కొత్త వాహనాలను అందుబాటులోకి తీసుకురావడానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

మొదటి పేజి తరువాయి

విలీనానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని ఈ 27 మున్సిపాలిటీలు ,కార్పొరేషన్ లను జీహెచ్ఎంసీ లో కలపాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీని అలాగే ఉంచాలా... లేక విభజించాలా అనేది భవిష్యత్‌లో నిర్ణయం తీసుకుంటాం.. రాబోయే పదేళ్ళకు సరిపడే విద్యుత్ అవసరం పై సుదీర్ఘంగా చర్చించాం. 2 వేల మెగావాట్ల పంప్ స్టోరేజ్ పవర్ కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నాం. విద్యుత్ వ్యవస్థ లో పారదర్శకత కోసమే కొత్త డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. కొత్తగా స్థాపించే పరిశ్రమలకు తామంతట తామే విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పించాలని నిర్ణయించాం. ప్రభుత్వ అంతర్గత విషయాలు బయటకు చెప్పేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ అంశంపై కూడా కేబినెట్ లో చర్చ జరిగింది. దీనికి పై ఎంక్వరీ జరుగుతుంది అని శ్రీధర్‌బాబు అన్నారు.

ఇంకా కేబినెట్ నిర్ణయాలు ఏంటంటే..

విద్యుత్ ఉత్పాదన పెంచేందుకు 3 వేల మెగావాట్ల కోసం టెండర్లకు ఆహ్వానం,,హైదరాబాద్ లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్‌కు ఆమోదం,విద్యుత్ నెట్‌వర్క్ వైర్లన్నీ అండర్‌గ్రౌండ్‌లోనే ఉండేలా ప్రణాళిక అమలు,,రాష్ట్రంలో మూడో డిస్కం ఏర్పాటునకు ఆమోదం,మిషన్ భగీరథ, మెట్రో వాటర్ సప్లై కొత్త డిస్కం పరిధిలోకి,ఇప్పుడున్న విధానంలోనే పరిశ్రమలకు విద్యుత్ సరఫరా,సోలార్ విద్యుత్ కొనుగోలుకు ఆమోదం రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సబ్ కమిటీ రికమండేషన్ ప్రకారమే ఇండస్ట్రియల్ పాలసీ జరిగింది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల కాలుష్య రహిత నగరం గా మార్చడం కోసమే ఈ నిర్ణయం. గత ప్రభుత్వాలు ప్రయత్నాలు చేశాయి.. మేమూ చేస్తున్నాం. ఇది సరైన నిర్ణయం. హరీష్ రావు, కేటీఆర్ రాజకీయ విమర్శలు మానుకోవాలి. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు రెఫరెండం అని కేటీఆర్ సవాల్ చేశారు. గతంలో ఇండస్ట్రీ మినిస్టర్ గా కాలుష్య పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ కు అవతల వైపు మళ్లించాలని కేటీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఇండస్ట్రీ ఏరియా ను హౌసింగ్ ఏరియా మార్చి డబ్బులు దండుకున్నారు. కేటీఆర్ మాటల్లో రవ్వంత నిజం కూడా లేదు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఢిల్లీ పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దనే ఔటర్ లోపల ఉన్న పరిశ్రమలు తరలించాలని నిర్ణయం తీసుకున్నాం. కాలుష్యం నుంచి హైదరాబాద్ ను బయటపడేందుకు పరిశ్రమల తరలింపు చేపట్టాం. జనాభా లేని చోటు కు పరిశ్రమలు తరలించడమే మా ప్రయత్నం. ప్రభుత్వం కు లబ్ది చేకూరే నిర్ణయం పై కేటీఆర్ విమర్శలు

## ముంబై మరణహోమానికి 17ఏళ్లు....



**ఆలేరు నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** 17ఏళ్ల క్రితం, (2008)లో ఇదే రోజు నాడు దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. సముద్ర మార్గంలో ముంబైలోకి ప్రవేశించిన ఎల్ఈటి ఉగ్రవాదులు ఛత్రపతి శివాజీ టెర్మినల్, తాజ్ హోటల్ సహా పలు ప్రాంతాలలో దాడులకు పాల్పడ్డారు. నవంబర్ 26న ప్రారంభం అయిన కాల్పులు 29వరకు కొనసాగించారు. ఈ ఉగ్ర దాడులలో 166 మంది ప్రజలు మరణించగా, భద్రతదళా చేతిలో 9మంది హతమయ్యారు. సజీవంగా పట్టుకున్న కసబ్ ను 2012=నవంబర్ 21న ఉరితీశారు.....

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య



**ఆలేరు నవంబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన పలువురి వివాహాలు బుధవారం నాడు జరిగాయి. గారిని వివాహ మహోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కల్లూరి...



**ఆలేరు నవంబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన గడ్డం అంజిరెడ్డి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి బుధవారం నాడు పార్టీ నాయకులతో కలిసి అంజిరెడ్డి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి మనో ధైర్యం కల్పించారు. అంజిరెడ్డి కుటుంబానికి అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగా స్వామి, చాడా సురేందర్ రెడ్డి, ఆ్రెడ్డి రఘుపతి రెడ్డి, మామిడాల అంజయ్య, ఆరే మల్లేశం, ఆరుట్ల మల్లారెడ్డి, పాల్వాయి మాధవరెడ్డి, గంధమల్ల రవి, ఏదునూరి భాస్కర్, అంజిరెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## అవగాహన లేక ప్రభుత్వంపై కేటీఆర్, టిహెచ్ఆర్ దుష్ప్రచారం



**హైదరాబాద్ నవంబర్ 26. (అఖండభూమి న్యూస్):** గతంలో కేసీఆర్ ప్రభుత్వం తీసుకువచ్చిన లేచి భూములకు, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవులకు ఏలాంటి సంబంధం లేదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు హైదరాబాదులోని మెహందీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ భూములను లీజుకు ఇచ్చేందుకు తీసుకువచ్చిన జీవోను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ భూములలో ఓనర్షిప్ సర్టిఫికెట్ కలిగిన వారికి ప్రస్తుతం 30% చెల్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జీవోలను తీసుకువచ్చిందని తెలిపారు. తమ అజ్ఞానంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు కేటీఆర్, టిహెచ్ఆర్ లు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తమ వైఫల్యలను తెలుసుకుని వెంటనే దేశరదుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే తెలంగాణ ప్రజల తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు....

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న గొంగిడి...





**ఆలేరు నవంబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రానికి చెందిన నేడవకల భాస్కర్ కుమార్తె వివాహం బుధవారం నాడు జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆత్మకూర్ ఎం మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గజ్జెల్లి శంకర్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామ మాజీ సర్పంచ్ మాధవరెడ్డి కుమారుడి వివాహ విందు కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలి..

3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి..

కేంద్ర బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని , రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను అమలు చేయడానికి తీసుకొచ్చిన ఆర్డినెన్స్ లను రద్దు చేయాలని కామారెడ్డి జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేశారు. . ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ. బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ల కిందికి తీసుకొచ్చి దేశంలో ఉన్న కార్మిక రంగాన్ని కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసేటందుకు ప్రయత్నిస్తుందని ఈ కోడ్లు కార్మిక వర్గానికి సమ్మెకు కనీస వేతన చట్టం మరియు పనిగంటలు గ్రాటివిటీ ఈపీఎఫ్ పీఎఫ్ వంటి హక్కులను రాకుండా నిర్వీర్యం చేస్తుందని కోడ్ (2019) పారిశ్రామిక సంబంధాల ,(2020)కోడ్ సామాజిక భద్రత( 2020 )కోడ్ వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ (2020) లు 2020లో పార్లమెంట్ ఆమోదించిన చట్టాల అమల్లోకి వస్తున్నాయని గుర్తు చేశారు. కేంద్రం ప్రకటించడాన్ని అన్ని కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో దేశవ్యాప్తంగా కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ముధం అరుణ్ కుమార్, రైతు సంఘం నాయకులు మోహన్ పటేల్, దశరథ్ ,స్వామి ,శీను, కృష్ణంరాజు, గంగారాం ,సాగర్, ఈశ్వర్ ,సాయి బాబా తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవ కార్యదర్శి నాగరాణి అన్నారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో రాజనీతి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 11 వ రాజ్యాంగ దినోత్సవాన్ని సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవ కార్యదర్శి మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ దార్శనిక దృష్టితో భారత రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత భావిభారత పౌరులుగా మనందరిపై ఉందని ఆమె తెలిపారు. రాజ్యాంగ అవగాహన కొరకు నిర్వహించిన పోటీ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేసారు. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగం భారతదేశ రాజ్యాంగం అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ అన్నారు. విద్య ద్వారానే రాజ్యాంగ విలువ పెంపొందుతుందని డాక్టర్ అంజయ్య బందెల విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా. సల్ల ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, కిషన్, ప్రొఫెసర్ కనకయ్య, డా. మోహన్ బాబు, డా. హరిత, డా. లలిత, డా. నాగరాజు, డా. ప్రతిజ్ఞ, డా. నారాయణ, వైశాలి, డా.పోతన, డా. శ్రీను కేతవత్, డా. ఆఫ్రిన్ బేగం, వెంకట్ రెడ్డి, డా మహిపాల్ యాదవ్, డా. సునీల్ కుమార్, శ్రీకాంత్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులను గెలిపించి, గ్రామాల అభివృద్ధి కోసం దోహదపడాలి

కాంగ్రెస్ పార్టీ పొత్తు ధర్మాన్ని పాటించాలి....

సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి....






**భువనగిరి నవంబర్ 26. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలో నిత్యం ప్రజల కోసం, ప్రజా పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఐ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించి, గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి బోడ సుదర్శన్ ప్రత్యక్షత వహించగా ఆయన మాట్లాడుతూ శాసనసభ, పార్లమెంటు ఎన్నికల నుండి కాంగ్రెస్ పార్టీతో తెలంగాణ రాష్ట్రంలో అవగాహనతో ఉన్న నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలలో కూడా కలిసి పని చేయడానికి సిపిఐ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. సిపిఐ పార్టీకి బలం ఉన్నచోట సర్పంచులుగా, వార్డు సభ్యులుగా పోటీ చేసే స్థానాలకు దీంట్లో సర్దుబాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీతో పాటు సిపిఎం ఇతర వామపక్ష పార్టీలతో కలిసి పనిచేయడానికి తాముసిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చర్చలకు ఆహ్వానించి, సీట్ల సర్దుబాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్ద శ్రీనివాస్, జిల్లా నాయకులు కళ్లెం కృష్ణ, ఎండి ఇమ్రాన్, చెక్క వెంకటేష్, బచ్చల లోని బాలయ్య, ఉప్పల ముత్యాలు, చిగుర్ల లింగం, పల్లె శేఖర్ రెడ్డి, పేరబోయిన మహేందర్, ఏశాల అశోక్, కల్లేపల్లి మహేందర్, గాదేగాని మాణిక్యం, మారుపాక వెంకటేష్, సిలిగంజి వీరస్వామి, అన్నేమైన వెంకటేష్, గోదల్ల భూషణ్, సిలివేరు దుర్గయ్య, దాసరి లక్ష్మయ్య, ఉప్పల శాంతి కుమార్, బబ్బూరి శ్రీధర్, గుర్రం రాజమణి, భారతమ్మ, జక్క దయాకర్ రెడ్డి, జల్ది రాములు, తదితరులు పాల్గొన్నారు...

# రాజ్యాంగాన్ని సక్రమంగా అమలుపరచాలి...



– అలవాల రాజా పెరియర్

**భద్రాచలం, నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్ భద్రాచలం నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఎంఎంఎస్ యువతరం పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా సీనియర్ నాయకులు సామాజిక ఉద్యమ నేత అలవాల రాజా పెరియార్, యువతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి, గుగులోతు బాబు,ఆటో జేఏసీ అధ్యక్షులు మర్మం శంకర్, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత లు మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అనేది భారతదేశ అత్యున్నత చట్టం అని, ఇది 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభచే ఆమోదించబడి, 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందని వారు అన్నారు. భారత ప్రభుత్వ నిర్మాణం, పాలనా విధానాలు, పౌరుల హక్కులు మరియు విధులను ఇది నిర్దేశిస్తుందని,ఇది భారతదేశాన్ని సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ప్రకటించిందని అన్నారు. అత్యున్నత చట్టం భారత రాజ్యాంగం దేశానికి అత్యున్నత చట్టం, ప్రభుత్వ సంస్థలు మరియు పౌరులందరూ దీనికి లోబడి ఉండాలని,గణతంత్ర ప్రతిపత్తి 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత, భారతదేశం ఒక గణతంత్ర రాజ్యంగా అవతరించిందని ప్రభుత్వ నిర్మాణం శాసన, కార్యనిర్వాహక మరియు న్యాయ వ్యవస్థల ఏర్పాటు,వాటి అధికారాలను ఇది నిర్దేశిస్తుందని,ప్రాథమిక హక్కులు పౌరులకు సమానత్వ హక్కు, స్వాతంత్ర్య హక్కు, మత స్వేచ్ఛ వంటి అనేక ప్రాథమిక హక్కులను అందిస్తుందని, నిర్మాణం.పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థతో కూడిన సమాఖ్య నిర్మాణాన్ని కలిగి ఉంటుందని, రూపకల్పన దీనిని రాజ్యాంగ సభ రూపొందించింది, దీనికి డా. బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షత వహించారని.అమలులోకి వచ్చిందని 1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లం సమ్మక్క, సూదిపాక రాజా రావు, మంద నరేష్, నల్లగట్ల శివ, పూస శ్రీను, రమాదేవి, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

## హిడ్మా ఎన్కౌంటర్ అనంతరం బస్తార్ అడవులలో మైనింగ్ అలజడి



**హైదరాబాద్ నవంబర్ 26. (అఖండభూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మారేడుపల్లి అటవీ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు హిడ్మా ఎన్ కౌంటర్ లో మరణించిన విషయం తెలిసిందే. ఆయన మరణం అనంతరం బస్తర్ అడవుల్లో మైనింగ్ పనులు ప్రారంభించినట్లు సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై ఒక ఆదివాసి మహిళ సామాజిక మాధ్యమాల్లో పెట్టిన వీడియోలో తన ఆవేదనను వ్యక్త పరిచారు. నా పక్కన మైనింగ్ జరుగుతుందని ఆ మహిళ తన ఆవేదనను వ్యక్త పరిచింది. అడవి గతంలో ఆకు పచ్చగా ఉంటుంది కాని మైనింగ్ పనులు చేపట్టక అడవి ఎర్రగా మారుతుందని చెప్పింది. మా బస్తరు అడవిలో ఏమి జరుగుతుందో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. అడవినే నమ్ముకొని జీవిస్తున్న మమ్మల్ని దూరం చేస్తూ, మా పిల్లలకు భవిషత్తు లేకుండ్ చెస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసింది.....

## ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికే రాజ్యాంగ దినోత్సవం...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షత వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలు, పౌర హక్కులు, కర్తవ్యాలు, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరిస్తూ రాజ్యాంగ పరిరక్షణ, దేశ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ప్రజాసేవలో నిబద్ధతతో ఉండాలని సూచించారు. అనంతరం భారత రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని పొందాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిందన్నారు. ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని , అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చడానికిబీ, వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి మన ఈ రాజ్యాంగ పరిషత్ లో 1949, నవంబర్ 26 వ తేదీన ఎంపిక చేసుకొని, శాసనం గా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము అన్నారు. అని అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## ప్రజల దాహార్తి తీర్చిన ప్రభుత్వ విప్ బీర్ల....



**గుండాల నవంబర్ 26.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వంగాల గ్రామ ప్రజలు నీరులేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి నీటి సమస్యను పరిష్కరించాడాన్ని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తమ ఇబ్బందులను పరిష్కరించినందుకు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.....

## నవీన్ యాదవ్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న బీర్ల







**ఆలేరు నవంబర్ 26.(అఖండభూమి న్యూస్):** ఇటీవల హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికలో విజయం సాధించిన నవీన్ యాదవ్ బుధవారం నాడు అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకార కార్యక్రమం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాన్ని అందించి, సంప్రదాయ కండువా కప్పి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిజం చేసి, వారి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు....

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ



**హైదరాబాద్ నవంబర్ 26.(అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఇబ్రహీం పట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నవంబర్ 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు జిల్లా పార్టీ నేతల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ లతో కలిసి భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేష్ పాల్గొన్నారు. అనంతరం హస్తినాపురం వాస్తవ్యులు, పులి రజనీ హరి శంకర్ గౌడ్ ల కుమారుడు రోహిత్ వివాహం శ్రీ రితికతో జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. తదనంతరం ఉప్పల్ నియోజకవర్గంలోని విజినరి ఇన్వెట్స్ స్ట్రాటజీ ఆఫీస్ ప్రారంభోత్సవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.....

## ఇల్లు దులుపుడు అరే పెద్దోడా ఒరేయ్ చిన్నోడా

నేను కొద్ది రోజులు లేకుంటే ఇల్లు ఎట్లైంది చూడండి! అంతా ఆగమాగం. దుమ్ము దుమ్ము. ఉద్యోగరీత్యా మరో ఊర్లో ఉంటున్న మా హోం మినిస్టర్ ఓ రెండు రోజులు సెలవులు దొరికితే ఇంటిబాట పట్టింది. అరేయ్ పిల్లలూ! లేవండిరా అంటూ పొద్దున్నే మేల్కొలుపు పాట అందుకుంది. ఏందమ్మా! పొద్దుపొద్దున్నే నిద్రంతా చెడగొడుతున్నవ్జి దొరక దొరకక సెలవు దొరికితే అంటూ దుప్పటి కాళ్ళ నిండుగా తన్నేసి మెల్లగా గొణుగుతున్నరు మా ఇద్దరు పిల్లలు. అరేయ్ లేవండిరా అంటూ మళ్ళీ గట్టి రాగమే అందుకుంది. ఎంతైనా తెలుగు టీచర్ కదా! సగం కళ్ళు మూస్తూ సగం కళ్ళు తెరుస్తూ అయిష్టంగానే లేచి ఇప్పుడు ఏం చేయమంటావు? అంటూ ఎదురు ప్రశ్న పిల్లలది. ఇల్లంతా యెట్లా ఉందో చూసింద్రుగా! మొన్న దీపావళికే దులిపిన. అయినా ,అంతా మట్టికొట్టుకు పోయినట్టే ఉంది. వరుస బెట్టి అన్ని రూమ్ లు దులుపుకు రమ్మని సుగ్రీవుని లాంటి ఆదేశం మా ఆవిడ గొంతులో. ఇక తప్పేదేముంది అనుకుంటూ కార్యశూరులయ్యారుజి మా పుత్రులిద్దరు. ఇదంతా వింటూనే ఏమీ వినపడని నంగనాచిలా మహానటన నాది. అడుగుల అలికిడి లేకుండా మెల్లగా వాష్ బేసిన్ చేరి ముఖం కడిగి ఇంత కాఫీ ముఖాన కొట్టి ఎప్పటిలా నా రాతల్లో మునిగిపోయాను. అలా ....ఓ రెండు గంటలు గడిచాయి. ఇల్లు దులుపుడు అయ్యిందా బిడ్డా! అమ్మ ఆరా తీస్తుంది. నాన్న కూచున్న రూమ్ తప్ప మిగతా అన్ని రూమ్ లు ఓకే అంటూ పిల్లలు తలలూపుతున్నారు. అదె%శీ%దుకు వదిలారు!"మొత్తం దులపండి"అని అమ్మ గారి హుకుం. "మొత్తం"అంటే అర్థం కాలేదు ఒట్టి వస్తువులేనా! నన్ను కూడా అందులో చేర్చిందా? ఏమో! ఈ మధ్య ' రామా' అన్న ఇంకోలా వినబడుతుంది నా చెవులకు. ఉండండి, మీరు కూడా తొందర పడకండి తప్పుడు అర్థం చేసుకోకండ మా ఆవిడనే అడిగి చెబుతా. ఆ మాటల అర్థం.పరమార్థం.

## ప్రజా మరుగుదొడ్ల పనులు ప్రారంభం అభినందనల వెల్లువ



**బూర్గంపాడు, నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం పంచాయతీ బస్టాండ్ సమీపంలో ప్రజల చిరకాల కోరిక మేరకు ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం పనులను ప్రారంభించడం శుభపరిణామమని సారపాక గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ బస్టాండ్ సమీపంలో జరుగుతున్న ప్రజా మరుగుదొడ్ల నిర్మాణ పనులను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తాము విన్నవించిన వెంటనే తూచా తప్పకుండా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఐ టి సి పి ఎస్ పి డి ఉన్నత అధికారులు, స్థానిక నాయకులు, మండల ,గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి నిర్మాణానికి పూనుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. సారపాకను అన్ని విభాగాలలో అభివృద్ధి పరిచి అగ్రభాగంలో ఉండే విధంగా ప్రతి ఒక్కరి కృషి ఉండాలని తెలిపారు రాజకీయ పార్టీలకు అతీతంగా కులాలకు మతాలకు అతీతంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే దాంట్లో ఐక్యతగా నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సారపాక గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో దారుణం: సీనియర్ ఐఏఎస్ అధికారి మహంతేశ్ బిళగి సహా ముగ్గురు మృతి..!

బికలబురగి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కలబురిగి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. డివైడర్ను ఢీకొట్టి కారు పల్టీలు కొట్టడంతో సీనియర్ ఐఏఎస్ అధికారి మహంతేశ్ బిళగి, ఇద్దరు బంధువులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.ఈ ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు.వారి మృతి పట్ల పలువురు ఉన్నతాధికారులు కూడా విషాదాన్ని వ్యక్తం చేశారు.

అఖండ భూమి

గురువారం 27 - 11 - 2025

# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా నాల్గవ మహాసభలు జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ మహాసభలో కామారెడ్డి జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును కార్మిక సంఘాలతో ఏర్పాటు చేయాలని, అడ్వైజర్ కమిటీ ద్వారా నిధులు మంజూరు చేయాలని, సిస్కి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడాన్ని ఉపసంహరించుకోవాలని అన్నారు. సహజ మరణానికి ఐదు లక్షల రూపాయల 2000 కానీ వేలా వెల్ఫేర్ కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని పెండింగ్ క్లెయిమ్స్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను నాలుగు కోడ్ రూపంలో తీసుకువచ్చి దేశవ్యాప్తంగా ఉన్న కార్మికుల హక్కులను హరించి వేసిందని అన్నారు. మన హక్కులను కాపాడుకోవాలని సమష్టిగా పరిష్కరించుకోవాలన్నా పోరాటమే ఏకైక మార్గమని తెలిపారు. మహా సభలో ఎన్నికైన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాలు ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు. జిల్లాలో అన్ని పోరాట కార్యక్రమాలకు సిఐటియు జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.

**నూతన జిల్లా కమిటీ**

జిల్లా అధ్యక్షులు దశరథ్, ప్రధాన కార్యదర్శిగా ముదాం అరుణ్ కుమార్ కోశాధికారిగా నాగరాజ్ ఉపాధ్యక్షులుగా సాయిబాబా, ఈశ్వర్ సహాయ కార్యదర్శులుగా స్వామి శ్రీనివాస్ వీరితోపాటు 11 మందిని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# 27 న కత్తిపూడిలో 'గొర్లి నాగేశ్వర్రావు" ప్రాయోజిత సంగీత విభావరి



**శంఖవరం, నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని కొత్త కొత్తూరు వీధిలో గురువారం 27 రాత్రి 8 గంటలకు సంగీత విభావరిని నిర్వహించనున్నారు. ఈ వీధిలో పంతం వారి మెట్టన పంచాయతీ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ప్రాంతంలో స్వయంభువుగా ఆవిర్భవించిన శ్రీవల్లి, దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం కళా వేదిక ప్రాంగణంలో ఈ సంగీత విభావరిని నిర్వహిస్తారు. స్వామి కల్యాణోత్సవాల సందర్భంగా డిసెంబర్ 4 వరకు నిర్వహిస్తున్న వివిధ కళా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు, ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు గొర్లి నాగేశ్వర్రావు ప్రాయోజిత కార్యక్రమంగా ఈ సంగీత విభావరిని నిర్వహించ నున్నారు. సతీష్ ఆర్కెస్ట్రా అనేది రాజమహేంద్రవరం బి.నగర్ ప్రాంతంలోని ఆర్కెస్ట్రా బ్యాండ్ బృందం స్వంత వాయిద్యాలు, పరికరాలతో వినసొంపైన సంగీత, గాత్ర మాధుర్యాలను అందిస్తుంది. దీంతో సతీష్ ఆర్కెస్ట్రా పట్ల సంగీత ప్రియులైన శ్రోతలకు మంచి ఆసక్తి ఉంది. శ్రోతల పాటల అభ్యర్థనలను అంగీకరించి సంగీత ప్రదర్శనలు అందించడం రాజమహేంద్రవరం సతీష్ ఆర్కెస్ట్రా సంగీత విభావరి ప్రత్యేకత. దీంతో కత్తిపూడిలో గొర్లి నాగేశ్వర్రావు ప్రాయోజిత రాజమహేంద్రవరం సతీష్ ఆర్కెస్ట్రా చూసి తిలకించాలనే ఆసక్తి నవయువ తరంలో బాగా నెలకొంది. కాగా ఈ సంగీత విభావరికి కాకినాడ ఎంపీ. తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, మాజీ ఎమ్మెల్యే పంతం గాంధీ మోహన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ సంస్థ బోర్డు డైరెక్టర్ వెన్నా ఈశ్వరుడు (శివ) తదితరులు ముఖ్య అతిథులు, అతిథులుగా హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి గాన, సంగీతాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఈ సంగీత విభావరి ప్రయోజితకర్త, విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు, ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు గొర్లి నాగేశ్వర్రావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

## విజన్ ఎంటర్ప్రైజెస్ ద్వారా ఉత్పత్తుల ఎన్ మార్ట్ ప్రారంభం





**నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** విజన్ ఎంటర్ప్రైజెస్ వారిచే తయారు చేయబడిన ఉత్పత్తులను సెర్ప్, డి ఆర్ డి ఎ ఆధ్వర్యంలో మహిళా స్వయంశక్తి సంఘాల సభ్యులు ద్వార క్లీనింగ్ కి సంబంధించిన మెటీరియల్ ను ఐ.పోలవరం మండల ఐ.పోలవరం గ్రామ సొసైటీ వద్ద మొబైల్ మార్ట్ ఏర్పాటుచేసి తెలుగుదేశం పార్టీ నాయకులు, డ్వాక్రా సంబంధించిన అధికారులచే ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం మండల అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధి ప్రతిపాదనగా విజన్ ఎంటర్ప్రైజెస్ ద్వారా అందిస్తున్న ప్రోడక్ట్ లు చాలా బాగున్నాయని భవిష్యత్తులో మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంలో మరింత కృషి చేసి అనేక మందికి విజన్ ఎంటర్ప్రైజెస్ ద్వారా ఉపాధి కల్పన కల్పించాలని కోరారు. ఐ. పోలవరం వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కాకర్లపూడి బుజ్జి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఒక ఎన్. మార్ట్ ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించడంలో విజన్ ఎంటర్ప్రైజెస్ కృషి ఎనలేనిది అని కొనియాడారు. మండలంలో ప్రతి గ్రామంలో డ్వాక్రా బజార్ ప్రదర్శనలు సెర్ప్ ద్వారా మండల సేల్స్ మిత్రలు నిర్వహించేందుకు కృషి చేయాలని వెల్లడించారు. టిడిపి నాయకులు కాకర్లపూడి రాజేష్ మాట్లాడుతూ స్వయంశక్తి సంఘాల సభ్యులకు ఇతర ప్రాంతాల్లో తయారయ్యే విభిన్న ఉత్పత్తుల గురించి తెలుసుకొని ప్రజలకు అందించే ఒక గొప్ప అవకాశాన్ని యీ ప్రదర్శన కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. మండల ప్రజలు వివిధ ప్రాంతాల్లో తయారయ్యే విభిన్న రకాల ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ఈ స్టాల్ ద్వార మంచి అవకాశం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు ప్రసాద్ పిన్నంరాజు శివ, నంబూరి సీతారాం, నంబూ సత్యనారాయణ మరికొంతమంది నాయకులు, సొసైటీ సిబ్బంది, సేల్స్ మిత్ర ఎం. స్పందన, స్టాల్ ప్రొప్రైటర్ వై. శ్రీలత, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



**శ్రీశైలం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానంఆలయ ప్రాంగణం లోని జ్వాలావీరభద్రస్వామివారికివిశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో వరివేవలతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషాభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజలవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

# గోవిందపురంలో నూతన సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజలందరికి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటమండలం గోవిందపురం గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 43.6 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని జగ్గంపేట ఎమ్మెల్యేజ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. గోవిందపురం గ్రామ సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. గ్రామ సచివాలయాల ద్వారా పరిపాలనా సౌలభ్యం మరింత సులభవంతం అయిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వివిధ ధృవపత్రాలు పొందడంతో పాటు వివిధ ప్రభుత్వ పనులు మరింత చేరువయ్యాయని పేర్కొన్నారు. సామాన్యులకు రాజ్యాధికారం అందించిన రోజు ఈరోజు రాజ్యాంగ దినోత్సవం అని ప్రజలందరికీ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. గోవిందపురం గ్రామానికి చెందిన ప్రముఖ ఆయుర్వేదం వైద్యులు రవి వర్మతో గ్రామ అభివృద్ధి పై కొద్దిసేపు ముచ్చటించారు అనంతరం ఎమ్మెల్యేని, రవి వర్మ ని వివిధ పదవులు పొందిన నాయకులను గ్రామస్తులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, అడబాల భాస్కరరావు, పైడిపాల సూరిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, వెలిశెట్టి శ్రీను, ఎంపీటీసీ జానకి వరలక్ష్మి, నాని రాజు, కమ్మిల దుర్గాప్రసాద్, కొల్లు రామకృష్ణ, హనుమంతు పద్మనాభం, గ్రామ టిడిపి అధ్యక్షులు రామిశెట్టి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో మహానంది మండలం గా జుల పల్లెలో పర్యటించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా





**శ్రీశైలం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం అఖండ భూమి న్యూస్ నవంబర్ 26రైతన్నమీకోసం కార్యక్రమంలో భాగంగా నేడు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో పర్యటించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఎన్డీయే కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్నా లబ్ధిని ఇంటింటికి వెళ్లి వివరించిన ఎమ్మెల్యే బుడ్డా పంచసూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి వాటితో రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి. ఈ సందర్భంగా ఆయన తెలిపారు

# శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగ నిర్వహించబడుతున్నాయి. సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలుజరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భ˘కస్త్త లం శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ 79వ దినోత్సవం



**పుల్లల చెరువు నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ 79వ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ. సంజీవరావు, ఏపీవో పీ మోషే , తదితరులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎంపీడీవో సంజీవరావు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగంగా, అన్ని వర్గాల హక్కులు, శ్రేయస్సును ప్రతిబింబించే పత్రంగా నిలిచిందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించడం, దాని విలువలను ఆచరణలో పెట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరావు, ఏపీవో పీ మోషే, విద్యాశాఖ అధికారి ఇందిరా ప్రసాద్, ఎండిఓ ఆఫీసర్స్, కేజీబీవీ విద్యార్థులు, సాధన స్కూల్ విద్యార్థులు, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు..

# తాళ్లూరు నుండి ఉప్పలపాడు వెళ్లే మార్గం పోలవరం కాలువ గట్టుపై వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహ ఆవిష్కరణ పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

భారీ అన్న సమారాధన వేలాదిగా భక్తులు హాజరు





**కాకినాడ జిల్లా గండేపల్లి నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం తాళ్లూరు నుండి ఉప్పలపాడు వెళ్లే మార్గంలో పోలవరం కాలవ గట్టు పక్కన శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి 18 అడుగుల విగ్రహ ఆవిష్కరణ, శిలా మూర్తి ప్రతిష్ట మహోత్సవం సీతానగరం మండలం చిన్న కొండే పూడి గ్రామకాపరస్తులు యనమదల నాగేశ్వరరావు పద్మ దంపతులచే విగ్రహావిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కారనిర్వాక అధ్యక్షులు, సత్య సనాతన గోసంరక్షణ పరిషత్ అధ్యక్షులు, టిడిపి యువ నాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి హాజరయ్యారు. ముందుగా విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదా స్వీకరించారు. వేలాదిగా భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి ఆ స్వామివారిఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, పాలచర్ల మంగారావు, కందుల వీరబాబు, అడబాల సత్తిబాబు

## బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ మంత్రి సీతక్కను అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్త.....



**ములుగు నవంబర్ 26. (అఖండభూమి న్యూస్):** బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపిస్తూ మంత్రి సీతక్కను కాంగ్రెస్ కార్యకర్త అడ్డుకున్న సంఘటన బుధవారం నాడు ములుగు నియోజకవర్గంలో జరిగింది. పూర్తి వివరాలు పంచాయతీ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లను అన్ని మండలాల్లో ఒక్క బిసి సీటు ఇవ్వలేదంటూ మంత్రి సీతక్కను నిలదీసిన కాంగ్రెస్ కార్యకర్త. ములుగు నియోజకవర్గంలోని కన్నాయిగూడెం మండలంలో 6000 మంది బీసీలు ఉంటే ఒక్క రిజర్వేషన్ సీటు రాలేదని మంత్రి సీతక్కను నిలదీశారు. సమాధానం చెప్పకుండా అక్కడి నుండి వెళ్లిపోయిన మంత్రి సీతక్క.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

హౌసింగ్ కార్పొరేషన్ ఎండి వెల్లడి.....



**హైదరాబాద్ నవంబర్ 26. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం పేదలకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను విక్రయిస్తే లబ్ధిదారులపై చట్టపరమైన చర్యలు, పిఓపి యాక్ట్ ప్రకారం తీసుకుంటామని హౌసింగ్ కార్పొరేషన్ ఎండి సివి గౌతమ్ హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కొనుగోలు చేసిన వారి నుండి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని చెప్పారు. ఇళ్లను అద్దకు ఇచ్చిన లబ్ధిదారుల కేటాయింపులను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే సర్వే పూర్తయిందని తెలిపారు. జిల్లాలో కూడా పరిశీలిస్తామని అన్నారు. కొల్లూరు, రాంపల్లి లోని కొన్ని ఇళ్ళను 20 నుండి 50 లక్షల వరకు క్రయవిక్రయాలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. వీటన్నిటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు....

## రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు

-రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆలూరులో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు ప్రతినిధులు బుధవారం పూలమాలలు వేసే నివాళు లర్పించారు. అనంతరం మాల మహానాడు మండల అధ్యక్షుడు అగ్గు క్రాంతి మాట్లాడుతూ రాజ్యాంగ అందించిన హక్కులు, స్వేచ్ఛలు, ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ప్రతి భారతీయుని బాధ్యత అని, సమాజం ప్రగతి పథంలో సాగాలంటే అంబేద్కర్ చూపించిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో పెండ భాస్కర్, సజన్, మహిపాల్, నరహరి, సురేష్, స్వయన్న, బిజెపి ఓబీసీ మండల అధ్యక్షుడు నడిసరం మల్లయ్య తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర మీడియా సమావేశం

కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామెంట్స్..



**నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు నిన్న ప్రకటన విడుదల చేయడం జరిగింది. జిల్లాల్లో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మొదటి విడతలో కామారెడ్డి డివిషన్, రెండవ విడతలో ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిషన్, మూడవ విడతలో బాన్సువాడ మిగతా గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికల రోజునే పలితాలు విడుదల చేస్తారు. జిల్లాలో ఎన్నికలు జరపడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. జిల్లాలో ఎన్నికలకు సంబంధించి పిర్యాదులు ఉంటే 9948712421 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఎన్నికల నియమావళి సమయంలో 50 వేలకు మించి నగదు తీసుకుని వెళ్ళరాదు. అభ్యర్థుల పిల్లల విషయంలో ఎలాంటి షరతులు లేవు. ప్రతి మండల కేంద్రం నుండి పోలింగ్ సామాగ్రి గ్రామాలకు పంపడం జరుగుతుంది.

**ఎస్పీ రాజేష్ చంద్ర కామెంట్స్ :** ఎన్నికలకు పోలీస్ శాఖ నుండి అన్ని బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నాం. ఎన్నికల ప్రకటన వచ్చిన రోజు నుండి నియమావళి మొదలవుతుంది. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తాం. జిల్లాలో ఉన్న చెక్ పోస్టులతో పాటు అదనంగా మరి కొన్ని చెక్ పోస్టులు ఏర్పాటు చేసాం. జిల్లాలో అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సభలు నిర్వహించరాదు. సోషల్ మీడియాలో ఏమైనా తప్పుడు ప్రచారాలు చేస్తే వారిపై కేసులు నమోదు చేస్తాం. 50 వేలకు మించి నగదు తీసుకుని వెళ్తే అందుకు సంబంధించిన పత్రాలు వెంట తీసుకెళ్లాలి.

# ఆలూరు సీఈఓ గా హన్మాండ్లు

-పిఎసిఎస్ సీఈఓ గా బాధ్యతలు స్వీకరణ..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘం (పిఎసిఎస్) నూతన సీఈవోగా హన్మాండ్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సహకార సంఘం సభ్యులు, సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం సీఈఓ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, సంఘ అభివృద్ధి ప్రధాన లక్ష్యాలని, పారదర్శకంగా సేవలను అందించేందుకు కృషి చేస్తానని, సభ్యులకు అవసరమైన సహకారాన్ని సమయానికి అందిస్తూ సంఘాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిప్పిరి సీఈవో మల్లేష్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి







**శ్రీశైలం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** మార్గశిర శుద్ధ షష్ఠిని పురస్కరించుకుని సుబ్రహ్మణ్యషష్ఠి మహోత్సవం నిర్వహించబడుతుంది. లోక కల్యాణం కోసం జరిపే ఈ ఉత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి కుమారస్వామి వారికి ఉదయం విశేషఅభిషేకం, విశేష అర్చనలు జరిపించబడుతాయి. అదేవిధంగా పూజాదికాల అనంతరం సుబ్రహ్మణ్యహోమం అనంతరం పూర్ణాహుతి జరిపించబడుతుంది. కాగా లోకకల్యాణం కోసం ప్రతి మంగళవారం, షష్ఠి మరియు కృత్తికా నక్షత్రం రోజులలో సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం నిర్వహించబడడం జరుగుతోంది. అదేవిధంగా ప్రతిరోజు కూడా ఆర్జితసేవగా వల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరకల్యాణం కూడా జరిపించబడుతోంది. ఈ పూజాదికాల తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ హోమం జరిపించబడుతుంది. కాగా శ్రీ వల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యస్వామివారి ఆరాధన వలన సంతానం లేనివారికి సత్సంతానం కలుగుతుంది. అదేవిధంగా వివాహం కానివారికి వివాహయోగం సిద్ధిస్తుంది. గ్రహదోషాలు ముఖ్యంగా రాహు,కేతు, కుజదోషాలు మరియు సర్పదోషాలు నివారించబడుతాయి. ఋణబాధలు తీరి, శత్రుబాధలు తొలగిపోతాయని, న్యాయవివాదాలలో విజయం లభిస్తుంది. అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరి కోరికలు నెరవేరుతాయని పురాణాలు చెబుతున్నాయి.

## రెయిన్బో పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

చైర్మన్ దొంతా కిరణ్ గౌడ్ ,ఉపాధ్యాయులు విద్యార్థులు




**యర్రగొండపాలెం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం బుధవారం స్థానిక రెయిన్బో పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మరియు మండల పరిషత్ అధ్యక్షులు దొంతా కిరణ్ గౌడ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు ఏం పి పి మాట్లాడుతూ రాజ్యాంగ ఆవస్యకత, ప్రాధాన్యత గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. తదుపరి రాజ్యాంగం భారత దేశానికి,పరిపాలనకు ఒక దిక్సూచిగా పిల్లలు తమ మాటల్లో అభివర్ణించారు.

## ఘనంగా కామరెడ్డి జంపా రాంబాబు 8వ వర్ధంతి

మండల సిపిఐ కార్యదర్శి ఉల్లి సూరిబాబు



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** బడుగు బలహీనవర్గాలు కోసం ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేసేది భారత కమ్యూనిస్టు పార్టీ ఒకటేనని అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలో నల్గొండలో కామ్రేడ్ జంపా రాంబాబు 8వ వర్ధంతిని కుటుంబ సభ్యులు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ జంపా రాంబాబు గిరిజన ప్రాంత ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేసిన వ్యక్తిని కొనియాడారు. ఆయన లేని లోటు ఈ ప్రాంతానికి కాకుండా భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేవుడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వియ్యపు నానాజీ, వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా మహిళా అధ్యక్షురాలు జయతి రాజులమ్మ, మాజీ సర్పంచ్లు గుమ్మా రాంబాబు, కుడుములు రాజు, జంప లోవరాజు, మాదల సత్యనారాయణ, చంద్రు కృష్ణ పల్లి చిన్నబ్బాయి, బచ్చుల పూర్ణ తదితరులు పాల్గొన్నారు

## దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గ్రంథం రాజ్యాంగం

వెలగల పాలెం సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలలకు చాటిచెప్పిన పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం అని సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి అన్నారు. బుధవారం మండలంలో వెలగల పాలెం పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ రత్నకుమారి మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపొందించి 76 సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్జిఎస్ ఏపీవో అప్పలరాజు మాజీ సర్పంచులు కూడా కొండమ్మ, సుర్లవెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్, వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

## కర్లపాలెం డిప్యూటీ ఎంపీడీఓ గా డి పద్మావతి బాధ్యతలు స్వీకరం



**కర్లపాలెం రిపోర్టర్ వినయ్ నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కర్లపాలెం మండల డిప్యూటీ ఎంపీడీఓ గా డి పద్మావతి బాధ్యతలు స్వీకరించారు పిట్టల వాని పాలెం మండలం లోని అల్లూరు గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న పద్మావతి డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పొంది కర్లపాలెం వచ్చి బాధ్యతలు చేపట్టారు పద్మావతి గతంలో కర్లపాలెం పంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమెను పలువులు శుభాకాంక్షలు తెలియజేశారు

## నాతవరంలో భారత రాజ్యాంగ దినోత్సవం







**నాతవరం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండల పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్, ఎస్సై వై. తారకేశ్వరరావు, తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ తదితరులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగంగా, అన్ని వర్గాల హక్కులు, శ్రేయస్సును ప్రతిబింబించే పత్రంగా నిలిచిందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించడం, దాని విలువలను ఆచరణలో పెట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ పి ఆర్ పి.వెంకటేశ్వరమ్మ నాతవరం పిఎసిఎస్ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం, మాజీ ఎంపిపి నేతల విజయకుమార్ డిప్యూటీ తహశీల్దార్ టివిఎల్.రాజు, పంచాయతీ కార్యదర్శి బి.చంద్రశేఖర్, ఏపీఎం ఎం. కనకరాజు, టీడీపీ నాయకులు చింతకాయల శ్రీను, ఇటంశెట్టి సీతారామ్, మండల పరిషత్ సిబ్బంది, మహిళా పోలీసులు అంగన్వాడీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచకర్ల రమేశ్ బాబును కలిసిన జనసేన నాయకులు



**నర్సీపట్నం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ బాబును శాలువతో సత్కరించారు. అనంతరం నర్సీపట్నం నియోజకవర్గంలో పార్టీ కోసం చేస్తున్న కార్యక్రమాలను సూర్యచంద్ర వివరించారు. పార్టీ నిర్మాణంలో భాగంగా త్వరలో నర్సీపట్నం నియోజకవర్గంలో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు రమేష్ బాబు తెలియజేశారని సూర్యచంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పూడి చక్రవర్తి, జిల్లా కార్యదర్శి పంచాడ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కటారి వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆశీర్వాదాలు అందించిన డాక్టర్ చల్లా.



**ఆలమూరు, నవంబర్ 26(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోసం జిల్లా, కొత్తపేట నియోజక వర్గం?,ఆలమూరు మండలం బడుగువాని లంక గ్రామంలో కటారి గంగరాజు కుమారి దంపతుల నూతన గృహప్రవేశోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.?ఈ శుభకార్యానికి సేవా వ్రతులు, జాతీయ అవార్డు గ్రహీత ,ప్రముఖ పారిశ్రామికవేత్త ,డా బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై నూతనంగా గృహం నిర్మించుకున్న వారిని మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ శుభ సందర్భంగా డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు మాట్లాడుతూ కటారి గంగరాజు కుమారి దంపతుల నూతన గృహ ప్రవేశోత్సవం వారి కష్టపాటు ఫలితంగా కొత్త ఇల్లు నిర్మాణం జరగడం గొప్ప విషయం అని అభినందించారు. భగవంతుని ఆశీర్వాదాలు ఎప్పటికీ వారి కుటుంబం పై ఉండాలని ఈ కొత్త ఇంట్లో సుఖ శాంతి, ఆరోగ్యం, ప్రగతి తీసుకురాబోవాలని ఆయన ఆకాంక్షించారు. కుటుంబ సభ్యుల ఆనందం కోసం ఈ గృహం ఆశీర్వాద భవనం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెముడులంక సర్పంచ్, వైసీపీ నాయకులు తమ్మన శ్రీనివాస్ , ఎలుగుబంటి బూరయ్య, నార్గని సెంథిల్ కుమార్ పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదివాసి నాయకుడిపై దాడి తీరా ఖండనీయం

దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి క్వారీ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి




**రంపచోడవరంనియోజకవర్గం, నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా వి.ఆర్.పురం మండలం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు కుంజ శ్రీను పై జరిగిన దాడిని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ వర్గాల్లో తీవ్ర ఆందోళనకు దారి తీసింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ క్వారీ అక్రమాల విషయంలో గత కొంతకాలంగా తీవ్ర వివాదం కొనసాగుతుండగా, ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణం అని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యాన్ని అవకాశంగా మార్చుకున్న గుత్తేదారులు, అక్రమాలను ప్రశ్నిస్తున్న ఆదివాసీ నాయకుడిపై దాడికి కుట్ర పన్నారని ఆరోపించారు. అదేవిధంగా, ఆదివాసీలనే రెచ్చగొట్టి మరొక ఆదివాసీపై దాడి చేయించే స్థితికి తీసుకురావడం వెనుక గాఢమైన కుట్ర దాగి ఉందని, దీని ద్వారా భయభ్రాంతులు సృష్టించాలనే ప్రయత్నం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఫిఫ్త్, సిక్స్ షెడ్యూల్ పరిధిలో ఉన్న ఆదివాసీ చట్టాలను అధికారులే తుంగలో తొక్కుతూ అక్రమాలపై చర్యలు తీసుకోకుండా ఉండటమే ఈ పరిస్థితికి మూలకారణమని తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారులు తమ బాధ్యతను విస్మరించడంవల్లే గ్రామాల్లో గొడవలు, ఘర్షణలు తలెత్తుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలోస క్వారీ అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలి దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి ఆదివాసీ ప్రజల భద్రతకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో హామీ ఇవ్వాలి అని ఈ పత్రికా ప్రకటన ద్వారా గిరిజన సంఘం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్, పునెం ప్రదీప్ కుమార్, బాబు బోరయ్య, పులి బోజ్జి, మొట్టం రాజయ్య, పోడియం శ్రీరామ్ మూర్తి, పూసం రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్వీఎస్ అప్పలరాజు తనయుడు సుదీర్ బాబు జయంతి వేడుకలు

షష్టి వేడుకల్లో పులిహోర చక్ర పొంగలి భక్తులకు పంపిణీ






**కాకినాడ జిల్లా జగ్గంపేట నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర టిడిపి కార్యదర్శి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, ఎస్వీఎస్ అప్పలరాజు తనయుడు సుదీర్ బాబు 36వ జయంతి వేడుకలు మిత్రబృందం ఆధ్వర్యంలో గోకవరం రోడ్డు లోని సుదీర్ బాబు స్మారక మందిరం వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా సుధీర్ బాబు విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు అనంతరం గోకవరం రోడ్డు పోలవరం కాలువ పక్కన కల సుబ్రహ్మణ్య షష్టి వేడుకల్లో వచ్చే భక్తులకు పులిహోర చక్ర పొంగలి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్వీఎస్ అప్పలరాజు హాజరై పులిహోర చక్ర పొంగలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మిత్రులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ వైభోగుల కొండబాబు యాదవ్ మాట్లాడుతూ ఎస్ఎస్ సుధీర్ బాబు జయంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటామని క్రికెట్ టోర్నమెంట్లు, ప్రతి సంవత్సరం సుబ్బారాయుడు షష్టి వేడుకల్లో భక్తులకు ప్రసాదం పంపిణీ ఇలా అనేక కార్యక్రమాల నిర్వహించుకుంటూ సుధీర్ బాబును గుర్తు చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వైభోగుల కొండబాబు యాదవ్, సాంబతుల చంద్రశేఖర్, కోండ్రోతు శ్రీను, రీసు రమణ, సాంబత్తుల రాజేష్, రఘురామరాజు, సోమ సుందరం, షేక్ వల్లి, సారిపల్లి బుచ్చిరాజు, వంటిపల్లి పెద్దకాపు, పూలు కొట్టు కొండా, కొండ్రోతు వీర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 25 లక్షల వ్యయంతో స్వర్ణ వేలాయుధం

# భక్తి శ్రద్ధలకు ప్రతీకగా కంబాల శ్రీనివాసరావు సంకల్పం







**గోకవరం, నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ గ్రామంలో ప్రధాన రహదారిపై కొలువైన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో భక్తి వైభవం తొణికిసలాడింది. స్వామివారి చేతిలో అలంకరించేందుకు రూ.25 లక్షల వ్యయంతో స్వర్ణ వేలాయుధం తయారు చేయించనున్నట్లు భక్తులు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, కంబాల శ్రీనివాసరావు సంకల్పించారు. గురువారం కోరుకొండలో ప్రారంభమైన షష్టి మహోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవలే ఆలయంలో నూతన పునఃప్రతిష్ఠ ఘనంగా నిర్వహించిన సందర్భంగా స్వామివారి చేతిలో ఉండే పవిత్ర ఆయుధమైన వేలాయుధాన్ని స్వర్ణంతో తయారు చేయిస్తానని ప్రతిజ్ఞ చేశానని గుర్తు చేసుకున్నారు. ఆ సందర్భంలో కోరుకొండ మాజీ సర్పంచ్ కటకం చలంకి రూ.లక్ష విరాళం అందజేయగా, ఆ మొత్తంతో తులం బంగారం కొనుగోలు చేసినట్టు వెల్లడించారు. మంగళవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి రాజమహేంద్రవరంలోని భీమా జ్యువెలర్స్లో రూ.13 లక్షల వ్యయంతో 24 క్యారెట్ల 100 గ్రాముల బంగారం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ బంగారాన్ని షష్టి మహోత్సవ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రతిష్ఠించినట్లు వివరించారు. డిసెంబర్ నెలలో మరికొన్ని తులాల బంగారం కొనుగోలు చేసి, మొత్తం 25 తులాల బంగారంతో స్వర్ణ వేలాయుధం తయారు చేయించి, కోరుకొండ మండలంలోని ప్రతి గ్రామానికి భక్తుల దర్శనార్థం ఊరేగింపుగా తీసుకెళ్లి, అనంతరం స్వామివారికి అలంకరణ చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే గత రెండేళ్ల క్రితం రథం కింద పడి కాలు తీవ్రంగా గాయపడి తొలగించాల్సి వచ్చిన కాప వీరబాబు అనే బాధితుడికి సహాయం చేయాలంటూ అభ్యర్థన రాగా, స్పందించిన ఆయన రూ.లక్ష వ్యయంతో జైపూర్ నుంచి కృత్రిమ కాలును తెప్పిస్తున్నట్లు ప్రకటించారు. దీనితో పాటు ఆలయ బ్రాహ్మణుల నివాసం కోసం వసతి గృహం నిర్మాణానికి కూడా సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ముగింపులో రామసేన కార్యాలయం వద్ద భక్తులకు పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ వేడుకలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, రామసేన కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మవరం సొసైటీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

రైతులకు 3 శాతం వడ్డీ రాయితీ అందించిన చైర్మన్ దాసం శేషారావు






**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ నవంబర్ 26):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నందు చైర్మన్ దాసం శేషారావు ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం సొసైటీ చైర్మన్ దాసం శేషారావు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో రాజ్యాంగం యొక్క సహకారం,విశిష్టతను గురించి వివరించారు.ముఖ్యంగా సహకార సంఘాల ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి సొసైటీ ఏ విధంగా కృషి చేస్తుందో,ఎటువంటి సహకారం అందిస్తుందో తెలియజేశారు.గత 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను తమ పంట రుణాలను సకాలంలో చెల్లించిన రైతులకు సొసైటీ ద్వారా 3 శాతం వడ్డీ రాయితీని అందించడం జరిగిందన్నారు.రైతులందరూ కూడా తమ రుణాలను సకాలంలో చెల్లించినట్లయితే,భవిష్యత్తులో కూడా ఇటువంటి రాయితీలు పొందడానికి అర్హులు అవుతారని తెలియజేశారు.రైతులందరూ సొసైటీ అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ పాలకవర్గం,సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతన్నా మీకోసం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న అన్నవరం కూటమి నాయకులు



**ప్రత్తిపాడు( అఖండభూమి న్యూస్ నవంబర్ 26):** ఆర్థిక వ్యవస్థకు జీవనాడిగా ఉన్న వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రైతును రాజుగా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శంఖవరం మండల మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రారంభించిన రైతన్నా మీకోసం కార్యక్రమం బుధవారం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు నిర్వహించారు.కూటమి నాయకులంతా గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడుతూ కరపత్రాలు అందజేసి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తుందన్నారు

## యర్రవరంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఏలేశ్వరం, నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా వల్లీ దేవ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజామున నుండి భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు అచ్చిబాబు,ప్రత్యేక అభిషేకాలు,పూజలు చేపట్టారు.గ్రామంలో భక్తులు తెల్లవారు జాము నుండి స్వామివారిని దర్శించికొని భక్తి శ్రద్దలతో పూజలలో పాల్గొన్నారు.ఆలయం ప్రాంగణంలో గల పుట్ట వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు.పాలు,గ్రుడ్లు వేసి నగేంద్రునికి పూజలు చేశారు.సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన యర్రవరం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

## సున్నిపెంట డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం







**శ్రీశైలం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి. హుస్సేన్ భాషా అధ్యక్షతన రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాజ్యాంగం అనేది అత్యున్నత శాసనం అని దీనికి లోబడే పార్లమెంటు చట్టాలు చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ పూర్వాపరాలను వివరించారు. మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు రాజ్యాంగ సభ్యుల సేవలను గుర్తు చేసుకోవాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం. బుచ్చయ్య మాట్లాడుతూ నేడు రాజ్యాంగ దినోత్సవ ప్రధాన ఉద్దేశం అందరికీ సమన్యాయం సత్వర న్యాయం జరగాలన్నదే సంవిధాన లక్ష్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ పూర్ణేశ్వర్ రెడ్డి, టీ. ఇందిరా ప్రియదర్శిని, షాహిదా, డాక్టర్ వై. కిరణ్ కుమార్, మీనాక్షి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలో అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి

బిఆర్ఎస్ నాయకుల పిలుపు...



**భువనగిరి నవంబర్ 26. (అఖండభూమి న్యూస్):** స్థానిక సంస్థల కు జరుగుతున్న ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నవంబర్ 29న నిర్వహించనున్న దీక్ష దివాస్ కార్యక్రమ విజయవంతం కోసం బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి అధ్యక్షతన జరిగినకార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను నిరంతరం మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించి, ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు శ్రీమతిగొంగిడి సునీత మహేందర్ రెడ్డి పైళ్ల శేకర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు, గాదరీ కిషోర్ కుమార్,మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ రెడ్డి, తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి
గురువారం 27 - 11 - 2025

# ఎగుమతులపై అమెరికా విధించిన ఆంక్షలు, సుంకాలకు తలొగ్గి, దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న మోడీ ప్రభుత్వం

నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలి....

పాలకుల కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమిద్దాం....

ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్ధన్ పిలుపు....





**ఆలేరు నవంబర్ 26. (అఖండభూమి న్యూస్):** భారత వ్యవసాయ రంగాన్ని, వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రైతాంగాన్ని అమెరికా సామ్రాజ్యవాద దేశాలకు అప్పజెప్పేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ జనార్ధన్ ఆరోపించారు. బుధవారం నాడు ఏఐకేఎంఎస్, ఐఎఫ్టియు పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఏఐకేఎంఎస్, ఐఎఫ్టియు, రైతు సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ ద్వారక విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లుగా ముందుకు తెచ్చి, అమలు చేసేందుకు కుట్రలు చేస్తున్నదని చెప్పారు. ఫలితంగా దేశంలోని రైతాంగం, కార్మిక వర్గం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టవేయబడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రైతాంగం వ్యతిరేకించి పోరాడిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి అని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అమెరికా సామ్రాజ్యవాదం మన దేశానికి వ్యతిరేకంగా విధిస్తున్న ఆంక్షలు, సుంకాలను మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సూచించారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోట్లను రద్దుచేసి, కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణను, వ్యవసాయ మోటార్లకు మీటర్లు విధించే ప్రయత్నాలను విరమించుకోవాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడివయ్య, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య, సిపిఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్, రైతు సంఘం నాయకులు సుధగాని సత్య రాజయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చీరబోయిన రాజయ్య, సహాయ కార్యదర్శి పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, బర్మ బాబు, టంగుటూరు తాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, నాయకులు తమ్మడి అంజయ్య, ప్రజా సంఘాల జిల్లా నాయకులు అను రెడ్డి బాల్రెడ్డి, మలోతు మోతిలాల్, ఎలగందుల సిద్దులు, చీరబోయిన కొమురయ్య, పంజాల మురళి, వంగాల నరసింహారెడ్డి, కుర్రి మార్కండేయ, కడకంచి బీరయ్య, దార భాస్కర్, గుజ్జ పాండు, దార శోభ, నమిలే అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు....

# భారత దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు



దళిత సంఘాల ఐక్య వేదిక బెల్లంపల్లి

**బెల్లంపల్లి నవంబర్ 26(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బుధవారం 76వ భారత రాజ్యాంగ దినోత్సవ భారత సంవిధాన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి పట్టణంలోని డాక్టర్.బీఆర్ అంబేద్కర్ చౌరస్తా కాంటా ఏరియాలో దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు చిలుక రాజనర్సు మాట్లాడుతూ...నవంబర్ 26 భారత దేశ చరిత్రలో అతి ముఖ్యమైన రోజు,ప్రతి సంవత్సరం ఈరోజున రాజ్యాంగ దినోత్సవంగ జరుపుకుంటామని అన్నారు.ఈ మన రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ అధికారికంగా ఆమోదించిన రోజు,ఈ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద అత్యంత వివరణాత్మక లిఖిత పూర్వక రాజ్యాంగం అన్నారు.భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీకి చైర్మన్ గా వ్యవహరించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రూపకల్పనలో కీలక భూమిక పోషించారన్నారు.అందుకే ఆయనను భారత రాజ్యాంగ నిర్మాత అని గౌరవిస్తామన్నారు.1949లో రాజ్యాంగం ఆమోదం పొందినప్పటికీ అది 1950 జనవరి 26నుండి అమల్లోకి వచ్చిందన్నారు.ఈ రోజును మనం గణతంత్ర దినోత్సవంగ జరుపుకుంటాము మన రాజ్యాంగం కేవలం చట్టాల సమూహమే కాదు,భారత పౌరులందరికీ బలమైన హామీ పత్రము అన్నారు. రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరిచిన న్యాయం,స్వేచ,సమానత్వం,సోదరభావం వంటి విలువలు దేశానికి మార్గ దర్శకాలు,రాజ్యాంగం ప్రాథమిక హక్కులను అందిస్తుంది.తద్వారా పౌరులందరు స్వేచ్ఛగా జీవించడానికి విలు కల్పిస్తుందన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జన్మదినాన్ని పురస్కరించుకొని 2015సం నుండి రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో చిలుక రాజనర్సు అధ్యక్షుడు,గోమాస రాజం ప్రధాన కార్యదర్శి,మాస మురళి గౌరవ సలహాదారు,గంగారపు రమేశ్ కార్యదర్శి, కారెంగుల మల్లేష్ కార్యదర్శి,ఎనగందుల శివాజీ కార్యదర్శి,అంబాల రాజారాం, సుంకు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు...

# శాస్త్రీయ విద్యాసాధనకై విద్యార్థులు పోరాడాలి.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ కే.రంగారెడ్డి




**సూర్యాపేట, నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పి.డి.ఎస్.యు) సూర్యాపేట జిల్లా 23వ మహాసభ సందర్భంగా జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డు నుండి చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం వరకు భారీ విద్యార్థి ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం బిగిపిడికి జెండాను జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి జెండాను ఎగరవేసి అనంతరం ప్రతినిధుల సభలో అమరవీరుల సంతాప తీర్మానాన్ని పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపోయిన కిరణ్ కుమార్ ప్రవేశపెట్టాడు. చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పి.డి.ఎస్.యు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి అధ్యక్షత వహించగా ఈ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ కే రంగారెడ్డి,పి.డి.ఎస్.యూ జాతీయ నాయకుడు పి.మహేష్,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, పి.డి.ఎస్.యూ పూర్వ అధ్యక్షులు గంట నాగయ్య మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల దిక్సూచి పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం అని కొనియాడారు ప్రగతిశీల భావజాలం వ్యాప్తి జరగాలంటే పి.డి.ఎస్.యూ లాంటి విప్లవ విద్యార్థి సంఘం చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు గత 50 సంవత్సరాలుగా దేశంలోని పీడత,తడిత ప్రజల విద్యార్థుల భవిష్యతే ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధి కోసం ప్రభుత్వ విద్యా బలోపేతం కావాలని,శాస్త్రీయ విద్యా సాధనకై, అందరికీ సమానమైన విద్యాను అంధించాలని అలుపెరుగని పోరు నిర్వహించిందని. ఈ క్రమంలో పోలీసు నిర్బంధాలను తప్పుడు కేసులను,మత ఉన్మాదుల దాడులను ఎదిరించి తెలుగు నేలపై సువర్ణ అక్షరాలతో చరిత్రను సృష్టించిందని అన్నారు. ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పేద విద్యార్థుల గొంతుగా నిలిచింది ఈ క్రమంలో ప్రభుత్వ నిర్బంధంలో అనేకమంది విద్యార్థి నాయకులు తమ ప్రాణాలను ఈ సమాజం కోసం అర్పించారు వారిలో జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, చేరాలు, రంగవల్లి,వీరన్న,యానాల మల్లారెడ్డి వీరందరూ శాస్త్రీయ విద్యాసాధనకై, సమాజంలో అందరికీ సమానమైన విద్య,అసమానతలు లేనటువంటి సమ సమాజ స్థాపన కోసం తమ జీవితాలను త్యాగం చేశారు వారి ఆశయ సాధనలో విద్యార్థులు ప్రగతిశీల ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం జిల్లా నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దు చేయాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని,పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని,ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని, సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు మెరుగుపరచాలని, ప్రైవేటు యూనివర్సిటీలను రద్దు చేయాలని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి పకడ్బందీగా అమలు చేయాలని, విద్యా రంగంలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఏడో గ్యారెంటీ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని పలు తీర్మానాలను సభ ఆమోదించింది. ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ తీసుకొని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బలమైన విద్యార్థి ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిడమర్తి భరత్, జిల్లా నాయకులు రాకేష్,సాయి,వినయ్,నవీన్,పవన్, శ్రీధర్ అఖిల్, రాము, లెనిన్ , విక్రమ్ వివిధ మండలాల విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు.

# రైతులకు ఐదు రూపాయలకే ఆరోగ్యకరమైన భోజనం..

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి..

**సూర్యాపేట, నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రైతులకు ఐదు రూపాయలకే వ్యవసాయ మార్కెట్ లో ఆరోగ్యకరమైన నాణ్యమైన పోషక విలువలున్న భోజనాన్ని అందజేస్తున్నామని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో నిత్యం రైతులు వస్తున్నారని వారు మధ్యాహ్నం భోజనం చేయడం ఇబ్బందికరంగా ఉండడంతో ఆ విషయము గ్రహించి మార్కెట్లో 5 రూపాయల భోజనాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేటణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మార్కెట్లో రైతులను అడిగినప్పుడు భోజనానికి ఇబ్బంది అవుతుందని పలువురు తెలియజేశారని అందుకే మార్కెట్లో ఐదు రూపాయల భోజనం పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన చెప్పారు.సూర్యాపేట జిల్లా మంత్రి పౌరసరఫరాల నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ పథకం ప్రారంభించినట్లు పథకానికి సహకరిస్తున్న హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. సూర్యాపేట మార్కెట్ 2014 వరకు పట్టణం మధ్యలో ఉండటంతో అప్పటి శాసనసభ్యులు దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట పట్టణానికి ఊరు బయట 33 ఎకరాల విశాలమైన స్థలంలో మార్కెట్ యార్డ్ ను అన్ని వసతులతో నిర్మాణం చేశారని ,2014లో సూర్యాపేట పాత మార్కెట్ నుంచి కొత్త మార్కెట్ కు తరలించారని ఆయన అన్నారు. తాను గత 40 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఏనాడు ఏ పదవిని కోరలేదని కానీ తాను మార్కెట్ కమిటీగా చైర్మన్ గా ఉంటే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని చుట్టుపక్కల అన్ని గ్రామాల ప్రజలు తనకు పరిచయం కాబట్టి తాను పదవిలో ఉంటే కాంగ్రెస్ పార్టీకి మేలు జరుగుతుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సూచన మేరకు తాను మార్కెట్ కమిటీ పదవి చేపట్టినట్టు ఆయన చెప్పారు. మాజీ మంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి గోదావరి జలాలను సూర్యాపేటకు తీసుకుని రావడానికి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి ఎస్సారెస్పీ స్టేజ్ 2 కాలువలు తవ్వించారని,ఆపథకం ద్వారానే సూర్యాపేటకు గోదావరి జిల్లాలో వచ్చాయని కానీ తర్వాత వచ్చిన బిఆర్ ఎస్ ప్రభుత్వంలో గోదావరి జలాలకు కుంకుమ చల్లి ప్రారంభోత్సవాలు జరుపుకున్నారని ఆయన అన్నారు.ఇటీవల ఎస్ఆర్ఎస్పీ స్టేజి 2 కాల్వకు ఆర్ డి ఆర్ పేరు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని, రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు.మార్కెట్లో మద్దతు ధర గత వారం రోజుల నుంచి 3 వేల రూపాయల కంటే ఎక్కువగా రావటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రైతులకు గరిష్టంగా మద్దతు ధరను ఇస్తున్న వ్యాపారస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా సన్న బియ్యం అందజేస్తుందని అలాగే ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ప్రతి కుటుంబానికి ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పిస్తుందని రైతులకు రుణమాఫీ చేసిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ సెక్రటరీ ఫజియుద్దిన్, డైరెక్టర్లు ఉప్పల సత్యనారాయణ, మాడుగుల నవీన్, పచ్చిపాల వెంకన్న, కరీం,నరసింహ చారి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, మార్కెట్ సహాయ కార్యదర్శి వెంకటరెడ్డి, కాశిం, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్, కార్యదర్శి కొత్త ఆంజనేయులు, విద్యాసాగర్, రవికుమార్, చల్ల సత్యనారాయణ, జానకిరాంరెడ్డి, ముప్పారపు నాగేశ్వరరావు, దేవరశెట్టి రవి, చల్ల వెంకన్న, సందీప్, ఉపేందర్, కోల పద్మ, హైమావతి, లింగరాజు, రైతులు చింతమల్ల సంధ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా నాల్గవ మహాసభలు జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ మహాసభలో కామారెడ్డి జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ. భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును కార్మిక సంఘాలతో ఏర్పాటు చేయాలని, అడ్వైజర్ కమిటీ ద్వారా నిధులు మంజూరు చేయాలని, సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతిని ఉపసంహరించుకోవాలని అన్నారు. సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని 2000 కానీ వేలాది వెల్ఫేర్ కార్డులను వెంటనే రెన్యువల్ చేయాలని పెండింగ్ క్లెయిమ్స్ నిధ.

## ఆలూరు సీఈఓ గా హన్మాండ్లు

-పిఎసిఎస్ సీఈఓ గా బాధ్యతలు స్వీకరణ..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘం (పిఎసిఎస్) నూతన సీఈవోగా హన్మాండ్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సహకార సంఘం సభ్యులు, సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం సీఈఓ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, సంఘ అభివృద్ధి ప్రధాన లక్ష్యాలని, పారదర్శకంగా సేవలను అందించేందుకు కృషి చేస్తానని, సభ్యులకు అవసరమైన సహకారాన్ని సమయానికి అందిస్తూ సంఘాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పిప్పిరి సీఈవో మల్లేష్, గంగాధర్ తదితరులు ఉన్నారు.

## సీసీ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

-ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి -ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..

-టి యు ఎఫ్ ఐ డి సి 27 కోట్ల నిధులతో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పదేళ్లు గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు సౌకర్యాలు లేకుండా పోయాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోనీ సిసి, బీటీ రోడ్డు పనులకు మంజూరైన 27 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో బుధవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో పదేళ్లు ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తున్న సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బోధన్, ఆర్మూర్ మున్సిపాలిటీలు అభివృద్ధిలో దూసుకుపోవాలని, ఈనెల 29న రెండు పడకల గదులు ఓపెన్ ట్రాక్ సిస్టం ద్వారా లబ్ధిదారులకు ఎంపిక చేసి పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి, తహర్బిన్ హమ్ దాన్, మున్సిపల్ కమిషనర్ రాజు, బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మదనపల్లిలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

-రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గం మాక్లూర్ మండలం మదనపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన హక్కులు, స్వేచ్ఛలు, ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ప్రతి భారతీయుని బాధ్యతని, సమాజం ప్రగతి పథంలో సాగాలంటే అంబేద్కర్ చూపించిన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో అఖిలేష్, లక్ష్మణ్, పుష్ప, లత, విద్యార్థులు ఉన్నారు.

## శ్రీ భాషిత పాఠశాల రాష్ట్రస్థాయికి ఎంపిక

-విద్య వైజ్ఞానిక ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్ ప్రదర్శనలో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్: 26 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు బోధనలో జరిగిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్ లో భాషిత విద్యార్థులు నాలుగు ప్రాజెక్టులకు 9వ తరగతికి చెంది నిహారిక శ్రీ, అక్షయ్ విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. వాయు నాణ్యతను కొలిచే, దాన్ని నియంత్రించే ప్రాజెక్ట్(ఎయిర్ క్వాలిటీ మిస్సూర్మెంట్ అండ్ కంట్రోల్ సిస్టం) రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో వారికి జిల్లా విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం, బహుమతులు అందుకున్నారని పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ తెలిపారు.ఇన్స్పైర్ ప్రాజెక్టులు సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం, సామాజిక ప్రయోజనం మరియు నూతన ఆవిష్కరణ%శ్రీబ% జడ్జిలకు ఆకట్టుకున్నాయని, శ్రీ భాషిత పాఠశాల ప్రతి సంవత్సరం నూతన మెలకువలతో ఇలాంటి సైన్స్ ప్రాజెక్టులు చేస్తూ జిల్లాస్థాయిలో అవార్డులు పొందడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా గౌరవాన్ని సొంతం చేసుకుందని అన్నారు. విద్య వైజ్ఞానిక ప్రదర్శనలో శ్రీ భాషత పాఠశాల రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం విద్యార్థులకు ప్రోత్సాహకరమని, ఈ ప్రాజెక్టు జాతీయ స్థాయిలో కూడా ఎంపిక అవుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆధునిక విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించడంలో శ్రీ భాషిత పాఠశాల ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని తెలిపారు. ఈ విజయానికి దోహదం చేసిన విద్యార్థులకు, మార్గ నిర్దేశం చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతూ భాషిత విద్యార్థులు రాబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ప్రతిభను ప్రదర్శించి, జాతీయ స్థాయికి వెళ్లాలని, అంతేకాకుండా తోటి విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు...!!!



**చండూరు మండలం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని చండూరు మండల కేంద్రంలోని స్థానిక మరియానికేతన్ పాఠశాలలో పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ పద్మలత,మరియు ప్రిన్సిపల్ సిస్టర్ కల్పన,ఈ సందర్భంగా సిస్టర్ కల్పనా మాట్లాడుతూ...భారత రాజ్యాంగ దినోత్సవం యొక్క విశిష్టతను విద్యార్థులు తెలియజేయడం జరిగింది...మరియు రాజ్యాంగ పీఠికను అనుసరించి రాజ్యాంగానికి లోబడి ఉండాలని కల్పన సిస్టర్ విద్యార్థులకు సూచించారు...ఈ కార్యక్రమంలో మరియానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మరియానికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ కల్పన,సిస్టర్ తెరిస్సా, సిస్టర్ ట్రీస్ఆ,సిస్టర్ సింధు మరియు ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొనడం జరిగింది...

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన : సిపిఎం పార్టీ నాయకులు...!!!



**గట్టుప్పల్ మండలం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గంగనబోయిన సత్తయ్య మరణం పట్ల.. వెల్మకన్నె గ్రామానికి వాళ్ళు సిపిఎం పార్టీకి లోటు అని జిల్లా నాయకులు చాపల మారయ్య,అదేవిధంగా సీనియర్ నాయకులు తలకోల గోపాల్ రెడ్డి,సిపిఎం కార్యకర్తలు వారి దశదినకర్మ ప్రగండ సానుభూతి తెలియజేస్తూ...వారి ఆత్మకు శాంతి చేకూరాలని లాల్ సలాం జై జోహార్లు..వారి సేవ మేము మర్మలివ్వని... వెల్మకన్నె సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు వారిని తలుచుకుంటూ బాధాకరం వారి కుటుంబానికి సిపిఎం తాటి తరపున వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయం చేస్తామని వారు ధైర్యం చెప్పారు....

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన : ఇసుక డంగ్ సంఘం...!!!



**గట్టుప్పల్ మండలం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** మన ఇసుక డంగ్ సభ్యులు కీర్తిశేషులు గంగనాబోయిన సత్తయ్య...అనారోగ్య కారణాల రీత్యా పరామపాదించారు.. అని తెలియజేయటకు చింతిస్తున్నాము,వారి కుటుంబానికి సహాయం చేయడానికి ముందుకు వచ్చిన దాతలు శ్రీ లక్ష్మి నరసింహ డంగ్, జయం డంగ్, శ్రీ విగ్నేశ్వర డంగ్, శ్రీ మల్లికార్జున డంగ్,కె.ఎస్.జి నర్సింహ డంగ్, జై కురుమ డంగు సభ్యుల కు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు...

## సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర మీడియా సమావేశం

కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామెంట్స్..

కామారెడ్డి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు నిన్న ప్రకటన విడుదల చేయడం జరిగింది.



జిల్లాల్లో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మొదటి విడతలో కామారెడ్డి డివిషన్, రెండవ విడతలో ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిషన్, మూడవ విడతలో బాన్సువాడ మిగతా గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికల రోజునే పలితాలు విడుదల చేస్తారు. జిల్లాలో ఎన్నికలు జరపడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. జిల్లాలో ఎన్నికలకు సంబంధించి పిర్యాదులు ఉంటే 9948712421 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు. ఎన్నికల నియమావళి సమయంలో 50 వేలకు మించి నగదు తీసుకుని వెళ్ళరాదు. అభ్యర్థుల పిల్లల విషయంలో ఎలాంటి షరతులు లేవు.

అఖండ భూమి

గురువారం 27 - 11 - 2025

## పార్టీ శ్రేణులకు దశాదిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య...





**ఆలేరు నవంబర్ 26. (అఖండభూమి న్యూస్):** నవంబర్ 29న నిర్వహించనున్న దీక్షా దివాస్ కార్యక్రమం విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కంకణ బద్ధులై ముందుకు సాగాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయం కోసం ముందుకు సాగాలని సూచించారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. సర్పంచ్ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు పార్టీ శ్రేణులు ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు ఉద్యమించాలి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరయ్య పిలుపు...




**భువనగిరి నవంబర్ 26. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు కార్మిక వర్గం సంఘటితంగా ఉద్యమించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల జాతీయ కమిటీలు ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని రైతు బజార్ వద్ద సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటియుసి, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కనీస హక్కులను సైతం స్వదేశం ముసుగులో పనిచేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేయడం, బహుళ జాతి కంపెనీలకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు చేస్తున్న కుట్రలలో భాగమేనని ఆరోపించారు. కార్మిక వర్గ ఐక్యతను చాటి చెప్పేందుకు సంఘటిత ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కార్యదర్శి కల్లూరి మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, కార్యదర్శి కొండమడుగు నరసింహ, రైతు సంఘం కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎండి ఇమ్రాన్, కార్మిక సంఘాల నేతలు, ప్రతినిధులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## మద్యం దుకాణాలు పెంచుతూ పోతే తెలంగాణ రాష్ట్రానికి నూతన నామకరణం చేయాల్సి వస్తుంది

మద్యం దుకాణాల సంఖ్య పెరగడంపై హైకోర్టు అభ్యంతరం....



**హైదరాబాద్ నవంబర్ 26. (అఖండభూమి న్యూస్):** హైదరాబాద్ పరిసర ప్రాంతం అయిన నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో జనవాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడంపై కాలనీవాసులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారిస్తూ మద్యం దుకాణాల నియంత్రణపై తమకు పూర్తి అధికారాలు లేనప్పటికీ, విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు ఆదేశాలు జారీ చేస్తామని హైకోర్టు ధర్మాసనం పేర్కొంది. కనీసం రహదారిపైకి కనిపించకుండా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ధర్మసనం ప్రభుత్వానికి సూచించింది. మద్యం దుకాణాల సంఖ్య ఇలా పెరిగితే రాష్ట్రానికి నూతన నామకరణం చేయాల్సి వస్తుందని హైకోర్టు న్యాయమూర్తి విజయ్ సేమ్ రెడ్డి వ్యాఖ్యానించారు. నాగారం మున్సిపాలిటీలో జనవాసాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడంపై వివరణ ఇవ్వాలని మున్సిపల్, ఎక్సైజ్ అధికారులకు, మద్య ం దుకాణం నిర్వహకులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.....

## ఎట్టకేలకు మంప పోలీస్ స్టేషన్ ప్రారంభించిన ఏఎస్పీ.





**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లో నూతనంగా నిర్మించిన మంప పోలీస్ స్టేషన్ ను చింతపల్లి సబ్ డివిజనల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ నవజ్యోతి మిశ్రా ప్రారంభోత్సవం చేశారు. ఈ మేరకు బుధవారం కొయ్యూరు లో నిర్మించిన దాదాపు రూ.2కోట్ల తో నిధులతో ఇక్కడ నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం చేసిన ఈ భవనాన్ని ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా చేతుల మీదుగా ఈ నూతన భవనాన్ని ప్రారంభించారు. మూడేళ్ళ క్రితం ఈ భవనాన్ని నిర్మించ తలపెట్టిన మంప స్టేషన్ కు పక్క భవన నిర్మాణం పూర్తి కావటంతో దీనిని ఏ ఎస్పీ ప్రారంభించి పూర్తి స్థాయిలో వసతి సౌకర్యం కల్పించుకొనుటకు మార్గం కల్పించారు.ఈ కార్యక్రమం లో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు,మంప ఎస్ ఐ శంకరరావు, కొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ మరియు స్థానిక పోలీస్, ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతగిరి బాలికల పాఠశాల-2లో భారత రాజ్యాంగ దినోత్సవం

ప్రపంచంలోనే అతి పెద్దది భారత రాజ్యాంగం

-హెచ్,ఏం,బి.మంగమ్మ,





**అనంతగిరి, నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండల కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన బాలికల ప్రాథమికొన్నత పాఠశాల-2లో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు బి. మంగమ్మ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఏం, మంగమ్మ,ఉపాధ్యాయులు, తదితరులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం హెచ్ఏం, బి.మంగమ్మ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగంగా, అన్ని వర్గాల హక్కులు, శ్రేయస్సును ప్రతిబింబించే పత్రంగా నిలిచిందని పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని గౌరవించడం,దాని విలువలను ఆచరణలో పెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.అనంతరం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు,భారత రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేసి గెలిపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు, ఈ కార్యక్రమంలో వార్డెన్,కె.గంగభవాని, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు ఖాస్తూరీ భా పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెన్షన్.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లో ఉన్న కస్తూరీ భా పాఠశాల ప్రిన్సిపాల్ పరిమిళ ను సస్పెండ్ (సస్పెన్షన్ చేశారు. ఈ మేరకు సంబధిత శాఖ అధికారి ( సర్వ శిక్ష అభియాన్ అధికారి) ఏపిసి సస్పెన్షన్ ఆదేశాలను మండల విద్యశాఖాధికారి ఎల్. రాంబాబు కు నివేదించినట్టు ఏటి డబ్యూ ఓ క్రాంతి కుమార్ తెలిపారు. ఈ అక్రమ సరుకుల తరలింపు పిర్యాదు పై స్థానికులు జిల్లా కలెక్టర్, మరియూ ఆ పి సి లకు పిర్యాదు చేయగా వాటిపై దర్యాప్తు చేసి కొంత నిజం ఉన్న నేపథ్యంలో ఆ నివేదిక ను జిల్లా కలెక్టర్ కు పంపనున్నట్టు తొలి దర్యాప్తు అధికారిణి కవిత తెలిపారు.ఈ సంఘటన మరువక ముందే ఇదే పాఠశాల లో మరో 15 బియ్యం బస్తాలు రహస్యంగా వేరే చోట అదే పాఠశాల లో స్టార్ చేసి ఉంచిన దానిపై మరో పిర్యాదు జిల్లా కలెక్టర్, ఏపీ సి లకు చేరిన నేపథ్యంలో మరుచటి రోజునే ఏపిసిస్వయంగా దర్యాప్తు చేయగా ఆ బియ్యం దాదాపు కస్తూరి భా పాఠశాలకు చెందినవిగానే దర్యాప్తు లో తేలినట్టు తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏపిసి కొయ్యూరు కస్తూరీ భా పాఠశాల ప్రిన్సిపాల్ పరిమిలా ను సస్పెన్షన్ చేస్తూ అదేశాలు జారీ అయినట్టు ఏంఈ ఓ రాంబాబు, ఏటిడ బ్యూఓ క్రాంతి కుమార్ తెలిపారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి ముహూర్తం ఖరారు

-ఈనెల 29న ఆల్ పార్టీస్ ప్రతినిధుల సమక్షంలో ఓపెన్ డ్రా

-336 ఇండ్లలో 267 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు..

-వేదిక బాలాజీ ఫంక్షన్ హాల్లో మధ్యాహ్నం 12 గంటలకు..

-అసైన్మెంట్ స్థలాలు, పట్టా స్థలాలు కోల్పోయిన వారికోసం 69 ఇండ్లు రిజర్వ్..

-1,212 మంది అర్హులతో జాబితా..

-మున్సిపల్ కమిషనర్ రాజు వెల్లడి..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ పరిధిలోని పోచమ్మ గల్లి, పెర్కిట్ కోటార్మూర్ లో లబ్ధిదారుల కోసం నిర్మాణమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ఈనెల 29న మధ్యాహ్నం 12 గంటలకు బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఓపెన్ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేస్తామని మున్సిపల్ కమిషనర్ రాజు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణంలోని పోచమ్మ గల్లి వద్ద ప్రభుత్వం 136 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించిందన్నారు. కోటార్మూర్ లో 200 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించినట్లు వివరించారు. ఆర్మూర్, కోటార్మూర్ లలో కలిపి 336 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 50 ఇండ్లు అసైన్మెంట్ స్థలాలు, పట్టా స్థలాలు కోల్పోయిన వారికోసం రిజర్వు చేయడం జరిగిందన్నారు. మిగతా 19 ఇండ్లను పారిశుద్ధ్య కార్మికుల కోసం రిజర్వ్ చేయడం జరిగిందన్నారు. రిజర్వ్ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాబితాలో అర్హులకు మాత్రమే ఎంపిక చేస్తామన్నారు. ఇందులో అనర్హులు ఉంటే తొలగిస్తామన్నారు. 336 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 69 ఇండ్లను రిజర్వ్ చేశామని, మిగతా 267 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఓపెన్ డ్రా పద్ధతి ద్వారా జాబితాలో పేర్లు ఉన్న వారి సమక్షంలో ఓపెన్ డ్రా తీయడం జరుగుతుందన్నారు. ఆర్మూర్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం 6,625 మంది దరఖాస్తు చేసుకోగా అధికారులతో ఇంటింటి సర్వే చేయించి అర్హులైన 1,212 మందితో జాబితాను సిద్ధం చేశామన్నారు. ఈ 1,212 మందితో ఉన్న జాబితాలో అనర్హులు ఉన్నట్లయితే శుక్రవారం సాయంత్రం 5 గంటలలోగా ఆధారాలతో మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ జాబితాలో అనర్హులు ఉంటే తొలగిస్తామని పేర్కొన్నారు. అన్ని పరిశీలించి విచారణ జరిపి జాబితాను తయారు చేయడం జరిగిందని, అయినా జాబితాలో అనర్హులు ఉంటే ఫిర్యాదు చేయాలన్నారు. 1,212 మందితో రూపొందించిన జాబితాను మున్సిపల్ కమిషనర్ రాజు కార్యాలయం బోర్డుపై పెట్టారు.

# జిల్లాలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తాం

- నిరంతరంగా తనిఖీలు ఉంటాయి.

- ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి.

కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.




**సూర్యాపేట, నవంబర్ 26,(అఖండ బూమి న్యూస్):** సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా జిల్లాల్లో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, నియమనిబంధనల మేరకు సూర్యాపేట జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని (ఎన్నికల కోడ్) పటిష్టంగా అమలు చేస్తాము. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున జిల్లా ప్రజలు, పౌరులు రాజకీయ పార్టీలు అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి గారు అన్నారు శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని కోరారు, అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసు నిఘా ఉంటుంది అని తెలిపారు. మద్యం అమ్మకాలపై నిఘా ఉంచాము రహదారుల వెంట హొటల్స్ దాబాల్లో మద్యం అమ్మవద్దు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పండుగలాగా జరగాలని అందరూ చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుత గా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనాలని అన్నారు. జిల్లాలోకి అక్రమ రవాణా జరగకుండా అక్రమ మద్యం ఇతర వస్తువులు రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. నియమావళి నిభందనలు ప్రకారం ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి నిఘా పెడుతున్నాం, రౌండ్ ది క్లాక్ పెట్రోలింగ్ కొనసాగుతుంది, ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి డయల్ 100 కు, పోలీస్ కంట్రోల్ రూం 8712686057 , సోషల్ బ్రాంచ్ కంట్రోల్ రూం 8712686026 కు సమాచారం ఇవ్వాలి.

**పోలీసు నిఘా, చర్యలు.**

- ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.

- ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులు ఇతర అధికారులతో సమాచారాన్ని సేకరిస్తున్నాం.

- అక్రమ మద్యం సరఫరా అవకుండా పటిష్టమైన ప్రణాళికతో ఎక్సైజ్ శాఖ సమన్వయంతో ముందుకు వెళ్లి అడ్డుకుంటాము.

- నిషేదిత వస్తువులు అక్రమ మద్యం, నాటు సారా, డబ్బు, దృవపత్రాలు లేని విలువైన ఆభరణాలు, వస్తువులు అక్రమ రవాణా జరగకుండా ఉమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తాం.

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ప్రత్యేకమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నాము.

- గత ఎన్నికలలో కేసుల్లో ఉన్న నెరస్థులను ముందస్తుగా బైండోవర్ చేయడం, సమస్యలు సృష్ఠించే ట్రబుల్ మాంగర్స్ ను, రౌడీలను, కేడిలను, సస్పెక్ట్ లను ముందస్తు బైండోవర్ చేస్తాం. జిల్లాలో ఉన్న ఆయుధాలను ముందస్తుగా స్వాధీనం చేసుకోవడం జరుగుతుంది.

- సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఉంచాం, తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే విధంగా, అవమానపరిచే విధంగా రూమర్స్ సృష్టించడం లాంటివి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే సంభందిత వ్యక్తులు, వాట్సప్ అడ్మిన్ లపై చట్టపరమైన చర్యలు తప్పవు.

**పోలీసు సూచనలు**

- ప్రజల శాంతి భద్రతకు భంగం కలిగించే ఎలాంటి చర్యలు తీసుకోరాదు.

- ఎన్నికల ప్రచారంలో అశ్లీల, అసత్య, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయరాదు.

- నగదు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం చట్టవిరుద్ధం.

- అనుమతి లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించరాదు.

- సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

- ఎన్నికల సమయంలో ఎన్నికల కేసులు నమోదైతే భవిష్యత్తులో ఇబ్బందులు వస్తాయి.

దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలి...

# అనంతగిరిలో ఆదివాసీ సత్య గ్రహ యాత్ర ప్రారంభం!

సీఎం షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయాలి.

రంపచోడవరం జిల్లా ప్రకటించినందుకు కృతజ్ఞతలు.



**అనంతగిరి, నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసులకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాలచట్టం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్ చేశారు. అలాగే అలాగే ఆదివాసీ జేఏసీ రెండవ ప్రధాన డిమాండ్ రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఇచ్చినందుకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. అయితే షెడ్యూల్ ప్రాంతమైన పోలవరం జిల్లాకు ఆదివాసి పోరాట యోధుడు కారం తమ్మన్న దొర పేరు పెట్టాలని కోరారు. అనంతగిరి మండలంలోకి బుధవారం ఆదివాసి సత్య గ్రహ యాత్ర చేరుకోవడంతో అనంతగిరి నుండి మారుమూల గ్రామాలకు ఈ సత్య గ్రహ యాత్రను ఆదివాసి జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర ప్రారంభించారు, అనంతరం అయన మాట్లాడుతూ...తమ హక్కుల రక్షణ కోసం సుదీర్ఘంగా చేస్తున్న పోరాటాల ఫలితంగా ఒక్కొక్కటిగా పరిస్కారం అవుతున్నాయని షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం సాధించి ఆదివాసి యువతకు ఉద్యోగాలు కల్పించడానికి ఆదివాసీ జెఏసి చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జీవో నెంబర్-3 రద్దు అయిన తర్వాత ఆదివాసులకు న్యాయం చేస్తానని ప్రకటించిన ఏకైక రాజకీయ నాయకుడు చంద్రబాబేనని, ఆలస్యం చేయకుండా తక్షణమే ఉద్యోగ నియామకాల చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్:3పై సుదీర్ఘంగా 20 ఏళ్ల పాటు సుప్రీంకోర్టులో కేసు నడిచిన ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సరియైన విధంగా స్పందించకపోవడం వలన జీవ రద్దు కాబడిందని, షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేసుకుని వెసులుబాటు రాజ్యాంగం కల్పించిన నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. చట్టం చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం వలన మెగా డీఎస్సీలో ఐదు వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదనను వ్యక్తం చేస్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకల చట్టం చేసి తమ మాటను నిలుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఆదివాసి జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర తోపాటు యాత్రలో పాల్గొన్న పాంగి అంజీరావు,బుడిదె మాధవరావు, అనంతగిరి మండల కన్వీనర్ పాంగి రవీంద్ర, బద్నాయిని చంటి, కొర్ర సూర్యనారాయణ, లొంగుపర్తి సర్పంచ్ జన్ని సన్యాసిరావు, డానియెల్, మహిళలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నేత డా. బి. ఆర్. అంబేద్కర్ దినోత్సవం

చిలకళగెడ్డ లో ఉపాధ్యాయులు పూలమాల వేసి ఆవిష్కరణ...



**అల్లూరి జిల్లా అనంతగిరి నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** మండలం, చిలకల గడ్డ, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మరియు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు సుబ్బారి సైమన్, అధ్యక్షతన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మరియు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శెట్టి రాంబాబు గారికి పాఠశాల తరఫున ఘనసన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి అంబేద్కర్ నినాదాలు ఇచ్చి, అంబేద్కర్ ఆశయాలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైమన్‌లి సీనియర్ ఉపాధ్యాయులు శెట్టి లక్ష్మణ, కిల్లో నోకుల్ దాస్, నరాజి మల్లేశ్వరరావులి మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఆమోదాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 26న భారతదేశంలో రాజ్యాంగ దినోత్సవం లేదా 'సంవిధాన దివస్ జరుపుకుంటారు. 1949లో ఇదే రోజున భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించింది, ఇది రెండు నెలల తర్వాత 1950 జనవరి 26న గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటారు, అమల్లోకి వచ్చింది. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి వారసత్వాన్ని గౌరవించేందుకు భారత ప్రభుత్వం 2015లో నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించే ప్రయాణం ఒక బృహత్తర కార్యం. వివిధ ప్రాంతాల నుండి ఎన్నికైన ప్రతినిధులతో కూడిన రాజ్యాంగ సభ, దేశ అత్యున్నత చట్టాన్ని రూపొందించడానికి 2 సంవత్సరాల, 11 నెలల, 17 రోజుల పాటు అవిశ్రాంతంగా శ్రమించింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన ఉన్న ముసాయిదా కమిటీ ప్రపంచంలోని వివిధ రాజ్యాంగాల నుండి ఉత్తమ విధానాలను స్వీకరిస్తూనే వాటిని భారతదేశపు ప్రత్యేక వైవిధ్యం మరియు సంస్కృతికి అనుగుణంగా మలిచింది. దీని ఫలితంగా ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం రూపొందింది ఇది పాలన కోసం సమగ్ర చట్రం అందిస్తూ భారతదేశాన్ని సార్వభౌమ సామ్యవాద లౌకిక మరియు ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా స్థాపించింది. భారత రాజ్యాంగం కేవలం న్యాయపరమైన పత్రం మాత్రమే కాదు, సామాజిక మార్పుకు ఒక వాహనం వంటిది. ఇది పౌరులందరికీ సమానత్వ హక్కు, వాక్ స్వాతంత్ర్యం మరియు వివక్ష నుండి రక్షణతో సహా ప్రాథమిక హక్కులను హామీ ఇస్తుంది. అదే సమయంలో హక్కులతో పాటు దేశం పట్ల బాధ్యతలు కూడా ఉంటాయని పౌరులకు గుర్తుచేస్తూ ప్రాథమిక విధులను ఇది వివరిస్తుంది. రాజ్యాంగ పీఠిక రాజ్యాంగం యొక్క ఆత్మగా నిలుస్తూ, పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వాన్ని అందిస్తుంది తెలియజేసారు. కార్యక్రమంలో పాఠశాల సహోపాధ్యాయులు పంచాడి శేఖర్, రంభమణి మరియు గిరిజన విద్యార్థి సంఘం నాయకులు, మొదలగు వారు పాల్గొన్నారు.



## ములగపూడిలో ఎమ్మెల్యే సత్యప్రభ ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం కార్యక్రమం

ముఖ్యఅతిథిగా హాజరైన రాజ్యసభ ఎంపీ సానా సతీష్



**రౌతులపూడి (అఖండభూమి న్యూస్ నవంబర్ 26):** రైతన్నా మీకోసం ఇంటి ఇంటికి ప్రచార కార్యక్రమం రౌతులపూడి మండలం ములగపూడిలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ మాజీ ప్రతిపక్ష నేత తోట నవీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా వారు ఎమ్మెల్యే సత్యప్రభతో కలిసి లబ్ధిదారులతో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించిన అనంతరం అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేపట్టారు.కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం లక్ష్యాలు,ప్రయోజనాలను రైతులకు వివరించారు.ప్రభుత్వం ప్రతి ఏడాది రైతులకు 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ,విత్తనాలు,ఎరువులు సమయానికి కొనుగోలు చేసుకునేలా చేయడంతో పాటు,ఆర్థిక భారంతగ్గేలా చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ, రాష్ట్ర ఖాదీ బోర్డు, విలేజ్ ఇండస్ట్రీస్ వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,కత్తిపూడి సత్రం చైర్మన్ సోమరౌతు చంద్రమౌళి,రాష్ట్ర తూర్పు కార్పొరేషన్ డైరెక్టర్ మూది నారాయణస్వామి,ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం,మండల పార్టీ ప్రెసిడెంట్ తమరాల సత్యనారాయణ కూటమి నాయకులు బొద్దిరెడ్డి గోపి,గాబు సుభాష్,తలపంటి బుజ్జి,పసగడుగుల రమణ,లెక్కల రాము,నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గవిరెడ్డి గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 27 - 11 - 2025

# రైతుల మేలు కోసం కొనుగోలు నిబంధనలు సరళీకృతం చేయాల్సిందే : ప్రత్తిపాటి

ప్రభుత్వాలు కూడా రైతులకు మేలు చేకూర్చే అంశాల విధానాల్లో పరిస్థితులకు తగినట్టు మార్పులు చేయాలి...

సీసీఐ నిబంధనల సరళీకృతంపై ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడాను. ప్రత్తిపాటి.

మన నాయకుడి గొప్ప ఆలోచనలు... ఆచరణలో పెట్టినప్పుడే ఉత్తమ ఫలితాలు.. ఎంపీ లావు.

కావూరు, కోమటినేనివారిపాలెం గ్రామాల్లో రూ.39 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, ఎంపీ

రైతన్నా మీకోసం కార్యక్రమంలో భూసార పరీక్షకార్డులు పంపిణీచేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎంపీ లావు







**చిలకలూరిపేట నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రైతులకు మేలు చేకూర్చే అంశాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల్లో తప్పక మార్పు రావాలని, సీసీఐ కొనుగోళ్లలో నిబంధనల సరళీకృతంపై ముఖ్యమంత్రి కార్యాలయంతో మాట్లాడానని, పత్తి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి అచ్చెన్నాయుడు కూడా భరోసా ఇచ్చినందున రైతులు అధైర్య పడాల్సిన పనిలేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు భరోసా ఇచ్చారు. బుధవారం మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎంపీ లావు కావూరు, లింగంగుంట్ల, కోమటినేనివారిపాలెం గ్రామాల్లో నిర్వహించిన రైతన్నా... మీకోసం కార్యక్రమంలో పాల్గొని రైతులకు భూసార పరీక్షా కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లింగంగుంట్లలో నిర్వహించిన రైతుసభలో శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడారు. రైతన్నా మీకోసం కార్యక్రమానంతరం కావూరులో రూ.7 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రైన్ల పనులకు, కోమటినేనివారిపాలెంలో రూ.32 లక్షలతో నిర్మించ తలపెట్టిన పంచాయతీ భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు.

**నిబంధనల పేరిట రైతుల్ని ఇబ్బంది పెడితే..**

రైతుల ఉత్పత్తుల కొనుగోలులో సీసీఐ, మార్క్ ఫెడ్ అధికారులు ఉదారంగా వ్యవహరించాలని, నిబంధనల పేరిట రైతుల్ని ఇబ్బందిపెడితే వారిలో పాలకులు, ప్రభుత్వంపై అసంతృప్తి అధికమవుతుంద దన్నారు. ఎక్కడికక్కడ రైతుల ఇబ్బందులు, ప్రాంతాల్లోని పరిస్థితులకు అనుగుణంగా కొనుగోలు నిబందనలు మార్చినప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని లిఫ్టుల ఆధునికీకరణకు ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని, ఆ పనులు పూర్తై, వాగుల్లో పూడికతీత చేపడితే సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా పోతుందని ప్రత్తిపాటి చెప్పారు.

**నాయకుడి ఆలోచనలు ఆచరిస్తేనే**

మన నాయకుడు చంద్రబాబు ఆలోచనలు గొప్పగా ఉంటాయని, అవి ఆచరణలో పెడితేనే ప్రజలకు ఉత్తమ ఫలితాలు కలుగుతాయని ప్రత్తిపాటి చెప్పారు. తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించాలన్న ప్రభుత్వ సూచనల్ని రైతులు ఆచరణలో పెట్టాలన్నారు. గతంలో చంద్రబాబు నాయకత్వంలో డ్రిప్, స్ప్రింక్లర్ విధానంతో రాయలసీమ రైతులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రత్తిపాటి గుర్తుచేశారు. అదే విధంగా సాగులో సాంకేతికత వినియోగంపై రైతులు ఆలోచనలు మారాలన్నారు. రూ.20 లక్షల సొంత నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థను బాగుచేయించిన సంజీవరాయుడిని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సభసాక్షిగా అభినందించారు. ఈ సందర్భంగా గ్రామంలో 70 ఏళ్ల వయసులో కూడా సుబాబుల్ తో పాటు ఇతర కూరగాయలు పండిస్తూ, రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న ఒక పెద్దాయనని ప్రత్తిపాటి అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ కొడె హనుమంతరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు గట్టినేని విజయ్ సాయి, కేశినేని సతీష్, తుబాటి కిషోర్, రెడ్డయ్య, బొప్పుడి చంద్రశేఖర్, వెంకట స్వామి, ప్రసాద్, మాలెంపాటి ఉమా, శివయ్య, రఘు, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు రైతులను సంక్షోభం నుండి సంక్షేమం దిశగా నడిపేందుకు ఐదు విధానాలు

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

గూడూరి. ఎరిక్షన్ బాబు, చేకూరి సుబ్బారావు,

చిట్యాల. వెంగళ్ రెడ్డి, వ్యవసాయ శాఖ కే నీరజ



**యర్రగొండపాలెం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రైతన్న మీకోసం వారోత్సవాలలో భాగంగా ఎర్రగొండపాలెం మండలంలోని గంజి వారి పల్లి రైతు సేవ కేంద్రంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎర్రగొండపాలెం నియోజకవర్గ సమన్వయకర్త గూడూర్ ఎరిక్షన్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళ్ రెడ్డి ఇతర నాయకులు హాజరై గంజివారిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి రైతన్న మీకోసం వారోత్సవాల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూర్ ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులను సంక్షోభం నుండి సంక్షేమం దిశగా నడిపేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా 20000 రూపాయలు అందించడం జరుగుతుంది.80 శాతం రాయితీతో పురుగుమందుల పిచికారి డ్రోన్లను అందించడం అందించడం జరుగుతుంది. సూక్ష్మ బిందు సేద్యం ద్వారా రైతులకు 90 శాతం రాయితీపై స్ప్రింక్లర్లు డ్రిప్పులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం ఈనెల 24 నుండి 29 వరకు జరుగుతుంది. డిసెంబర్ మూడో తేదీన గ్రామస్థాయిలో వర్క్ షాప్ నిర్వహించి రబీ 2025- 26, ఖరీఫ్ రబీ 2026-27 యాక్షన్ ప్లాన్ ప్రతి రైతుకు తయారు చేయడం జరుగుతుంది. ఈ వారం పాటు జరిగే వారోత్సవాలలో గ్రామస్థాయి సిబ్బంది అయినటువంటి రైతు సేవ కేంద్ర సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ ఎనర్జీ అసిస్టెంట్, అభ్యుదయ రైతు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కలిసి ఒక బృందం గా ఏర్పడి గ్రామ స్థాయిలో ప్రతి రైతు కుటుంబం వద్దకు వెళ్లి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు వివరించడం, రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపే విధంగా చేయడం, రైతుల వద్ద ఏంత్ర పరికరాలు వాడకంలో ఉన్నాయి వారికి అవసరమైన యంత్ర పరికరాలు గురించి తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడం మరియు రైతుల వద్ద నుండి సలహాలు సూచనలు తీసుకుని ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరమణ, తహసీల్దార్ మంజునాథ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి కే నీరజ, గ్రామస్థాయి సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# అన్నదాతల అభివృద్ధికై కూటమి ప్రభుత్వం కృషి...

సేంద్రియ వ్యవసాయంతో భావితరాలకు శ్రీరామరక్ష....

గండేపల్లిమండలం మురారి గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ....





**కాకినాడ జిల్లా గండేపల్లి నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం మురారి గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఆధ్వర్యంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు గదిమెళ్ళ శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ తో కలిసి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా ఇంటింటికి వెళ్లి రైతన్నా మీకోసం కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం అన్నదాతలకు అందిస్తున్న పెట్టుబడి సాయంతో పాటు వివిధ పథకాల గురించి వారికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎంపీ సానా సతీష్, జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ధాన్యం డ్రయర్ ప్రారంభించారు. మాట్లాడుతూ అన్నదాతలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. కర్షకులను చైతన్యవంతులను చేసేందుకు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు.నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచ సూత్రాల ద్వారా అన్నదాతలకు అండగా నిలుస్తుందన్నారు.పురుగుమందులతో, యూరియా అధిక వినియోగంతో మనం పండించే పంట మన పిల్లలు తినే ఆహారం విషతుల్యం అవుతుందనితెలుసుకోవాలన్నారు. క్యాన్సర్ వంటి మహమ్మారి పెరగడానికి కారణం రసాయన ఎరువులు, పురుగుమందులేనని గుర్తించాలన్నారు.మరల అందరూ ప్రకృతి సేద్యం, సేంద్రీయ సేద్యం వైపు మరలాల్సిన అవసరం ఉందన్నారు. సరైన పంట వేయడంతో పాటు సరైన సమయానికి దిగుబడి వచ్చే విధానాలు అవలంబించడం ద్వారా గిట్టుబాటు ధరలు పొందవచ్చన్నారు. అగ్రిటెక్ ద్వారా వ్యవసాయంలో సాంకేతికసాయాన్నిఅందించడం జరుగుతుందన్నారు. డ్రోన్ ద్వారా మందులు, ఎరువులు పిచికారి చేయడం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుందన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ - పి. యం. కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్కరికి రూ. 14 వేల వంతున అందజేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.13,500 మాత్రమే ఇచ్చి రైతులను మోసం చేశారన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు,మహిళా రైతులకైతే 35శాతం సబ్సిడీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. క్లొస్టర్లలోనే 20 వరకూ పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. అరటికి సంబంధించి 10 వరకూ పరిశ్రమలు పెట్టుకోవచ్చన్నారు. డైరీలు పెట్టుకోవచ్చని సూచించారు. రైతు కుటుంబానికి సంధించిన మహిళలకు, పిల్లలకు సబ్సిడీ మీద రుణాలు ఇచ్చి పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు.ప్రకృతి వ్యవసాయం మీద దృష్టి పెట్టాలన్నారు. ఒక బస్తా యూరియా బదులు ద్రవ జీవామృతం వాడితే మంచిదన్నారు. ఎరువుల ఖర్చు, పెట్టుబడి ఖర్చు తగ్గిస్తే తగిన ఆదాయం లభిస్తుందని ఆధికశాతులలోవేందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, తోట నవీన్, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ ఎస్పీఎస్ అప్పలరాజు, పరిమిబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, కుంచె రాజా, కందుల చిట్టిబాబు, ఉండపల్లి వీర్రాజు, అడబాల అంజనేయులు, కంటిపూడి సత్యనారాయణ, దిడ్డి శ్రీను, గండేపల్లి ఎండిఓ హరికృష్ణ సత్యారెడ్డి,గండేపల్లి జగంపేట ఏవోలు లక్ష్మి, నరసింహ ఉద్యాన శాఖ అధికారిని శ్రీవల్లి, అధికారులు పాల్గొన్నారు.

# కే. జీ.బీ. వీ. కస్తూర్బా గాంధీ విద్యాలయంలో భారత రాజ్యాంగ 79వ దినోత్సవం



ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు

**పుల్లల చెరువు నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల పరిధిలోని కేజీబీవీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ 79వ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన విద్యా శాఖ అధికారి ఇందిరా ప్రసాద్ , ఎంఈఓ భాస్కర్, పాల్గొని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి ఇందిరా ప్రసాద్ ఎంఈఓ భాస్కర్ మాట్లాడుతూ డాక్టర్ సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసు ఆయన రాసిన రాజ్యాంగ ప్రాథమ్యాలను వివరించారు .సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్రం ఉంటుంది. ఈ రాజ్యాంగంలో చట్టాలు, ప్రభుత్వాలు నడుచుకునే విధానాలు, ఆదేశిక సూత్రాలు, రాజ్యాంగపరమైన విధులు, విధానాలు పొందుపరచబడి ఉంటాయి. ప్రతి దేశానికి ప్రభుత్వమనేది సర్వసాధారణం. ప్రతి ప్రభుత్వానికి రాజ్యాంగం అనేది అతి ముఖ్యమైంది. ప్రభుత్వం అనేది శరీరమైతే, రాజ్యాంగం అనేది ఆత్మ లాంటిది. ప్రభుత్వాలకు దిశా నిర్దేశాలు చూపించేదే ఈ రాజ్యాంగం అని ఆయన అన్నారు. అలాగే ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి మాట్లాడుతూ. భారత రాజ్యాంగానికి పీఠికను గురించి విద్యార్థులకి వివరించారు.భారత రాజ్యాంగానికి క్లుప్తమైన ప్రవేశికగా భారత రాజ్యాంగ పీఠికను రూపొందించారు. దీనినే రాజ్యాంగ ప్రవేశిక, ప్రస్తావన, ముఖతత్వం, ఉపోద్ఘాతం, పరిచయం, ముందుమాట అని కూడా అంటారు. భారత రాజ్యాంగం ఈ పీఠికతోనే మొదలవుతుంది. భారతదేశ ప్రజలు దేశంపై ఉంచుకున్న ఆకాంక్షలు, ఆశయాలు, కోరికలు ఈ పీఠికలో స్పష్టమైన అక్షరాలలో తెలపబడ్డాయి. భారత రాజ్యాంగానికి ఆత్మగాను, హృదయంగాను పీఠికను పిలుస్తారు. మూలపీఠ్యంలో ఒక పేరు మూలతత్వం, మరొకటి పరిచయం, ఇంకొకటి ఉపోద్ఘాతం - ఈ పదాలు వివరించిన విధంగానే పీఠిక రాజ్యాంగంలోని సర్వస్వానికి ఒక సారాంశంగా చెప్పుకోవచ్చు. 1949 నవంబరు 26 న రాజ్యాంగ సభ పీఠికను ఆమోదించగా, 1950 జనవరి 26న అమలులోకి వచ్చింది. భారత రాజ్యాంగం అంటే కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు మాత్రమే కాదు. ఆయనసారథ్యంలో శిల్పిగా గుర్తించినా, రాజ్యాంగ రూపకల్పన వెనుక పలువురు మేధావుల కృషి ఉంది. స్వాతంత్ర్యానంతరం దేశానికి దిశానిర్దేశం ఇచ్చిన ఈ మహత్తర పత్రం... అనేక మంది నాయకులు, న్యాయవేత్తలు, పండితులు, స్వాతంత్ర్య సమరయోధుల కలయికతో రూపుదిద్దుకుంది. అని ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి, విద్యాశాఖ అధికారి ఇందిరా ప్రసాద్, ఎంఈఓ భాస్కర్ ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

# మహోత్సవంలో పాల్గొన్న ముద్దునూరి

ఆలయ కమిటీకి రూ.25 వేలు విరాళం





**ప్రత్తిపాడు,నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చినశంకర్లపూడి గ్రామంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది.గ్రామ సర్పంచ్ ఏపూరి రామారావు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆలయ కమిటీ ఆహ్వాన మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముద్దునూరి మురళి కృష్ణంరాజు పాల్గొన్నారు.సుబ్రహ్మణ్యస్వామి దర్శనం అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీకి అన్నదానం నిమిత్తం రూ. 25 వేలు విరాళం అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిల్లి చిన్న,ఏపూరి నాగమణి,మాజీ ఉప సర్పంచ్ పిదుగు సత్తిబాబు,ముద్దునూరి సీతారామరాజు,బొల్లు నాగేశ్వరరావు,జువ్వల దొరబాబు,పోకనాటి వెంకటేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ కబడ్డీ పోటీలలో కాంస్య పథకం సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి



**యర్రగొండపాలెం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మహమ్మద్ నోమన్ ఖాన్ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 కబడ్డీ పోటీలలో కాంస్య పథకం సాధించడం పాఠశాలకు గర్వకారణమని మండల విద్యాశాఖాధికారి ఆంజనేయులు, హెచ్.యమ్ యండి. ఖాశీం విద్యార్థిని అభినందించారు నోమన్ ఖాన్ కాంస్య పథకం సాధించడంతోపాటు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం తృటిలో పోగొట్టుకున్నాడని ఈసారి జరగబోయే పోటీల్లో తప్పకుండా జాతీయ స్థాయిలో బంగారు పథకం సాధించి పాఠశాల పేరు నిలబెట్టాలని,ఈ విజయంలో విద్యార్థికి మెళుకువలు నేర్పించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు తుల్లిబిల్లి. త్రినాథ్,పి.మ్యాథ్యు లను ప్రత్యేకంగా అభినందించారు. నోమన్ ఖాన్ చైర్మన్ రసూల్ ఖాన్ కుమారుడు కావటం గమనార్హం. ఇదే స్ఫూర్తితో విద్యార్థులందరూ చదువులోనూ క్రీడల్లోనూ పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు పి.డి తుల్లిబిల్లి.త్రినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు మరియు కార్యాలయ సిబ్బంది తల్లిదండ్రులు గ్రామస్తులు హాజరయ్యి విద్యార్థిని అభినందించారు.

# వైభవంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



**యర్రగొండపాలెం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** స్థానిక యర్రగొండపాలెం ప్రభుత్వ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం వేడుకగా జరిగింది ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు పాల్గొని విద్యార్థులకు రాజ్యాంగం ప్రాముఖ్యతను తెలియజేశారని ప్రధానోపాధ్యాయులు యమ్.డి ఖాశీం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా రాజ్యాంగాన్ని డా.బి.ఆర్ అంబేద్కర్ రచించారని రాజ్యాంగ పరిషత్ కమిటీ చైర్మన్ గా డా.బాబు రాజేంద్రప్రసాద్ వ్యవహరించారని భారతదేశంలో భిన్న మతాలు, కులాల ఆచారాలున్న రాజ్యాంగం పరిధిలో అందరూ సమానమేనని అందరూ ఒక్కటిగా కలిసి ఉండడం లౌకికవాదానికి తార్కాణం అని రాజ్యాంగం ఇచ్చిన అన్ని హక్కులను కాపాడుకుంటూ విధులను తూచాతప్పక పాటించాలని కలిసిమెలిసి ఉండాలని సమాజ అభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులకు హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బారకయ్య రాజ్యాంగ ప్రవేశిక సూత్రాలను విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారని కార్యక్రమంలో ఉపాధ్యాయులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

# శ్రీశైల దేవస్థానం ఉచిత బస్సులు నడపాలని TUCI ఈవోనీ,కోరడమైనది



**శ్రీశైలం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానం పరిపాలన భవనం నందు ఎం శ్రీనివాసరావు ని, ట్రేడ్ యూనియన్ సెంట్రల్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా అధ్యక్షుడు వై ఆంజనేయులు ఒక కలసి వినతి పత్రం ఇచ్చి ఆయనతో మాట్లాడుతూ శ్రీశైల దేవస్థానం పరిధిలో దాదాపు 600 పైగా కార్మికులు పద్మావతి ఏజెన్సీలో పనిచేస్తున్నారని అధిక శాతం సుండి పెంట నుండి దాదాపు 200కు పైగా ఏజెన్సీలో పనులకు వస్తున్నారని గతంలో దేవస్థానం నుండి బస్సులుఏర్పాటు చేశారని అయితే ఉన్న పలంగా బస్సును నిలిపివేయడంతో కార్మికులకు రోజుకు 60 రూపాయలు ఛార్జి అవుతుందని సకాలంలో పనులకు రావడంలేదనిహాజర్లుపడి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అవసరాల రీత్యా దేవస్థానం నుండి ఉచిత బస్సులు ను నడపాలని ఈవో శ్రీనివాసరావుని కోరడం జరిగింది ఆయన స్పందిస్తూ త్వరలో పద్మావతి దినసులో పనిచేస్తున్న కార్మికులకుబస్సులు ఏర్పాటు చేస్తామని పనిచేస్తున్న కార్మికులకుఆయన తెలిపారు అదేవిధంగా పద్మావతి ఏజెన్సీలో పనిచేస్తున్న కార్మికులందరికీ వేతన చట్టాన్ని అమలుచేసి కాలానికి అనుకూలంగా జీతాలు పెంచాలని పిఎఫ్ ఈఎస్ఐ పని భద్రత ఆరోగ్య భద్రత కల్పించాలని. సకాలంలో జీతాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని. ఆయన కోరడమైనది. జోకర్ల ఆఫ్లైన్ వల్ల భక్తులు టికెట్లు కొని మోసపోతున్నారని తక్షణమే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారికి తెలియజేయడమైనది స్పందించిన ఆయన సమస్యలపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు చేపడతానని పద్మావతి ఏజెన్సీ తో మాట్లాడి తెలిపిన సమస్యలు పరిష్కరించడానికి చూస్తా ని. తెలిపారు ఆయన కలిసిన వారిలో టి యు సి ఐ మండల కమిటీ బాబు సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు

# అనుమతులుతోనే నల్ల రాయి క్వారీ.



**జి.మాడుగుల, నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలం సింగర్ల పంచాయతీ జి.నిట్టాపుట్టు ప్రాంతంలో ఉన్న పాత క్వారీతో పాటు, ప్రస్తుతం కొనసాగుతున్న నల్లరాయి క్వారీని అల్లూరి సీతారామరాజు జిల్లా గనుల %c% భూగర్భ శాఖ అధికారి యం. ఆనంద్, విజయనగరం ప్రాంతీయ నిఘా విభాగం అసిస్టెంట్ జియాలజిస్ట్ %వాశా% మల్లేశ్వరరావు, జి.మాడుగుల విఆర్వో వి. సింహాచలం కలిసి బుధవారం సమగ్రంగా తనిఖీ చేశారు. ఐటీడీఏ రాయి క్వారీపై పలు పత్రికలు, పచ్చిని ఆరోపణలు, వార్తల నేపథ్యంలో ఈ తనిఖీ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ముందుగా క్వారీలకు సంబంధించిన అన్ని రికార్డులను పూర్తిగా పరిశీలించగా అన్నీ సక్రమంగానే ఉన్నట్లు గుర్తించామన్నారు.అలాగే రికార్డుల పరిశీలించగా ఇందులో మెటీరియల్ అంతా గిరిజన ప్రాంత రహదారుల అభివృద్ధి కి వినియోగించి నట్టు తేలిందని అన్నారు. 2021 నుండి పాత క్వారీని పూర్తిగా మూసివేసినట్లు అధికారులు నిర్ధారించారు. ఆ ప్రాంతం మొత్తం నీటితో నిండిపోయి, ప్రవేశానికి దారి లేకుండా ఉందని గుర్తించారు. పాత క్వారీకి సంబంధించిన కొన్ని బకాయిలు , ప్రభుత్వ స్థాయిలో పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు .పాత క్వారీ పై వచ్చి జరిగిన ఉపాధి హామీ పనుల కోసం మెటల్ వినియోగం చట్టబద్ధంగానే జరిగిందని, సంబంధిత సిరిరేజ్ చార్జీలను మైనింగ్ శాఖకు చెల్లించిన రికార్డులు ఉన్నాయని వెల్లడించారు పాత క్వారీకి, ప్రస్తుతం పనిచేస్తున్న కొత్త క్వారీకి ఏ విధమైన సంబంధం లేదని,అవి దూరంగా ఉన్న వేర్వేరు ప్రాంతాలని స్పష్టంచేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 23.05.2023న నూతన మైనింగ్ కార్యాలయం ప్రారంభించామని అప్పటికి పాత క్వారీ పూర్తిగా మూసివేశారని కొత్త క్వారీని ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చిన తర్వాత 2024లో అధికారికంగా ప్రారంభించారని అధికారులు తెలిపారు.క్వారీలు, రికార్డులు, అనుమతులు అన్నీ క్రమబద్ధంగానే ఉన్నట్లు తనిఖీలో నిర్ధారించారు .ప్రభుత్వం మంజూరు చేసిన 1.63 హెక్టార్ల కు నల్ల రాయి క్వారీ అనుమతులు మంజూరు చేసిందని. నిర్ణయించిన పరిమితులకు మించి పనులు ఏవీ జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. ఇచ్చిన హెక్టార్లలో కొంత మేర పనులు మాత్రమే జరిగినట్లు నిర్ధారించారు. నూతన నల్లరాయి క్వారీ అన్ని విధాలా సక్రమంగానే నడుస్తోంది. రికార్డులు, అనుమతులు, సాగుతున్న తవ్వకాలు అని నియమాలకు లోబడే ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# యర్రవరంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఏలేశ్వరం,(అఖండభూమి న్యూస్ నవంబర్ 26):** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి సందర్భంగా వల్లీ దేవ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో తెల్లవారుజామున నుండి భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు అచ్చిబాబు,ప్రత్యేక అభిషేకాలు,పూజలు చేపట్టారు. గ్రామంలో భక్తులు తెల్లవారు జాము నుండి స్వామివారిని దర్శించికొని భక్తి శ్రద్దలతో పూజలలో పాల్గొన్నారు. ఆలయం ప్రాంగణంలో గల పుట్ట వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. పాలు,గ్రుడ్లు వేసి నగేంద్రునికి పూజలు చేశారు. సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన యర్రవరం గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

# సున్నిపెంట డిగ్రీ కళాశాలలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**శ్రీశైలం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి. హుస్సేన్ భాషా అధ్యక్షతన రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాజ్యాంగం అనేది అత్యున్నత శాసనం అని దీనికి లోబడే పార్లమెంటు చట్టాలు చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ పూర్వాపరాలను వివరించారు. మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు రాజ్యాంగ సభ్యుల సేవలను గుర్తు చేసుకోవాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం. బుచ్చయ్య మాట్లాడుతూ నేడు రాజ్యాంగ దినోత్సవ ప్రధాన ఉద్దేశం అందరికీ సమన్యాయం సత్వర న్యాయం జరగాలన్నదే సంవిధాన లక్ష్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ పూర్ణేశ్వర్ రెడ్డి, టీ. ఇందిరా ప్రియదర్శిని, షాహిదా, డాక్టర్ వై. కిరణ్ కుమార్, మీనాక్షి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భారత రాజ్యాంగ 79వ దినోత్సవం





**పుల్లల చెరువు నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** భారత రాజ్యాంగ దినోత్సవము ను పురస్కరించుకుని బుధవారం పుల్లలచెరువు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు రాజ్యాంగా పీటిక శిలా పలకాని ఆవిష్కరణ చేసి తదుపరి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డి ఎల్ డి ఓ బాలు నాయక్, ఎంపీడీవో వి. సంజీవరావు, మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగంగా, అన్ని వర్గాల హక్కులు, శ్రేయస్సును ప్రతిబింబించే పత్రంగా నిలిచిందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించడం, దాని విలువలను ఆచరణలో పెట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. అలాగే వారి సేవలను గుర్తు చేసుకుని , భారత రాజ్యాంగ ప్రవేశిక లోని అంశాలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డీఎల్ డి ఓ బాలునాయాక్, ఎం పి డి ఓ వి. సంజీవరావు, డి. ఎం పి డి వో, ఎం ఈ వో, ఏ పి వో, కేజీబీవీ సాధన స్కూల్ స్టూడెంట్స్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



**క్రిష్ణగిరి నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబి సాహెబ్ అన్నారు. బుధవారం మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం కొత్తగా ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందించిందో తదితర వివరాలను గ్రామంలోని రైతులకు టిడిపి నేతలు వివరించారు. రాబోయే కాలంలో రైతులకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకే రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని మండల టిడిపి అధ్యక్షులు దామోదర్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మర్రి శ్రీరాములు వ్యవసాయ అధికారి మహేంద్ర టిడిపి మండల కార్యదర్శి గురుస్వామి, తెలుగు యువత అధ్యక్షులు ఎస్ ఎండి రఫీ ,గాజులదిన్నె ప్రాజెక్ట్ చైర్మన్ సోమలింగన్న గౌడ్ , ఆగవేలీ చిన్న వెంకటేష్, శివప్రసాద్, లక్ష్మీనారాయణ, చక్రపాణి, ధనుంజయ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సత్య గ్రహ యాత్ర ప్రారంభం



**అల్లూరి జిల్లా అనంతగిరి నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** మండలంలో చిలకల గెడ్డ పంచాయతీ ప్రముఖ ముఖద్వారం అయిన వెంకయ్య పాలెం గ్రామ సమీపంలో ఉన్న కొత్తమ్మ తల్లి దేవత విగ్రహం నుండి పూజ కార్యక్రమం చేపట్టి ఆదివాసి సత్యగ్రహం యాత్ర ప్రారంభించడమైనది, అలాగే రాష్ట్రంలో మెగా డిఎస్సిలో అక్రమంగా ఏజెన్సీకి వచ్చిన నాన్ ట్రైబల్ టీచర్స్ ని వెనక్కి పంపించి, ఆ ఉద్యోగాలన్ని స్థానిక ఆదివాసీలతో భర్తీ చేయాలని. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం చేయకుండా ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరి ఎం.ఎం.నాయక్ తక్షణమే విధుల నుండి తప్పించి నిబద్ధత కలిగిన ఐ.ఎ.ఎస్ ఆఫీసరును నియమించాలి. 1/70, %ూు=, ఖీ=ూ, ్రాజుూూ% చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ %జీూజ% ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ సత్యా గ్రహ యాత్ర భాగంగా అనంతగిరి మండలంలో బుధవారం నాడు మొట్ట మొదటిరోజు వెంకయ్యపాలెం కొత్తమ్మ తల్లి గ్రామ దేవత నుండి యాత్ర ప్రారంభించిన గ్రామ ప్రజలు జేఏసీ నాయకులు.తదితరులు పాల్గొన్నారు,

# గ్రామాల పరిశుభ్రత అందరి బాధ్యత



**క్రిష్ణగిరి నవంబర్ 26 (అఖండ భూమిని న్యూస్):** గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో మోహన్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరి లో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం పొదుపు సంఘాల సభ్యులకు పచ్చదనం పరిశుభ్రత పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మహేష్, గ్రామ కార్యదర్శి లచ్చప్ప వెలుగు సిసిలు పాల్గొన్నారు.

# నాలుగు లేబరు కోడ్లను అమ్మల్లోకి తీసుకురావడానికి నిరసిస్తూ సి.ఐ.టి.యు నిరసన.



**యానం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** బి.జె.పి ప్రభుత్వం నవంబరు 21న నాలుగు లేబరు కోడ్లను అమ్మల్లోకి తీసుకురావడానికి నిరసిస్తూ యానం సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో యానం పాత బస్టాండ్ వద్ద నిరసన తెలియచేసి జీ.వో కాఫీని దగ్ధం చేశారు. భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు జి. దుర్గాప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వం కార్మిక-కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు రోజురోజుకు వేగంగా అమలు చేస్తున్నారని, దీన్నిఅడ్డుకట్ట వేయడానికి సి.ఐ.టి.యు పూనుకుంటుందని, లేబరు కోడ్లు వల్ల కార్మికవర్గానికి తీరనిలోటు జరుగుతుందని,కేంద్ర బి.జె.పి ప్రభుత్వం లేబరు కోడ్లను ఉపసంహరించుకోవాలని,రైతుపండించే పంటకు సోమనాథ్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుంచే సత్యనారాయణ,టి. శ్రీనివాసరావు,తిరుకోటి శ్రీనివాసరావు,సబ్బతి రాంబాబు,మధుబాబు, సత్యనారాయణ,గిడ్ల ఏసుబాబు,శ్రీనివాసరావు,ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన సమావేశాలు









**శ్రీశైలం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** పర్యావరణ పరిరక్షణలో భాగంగాను మరియు వన్య ప్రాణుల సంరక్షణ కోసం శ్రీశైలక్షేత్రపరిధిలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు అన్నారు. క్షేత్ర పరిధిలో ప్లాస్టిక్ వినియోగ నిషేధాన్ని మరింత పగడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. స్థానికులు, సత్రాల నిర్వాహకులు, స్థానిక వ్యాపారులు, హెూటల్ నిర్వాహకులు మొదలైన వారందరూ కూడా ప్లాస్టిక్ నిషేధానికి పూర్తిగా సహకరించాలన్నారు. మల్లికార్జున కల్యాణమండపములో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహనా సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఉదయం స్థానిక సత్రాల నిర్వాహకులతోనూ, సాయంత్రం దుకాణదారులతోనూ ఈ సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ ఇప్పటికే ప్లాస్టిక్ నిషేధం పై పలుసార్లు స్థానిక వ్యాపారులు, హెూటల్ నిర్వాహకులు, సత్రాల వారితో దేవస్థానం ప్లాస్టిక్ నిషేధంపై అవగాహనా సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో విషయ నిపుణులతో కూడా ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలు, ప్లాస్టిక్ స్థానంలో వినియోగించాల్సిన ప్రత్యామ్నాయాలు గురించి ప్రత్యేక సమావేశాలను నిర్వహించడం జరిగిందన్నారు. దేవస్థాన పరిధిలో ప్లాస్టిక్ వాటరు బాటిళ్ళు, ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ స్పూన్లు, ప్లాస్టిక్ ఫోర్కులు, ప్లాస్టిక్ కప్పులు మొదలైన వాటిని పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ అందరు కూడా ప్లాస్టిక్ కవర్లకు బదులుగా కాగితపు కవర్లు, గుడ్డసంచులు వస్త్రంతో రూపొందించిన సంచులు జ్యూట్ బ్యాగులు మొదలైన వాటిని వినియోగించాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ మంచినీటి బాటిళ్ళకు బదులుగా మట్టి, స్టీలు, రాగి సీసాలను వినియోగించుకోవచ్చన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుగా కాగితం, జనపనార, గుడ్డసంచులను వాడాలన్నారు. ప్లాస్టిక్ ప్లేట్లు స్థానంలో స్టీలు ప్లేట్లు, అరటి ఆకులు, విస్తరాకులు మొదలైన వాటిని వాడవచ్చునన్నారు. ఈ విషయమై సత్రాలలో వసతి పొందే భక్తులకు సత్రయాజమాన్యాలు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా సత్రాలలో విధులు నిర్వహించే సిబ్బందికి కూడా ఈ విషయమై పూర్తి అవగాహనను కల్పించాలన్నారు. అన్ని సత్రాల వారు, దుకాణదారులు, హెూటల్ నిర్వాహకులు కూడా విడివిడిగా రెండు చెత్తకుండీలను ఏర్పాటు చేసుకుని తడిచెత్తను, పొడిచెత్తను వేరువేరుగా ఆయా చెత్తకుండీలలో వేయాలన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ దేవస్థాన పరిధిలో నిషేధంలో భాగంగా ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళు, ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ స్పూన్లు, ప్లాస్టిక్ ఫోర్కులు, ప్లాస్టిక్ కప్పులు మొదలైన వాటిని పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్ళ స్థానంలో మట్టి లేదా గాజు లేదా స్టీలు లేదా రాగి సీసాలను వినియోగించాలన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ క్యారీబ్యాగులకు బదులుగా కాగితం, జనపనార, గుడ్డసంచులను వాడాలన్నారు. ప్లాస్టిక్ ప్లేట్ల స్థానంలో స్టీలు ప్లేట్లు అరటిఆకులు, విస్తరాకులు ఎ ా ు ు ద ్ ల ై న ఎ ా ట ి ని వినియోగించవచ్చునన్నారు. భక్తుల సౌకర్యార్థమై దేవస్థానం పలుచోట్ల మొత్తం 30కి పైగా ఉచిత వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందన్నారు. ఇంకా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను ఎంతో వివరంగా తెలియజేశారు. పర్యావరణాన్ని తీవ్రంగా కలుషితం చేసే వాటిలో ప్లాస్టిక్ వినియోగం ఒకటని అన్నారు. ప్లాస్టిక్ నీటి సీసాలు, ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ పళ్ళాలు మొదలైన వాటిని వాడి విచ్చలవిడిగా పడివేయడం వల్ల అవి నేల కాలుష్యానికి, నీటి కాలుష్యానికి కారణమవుతున్నాయన్నారు. భూమిలో కలిసిపోని ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు భూగర్భజలాలపై కూడా తీవ్ర ప్రభవాన్ని చూపిస్తాయన్నారు. మిగిలిపోయిన ఆహారం లేదా ఇతర వ్యర్థ పదార్థాలతో కలిసిపోయిన ప్లాస్టిక్ సంచులను జంతువులు తినడం వలన అవి జబ్బుల బారిన పడుతున్నాయన్నారు. ఒక్కొక్కసారి అవి అకాల మరణాన్ని కూడా పొందుతున్నాయన్నారు. ప్లాస్టిక్ వస్తువులను ఎక్కడ పడితే అక్కడ పారవేయడం వలన అవి మురుగునీటి వ్యవస్థలో పడి మురుగునీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్నాయన్నారు. దాంతో అపరిశుభ్రవాతావరణం ఏర్పడి రోగకారకమైన సూక్ష్మక్రిములు ప్రబలుతున్నాయన్నారు. ప్లాస్టిక్ పునర్వినియోగసమయంలో ఉత్పత్తి అయ్యే విషపూరిత ఆవిరి తీవ్రమైన కాలుష్యాన్ని కలిగిస్తుందన్నారు. అందుకే పర్యావరణ పరిరక్షణకు మరియు వన్యప్రాణుల సంరక్షణకుగాను దేవస్థాన పరిధిలో ప్లాస్టిక్ నిషేధాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. క్షేత్ర పరిధిలో ప్లాస్టిక్ ను నిషేధించేందుకు దేవస్థానం కఠినమైన చర్యలు తీసుకుంటు%శీ%దన్నారు. దేవస్థాన రెవెన్యూ మరియు భద్రాతా అధికారుల వారు విస్తృత తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. నిబంధనలను ఉల్లంఘి%శీ%చిన వారికి దేవస్థానం అపరాధ రుసుం కూడా విధించడం జరుగుతుందన్నారు. అందరూ కూడా ప్లాసిక్ నిషేధాన్ని వ్యక్తిగత బాధ్యతగా భావించి పూర్తి సహాయసహకారాలను అందించాలన్నారు. అందరి సమిష్టి కృషి వలన మాత్రమే క్షేత్రాన్ని ప్లాస్టిక్ రహిత ప్రదేశంగా మార్చగలం అని అన్నారు. ఈ సమావేశంలో దేవస్థాన రెవెన్యూ , పారిశుద్ధ్య, భద్రతా విభాగాల అధికారులు పలువురు సత్రాల యాజమాన్యం వారు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు కూటమి ప్రభుత్వం ఆర్థిక మెరుగుదలకు భరోసా

### చైర్మన్ మాజీ మంత్రి వర్యులు శ్రీ కిడారీ శ్రవణ్ కుమార్.





**అల్లూరి జిల్లా అనంతగిరి నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం ఎగువ శోభ పంచాయితీ బిసుపురం గ్రామంలో రైతులతో ఘనంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జీసిసి చైర్మన్ శ్రీ కిడారి శ్రవణ్ కుమార్. మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోరే ప్రభుత్వమని ఈ రోజు ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో ఉన్న చిన్న,సన్నకారు రైతులు అందరికీ సుమారుగా 70లక్షల మంది రైతులకు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిది తో ఇచ్చే 6000వేల రూపాయలతో పాటు గా రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి 14,000 రూపాయలు కలిపి మొత్తం 20,000 రూపాయలు మూడు దపాలుగా చేసి ప్రజలకు అందిస్తున్నారన్నారు. రైతులు బాగుంటే దేశం బాగుంటుందని రైతు సంక్షేమం అంటే దేశ సంక్షేమమని నమ్మే మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు బలంగా సంకల్పించి రైతులకు సాగు ఖర్చులు కోసం ప్రతి ఏడాదికి సుమారు 5000 వేల కోట్ల రూపాయల తో ఈ పథకం అర్హులు అందరికీ వర్తించేలా అమలు చేస్తున్నారన్నారు. అయితే గిరిజన ప్రాంతంలో ప్రతి ఒక్క రైతు సాగు ఖర్చులు నిమిత్తం ఈ పథకం సద్వినియోగ పరుచుకోవాలని కొన్ని అడపదడపా సాంకేతిక సమస్యలు ఉన్నా కూడా సచివాలయం సిబ్బంది తో మండల కూటమి నాయకులు మీ పరిధిలో వచ్చే సమస్యలు పరిష్కరించి అర్హులైన రైతులకు అందేలా కృషి చేయాలని అన్నారు. ఈ ఏడాది గిరిజన రైతులు కాఫీ పంటలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ వాటిని సమర్థవంతంగా నిర్మూలించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చామని త్వరలోనే బేరి బోరార్ వంటి కాఫీ పంటకు ఆశించే తెగులునీ పూర్తి స్థాయి లో నిర్మూలించే విధంగా ప్రణాళిక ఉంటుందని అన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు,మార్కెట్ అవసరాలు కూటమి ప్రభుత్వం సిద్ధం చేసిందని గిరిజన ప్రాంత రైతులు ఆర్థిక స్థితి మెరుగుదలకు కూటమి ప్రభుత్వం శిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ఈ జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిట్టం మురళి,:నాయకులు రామారావు,బుజ్జి బాబు, సింహాద్రి, మధు,మోహన్, చిన్న, అలాగే మండల తెదేపా అధ్యక్షులు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జి నరేంద్ర, నాయకులు మట్టం శ్యామ్, రంజిత్, బుజ్జి బాబు, దయనిది, రమేష్, రాజేష్,జోగులు, ఆనంద్,కూటమి నాయకులు అధికారులు, స్థానిక గిరిజన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేయాలి.



**యర్రగొండపాలెం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను కేంద్ర ప్రభుత్వం కుదించి నాలుగు చట్టాలుగా అమలు చేయాలన్న ఆలోచనను మానుకోవాలని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె వి కృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టాల వలన కార్మికుల మెడలకు ఉరి తాళ్ళుగా మారే అవకాశం ఉందని అన్నారు. అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయటం ఉపసంహరించుకోవాలని అన్నారు. మోడీ ప్రభుత్వం వెంటనే నాలుగు కోడ్ లను రద్దు చేయకుంటే కార్మిక రంగం, వ్యవసాయ రంగం, అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం డీటీ విజయభాస్కర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆవుల యోగయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే పీరా, అన్వర్ భాష, శ్రీను, లాలు, పిచ్చిరెడ్డి, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు సత్యాచారి, సుబ్బయ్య, పెయింటింగ్ యూనియన్ నాయకులు చెన్నకేశవులు, బచ్చు, భాష, ముఠా యూనియన్ నాయకులు కోటిరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పెల్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం.



**ఆలమూరు, నవంబర్ 26(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండల పరిధిలోని చొప్పెల్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పెల్ల పంచాయితీ సర్పంచ్ దంగేటి చంద్రకళ బాపనయ్య, ఆలమూరు డిసి చైర్మన్ మెర్ల గోపాలస్వామి, టిడిపి కొత్తపేట నియోజకవర్గ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి నైనాల శ్రీరామచంద్రమూర్తి, రిటైర్డ్ హెచ్ఎం గోరుగంతుల సీతారామ శర్మ తదితరులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగంగా, అన్ని వర్గాల హక్కులు, శ్రేయస్సును ప్రతిబింబించే పత్రంగా నిలిచిందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించడం, దాని విలువలను ఆచరణలో పెట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. అలాగే పంచాయతీ సెక్రెటరీ ఆర్ వెంకటలక్ష్మి దేవి మాట్లాడుతూ భారత రాజ్యాంగం రూపొందించి 76 సంవత్సరాలు పూర్తయిందని ఈ సందర్భంగా రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, గ్రామ పౌరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ నాయకులు

### ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్



**పుల్లల చెరువు నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం వెంకటరెడ్డి పల్లె గ్రామంలో అన్నపురెడ్డి వారి వివాహా వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ నవ వధూవరులను ఆశీర్వాదించిన వైఎస్ఆర్సిపి నాయ కులు పుల్లల చెరువు వైసిపి మండల కన్వీనర్ దోమకాల వెంకటేశ్వర్లు , దోర్నాల మండల కన్వీనర్ గంటా రవణారెడ్డి ,వైసీపీ ప్రకాశం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొర్లకుంట జానకి రఘు . రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి. వైస్ ఎంపిపి లిగంగుంట్ల రాములు . చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్తి రెడ్డి , పుల్లలచెరువు టౌన్ అధ్యక్షుడు కాసిం వలి, నాయకులు బాజీ,వైసిపి నాయకులు అన్నపురెడ్డి శివారెడ్డి ,కోటి రెడ్డి , తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కాపురం జిల్లాకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఈ ప్రాంత ప్రజలకు ఎంతో శుభ పరిణామం

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లాను ప్రకటించి ఆమోదం తెలిపిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలుపుతూ యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు బుధవారం టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ మార్కాపురం జిల్లా అవడం చాలా సంతోషకరమన్నారు చాలా ఏళ్ల కల సాకారం మార్కాపురం జిల్లాకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చినందుకు ఈ ప్రాంత ప్రజలకు ఎంతో శుభ పరిణామం తెలిపారు. యర్రగొండపాలెంలో కూటమి నాయకులు ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఎన్నో ఏళ్ల నాటి కలను సాకారం చేసిన సీఎం చంద్రబాబుకు ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటామన్న టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు , యర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి , శనగ నారాయణరెడ్డి, టౌన్ అధ్యక్షులు పేరుమాళ్ళ.మల్లికార్జున,కంచర్ల.సత్యనారాయణ, ,పుల్లలచేరువు మండల పార్టీ అధ్యక్షులు పోట్ల గోవిందు , త్రిపురాంతకం మండల పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్ , దోర్నాల మండల పార్టీ అధ్యక్షులు షేక్ మాబు , కొత్త మాసు సుబ్రహ్మణ్యం, మహేష్ నాయుడు, కాకర్ల కోటయ్య, మంత్రు నాయక్,గుమ్మ ఎల్లయ్య, కేసనపల్లి. మల్లికార్జున నెమలిపురి. సురేష్ చేదెల.నాగేశ్వరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి నాయకులు

### పుల్లలచెరువు మండల అధ్యక్షులు పోట్ల గోవిందు



**పుల్లల చెరువు నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం చెన్నంపల్లి గ్రామం లో పాతకోటి వెంకటేశ్వరరెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పుల్లలచేరువూ మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు పొట్ల గోవిందు ,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శనగ నారాయణ రెడ్డి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కాకర్ల కోటయ్య మండల సీనియర్ నాయకుడు రేంటపల్లి సుబ్బారెడ్డి, అలాగే పుల్లచెరువు సొసైటీ చైర్మన్ పతకోటి రామిరెడ్డి, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించరు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు చెన్నంపలి గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖండ భూమి



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దినోత్సవం సందర్బంగా కాంగ్రెస్. సిపిఎం నాయకులు పాలభిషేకం

**అల్లూరి జిల్లా అనంతగిరి అరకు ననవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రాష్టంలో గిరిజనులకు గుండె కాయ అయినా జి ఓ నెంబర్ 3. 1/70 చట్టం గిరిజన హక్కుల చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి అలాగే కూటమి రాష్ట్ర ప్రభుత్వం గిరిజన నిరుద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చాలి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ పాచి పెంట చిన్నస్వామి డిమాండ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వేలి నియోజకవర్గం అరకువేలి మండలంలో బుధవారం నాడు అరకు వేలి నియోజకవర్గము మండల కేంద్రములో భారత రాజ్యాంగా దినోత్సవము సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకము చేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పాచిపెంట చిన్నస్వామి మాట్లాడుతూ దేశ ప్రజలకు గిరిజనులకు హరిజనులకు భారతదేశ ప్రజానీకానికి భారత రాజ్యాంగా దినోత్సవము శుభాకాంక్షలు తెలియజేశారు న్యాయం అందరికీ న్యాయంగా అందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది బిజెపి పార్టీ కూటమి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యము కాపాడండి. సమాన న్యాయము ధర్మము సత్యము కాపాడండి. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన గిరిజన హక్కులు చట్టాలు పటిష్టంగా



అమలు చేయాలి గౌరవ ముఖ్యమంత్రి గారు నారా చంద్రబాబునాయుడు గారు గిరిజనులకు ఎన్నికలు ఇచ్చిన హామీ అమలు చేయాలి మెగా డీఎస్సీలో కూటమి రాష్ట్ర ప్రభుత్వము సరైన నిర్ణయం తీసుకోకపోవడం వలన ఆదివాసులకు చాలా అన్యాయం జరిగింది సుమారు నాలుగువేల ఉపాధ్యా పోస్టులు గిరిజనులకు దక్కకుండా పోవడం చాలా దురదృష్టకరము గిరిజనులకు గిరిజన ఉద్యోగ భద్రత చట్టం తీసుకురావాలి గిరిజన నిరుద్యోగులకు 100% రిజర్వేషన్ జీ ఓ నెంబర్ 3 ను చట్టబద్ధత కల్పించాలి ఐదో షెడ్యూల్ భూభాగంలో 1/ 70 చట్టం పటిష్టంగా అమలు చేయాలి పిసా చట్టం పటిష్టంగా అమలు చేయాలి అంటూ నినాదాలుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ జి ఓ నెంబర్ 3 చట్టబద్ధత పటిష్టంగా అమలు చేయాలని కూటమి తెలుగుదేశం. జనసేన. బిజెపి. పార్టీల గిరిజన నాయకులు గిరిజన సమస్యలపై స్పందించాలి ఇండియా కూటమి నాయకులు డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వారు 1/ 70 చట్టం అక్రమ కట్టడాలు ఎంత మందికి నోటీసులు ఇచ్చి ఉన్నారు ఎన్ని పరిష్కరించారు శ్వేత పత్రం విడుదల చేయాలని ఈ సందర్భంగా చిన్న స్వామి డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాంగి గంగాధర్ ఓబీసీ జిల్లాచైర్మన్ కన్నూరి ప్రవీణ్ డిఎల్ఓ అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు కోర్ర ప్రసన్నకుమార్ గిరిజన సంఘం మండల కార్యదర్శి పాంగిరామన్న సిఐటియు మండల కార్యదర్శి జన్ని భగత్ రామ్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కొర్రమితుల ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సోడేపల్లి ఐసు బాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థలు, యాజమాన్యాలు పేదల్ని ఆదుకోవడంలో ప్రత్యేక చొరవ చూపాలి : ప్రత్తిపాటి





ఐటీసీ సహా ప్రఖ్యాత కార్పొరేట్ కంపెనీలన్నీ పీ4లో భాగస్వాములైతే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి

వ్యవసాయ ఉత్పత్తులపై ఎక్కువ లాభాలు అర్జిస్తున్న ఐటీసీ, రైతులకు అండగా నిలవాలి : ఎంపీ లావు

ఐటీసీ, ఆసిస్ట్ స్వచ్ఛందసంస్థ ఏర్పాటు చేసిన ఘన, ద్రవ వ్యర్థాల సేకరణ, ప్లాంట్ నిర్వహణ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు.

**చిలకలూరిపేట నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** దేశంలోని ప్రఖ్యాత కార్పొరేట్ కంపెనీలు ప్రజారోగ్య రక్షణ అంశాలతో పాటు, పేదల్ని ఆదుకోవడం, వారికి చేయూత అందించడంలో ప్రత్యేక చొరవ చూపాలని, ప్రజల కష్టార్జితం నుంచే తమకు లాభాలు వస్తున్నాయనే నిజాన్ని కార్పొరేట్ కంపెనీలు గ్రహించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం ఆయన ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలుతో కలిసి ఐటీసీ మరియు ఆసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఘన, ద్రవ్య వ్యర్థాల ప్లాంట్ నిర్వహణ, చెత్త సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడారు స్వచ్ఛ..హరితాంధ్రప్రదేశ్ సాధనలతో భాగంగా వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసి, తిరిగి వినియోగించుకోవడంపై ప్రజలు ఆలోచన చేయాలని ప్రత్తిపాటి సూచించారు. చిలకలూరిపేట పట్టణంతో పాటు, నియోజకవర్గ వ్యాప్తంగా వ్యర్థాల సేకరణ నిత్యం పకడ్బందీగా జరుగుతోందన్న ప్రత్తిపాటి. రోజూ సేకరించే చెత్తను ఎప్పటికప్పుడు జిందాల్ ప్లాంట్ కు తరలిస్తున్నామన్నారు. ఐటీసీ సంస్థ సేవా కార్యక్రమాల్ని మరింత విస్తరించాలని, వారున్నస్థాయికి ఇలాంటివి సరిపోవన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చిన పీ4 లో ప్రతి కార్పొరేట్ సంస్థ భాగస్వామి అయితే, ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ కూడా కార్పొరేట్ సంస్థలు ప్రజా సంక్షేమానికి మరిన్ని నిధులు వెచ్చించేలా ప్రత్యేక చొరవ చూపాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. ప్రజలు అందించే చెత్తను రీ సైకిల్ చేసి, ఎరువులు తయారీ ఇతరత్రా వినియోగ అంశాలపై అన్నిశాఖల సిబ్బంది తప్పనిసరిగా అవగాహన పెంచుకోవాలన్నారు.

**తడి, పొడిచెత్తను విడిగా అందించడం ఆరోగ్య రక్షణలో భాగమని ప్రజలు గ్రహించాలి. :** ఎంపీ లావు ప్రభుత్వం కోట్లు ఖర్చు పెట్టి సీసీరోడ్లు, డ్రైనేజ్ లు నిర్మించినా, వాటిని పరిశుభ్రంగా ఉంచకపోతే ఉపయోగం ఉండదని, ప్రజలు వ్యర్థాల నిర్వహణను ఒక బాధ్యతగా భావించాలని ఎంపీ లావు కృష్ణదేవరా యలు సూచించారు. తడి, పొడి చెత్తను విడగొట్టి పారిశుధ్యకార్మికులకు అందించాలని, ఆ పని కాస్త కష్టమైనా ఆరోగ్యరక్షణ దృష్ట్యా, ప్రజలు తప్పనిసరిగా పాటించాలన్నారు. చెత్తను రీ సైకిల్ చేస్తున్న కంపెనీ లను ప్రభుత్వాలతో పాటు ప్రజలు ప్రోత్సహిస్తేనే రాష్ట్రం స్వచ్ఛత-శుభ్రతలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుం దన్నారు. వ్యవసాయరంగంపై ఎక్కువ లాభాలు పొందుతున్న ఐటీసీ సంస్థ రైతులకు అండగా నిలవాలని ఎంపీ లావు సూచించారు. కార్యక్రమంలో అసిస్ట్ సేవ సంస్థ నిర్వాహకులు జాస్టి రంగారావు, జాస్టి కిన్ను, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, ఐటీసీ అధికారులు బాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికల అక్రిడిటేషన్ సమస్యలపై సానుకూలంగా స్పందించిన సమాచార శాఖ డైరెక్టర్







**నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** జర్నలిస్టుల అక్రిడిటేషన్ వ్యవస్థలో జర్ణలిస్టులకు ఏర్పడిన అన్యాయాలు, కొత్త షరతుల వల్ల ఏర్పడిన తీవ్రమైన సమస్యలు, ఎంపానెల్‌మెంట్‌ను అక్రిడిటేషన్ కు అడ్డంకిగా మార్చిన వాటిపై అత్యవసర పునఃపరిశీలన మరియు సవరించిన మార్గదర్శకాలు జారీ చేయవలసిన అవసరం గురించి %-% నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (%చీూ=ూ%) ఆధ్వర్యంలో సమాచార శాఖ డైరెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్ కు వినతి పత్రం అందజేసిన చిన్న పత్రికల ఎడిటర్లు... అమరావతి / నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్) : జర్నలిస్టుల అక్రిడిటేషన్ వ్యవస్థలో జర్ణలిస్టులకు ఏర్పడిన అన్యాయాలు, కొత్త షరతుల వల్ల ఏర్పడిన తీవ్రమైన సమస్యలు, ఎంపానెల్‌మెంట్‌ను అక్రిడిటేషన్ కు అడ్డంకిగా మార్చిన వాటిపై అత్యవసర పునఃపరిశీలన చేసి సవరించి మార్గదర్శకాలు జారీ చేయాలని సుమారు 50 మంది స్మాల్ న్యూస్ పేపర్స్ యాజమాన్యాలకు కు సంబంధించిన వినతి పత్రాలను కలిపి నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (%చీూ=ూ%) ఫౌండర్ మరియు నేషనల్ ప్రెసిడెంట్ ఆఫ్ బండి సురేంద్రబాబు ఆధ్వర్యంలో స్మాల్ న్యూస్ పేపర్స్ ఎడిటర్లు బుధవారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెక్రటేరియట్ లోని మొదటి బ్లాకు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.. చిన్న పత్రికల యాజమాన్యాలు మరియు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (%చీూ=ూ%) ఇచ్చిన వినత పత్రంపై ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కె.ఎస్ విశ్వనాథన్ (ఐపిఎస్) స్పందిస్తూ చిన్న పత్రికలకు ఎలాంటి అన్యాయం జరగదని అందరికీ న్యాయం జరుగుతుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని తెలియజేశారు.. ఏ జిల్లాలో అయినా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ఆ జిల్లా సమాచార శాఖ అధికారులుతో మాట్లాడి వెంటనే పరిష్కారం అయ్యేటట్లు చేస్తానని ఆయన తెలియజేశారు. రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో కూడా అధికారులు చిన్న పత్రికలకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు స్వీకరిస్తారని వారు కూడా అందరూ అందుబాటులో ఉండేటట్లు చూస్తానని కమిషనర్ తెలియజేశారు.. అన్ని రికార్డులు సరిగా ఉన్న ప్రతి ఒక్కరికి అన్ని జిల్లాల్లో సర్కులేషన్ ఆధారంగా అక్రిడేషన్ లు జారీ చేస్తామని తెలియజేశారు.. జర్నలిస్టులు, చిన్న పత్రిక ఎడిటర్లు అందరూ డాక్యుమెంట్స్ ని జిల్లా, రాష్ట్ర కార్యాలయాల్లో సబ్మిట్ చేస్తే అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్లు జారీ చేస్తామని సానుకూలంగా స్పందించారు.. చిన్న పత్రికల సమస్యలపై సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ కు నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (%చీూ=ూ%) మరియు చిన్న పత్రిక ఎడిటర్లు ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో "వార్తా ప్రపంచం" చీఫ్ ఎడిటర్ బండి సురేంద్రబాబు, "అక్షర భూమి" ద్విభాషా దినపత్రిక ఎడిటర్ బిల్లా రాజు, "ప్రజాకాంక్ష" ఎడిటర్ పి. కృష్ణ, "భారత శక్తి" ఇంచార్జ్ ఈపిపి. కుమార్, "క్యాపిటల్ వాయిస్" ఎడిటర్ పి. బుచ్చిబాబు, "రాజధాని వాయిస్" ఎడిటర్ పూర్ణచంద్రరావు, "ప్రజా రిపోర్టర్" ఎడిటర్ రాజేష్, "ఆంధ్రరేఖ" ఎడిటర్ ఎం. వసంత్, "గుంటూరు నాడి" ఎడిటర్ ఏస్. భాస్కర్, "రఘురాం వార్తలు" ఎడిటర్ రఘురాం, "పల్నాడు వార్త" ఎడిటర్ మామిడి మహేష్, "ప్రజా పాలన" ఎడిటర్ పి. అప్పాజీ, "వజ్ర భారతి" ఎడిటర్ ఏడుకొండలు, "అనూష" తెలుగువారి పత్రిక ఎడిటర్ మాణిక్యరావు, "మా వారధి" తెలుగు దినపత్రిక ఎడిటర్ టి. లక్ష్మీదేవి, "పల్నాడు తెలుగు దినపత్రిక ఎడిటర్ శంకర్రావు, "అఖండ సూర్య" ఎడిటర్ వంగపాటి సురేఖ, "ఇదీ సంగతి" తెలుగు దినపత్రిక ఎడిటర్ కెవి రమణారెడ్డి, "కంజుల" తెలుగు మాసపత్రిక ఎడిటర్, "భారత శక్తి" తెలుగు దినపత్రిక ఎడిటర్ పెంటారెడ్డి, "ఉదయం" తెలుగు దినపత్రిక ఎడిటర్ సిరికొండ మరియా, "ఉదయించే సూర్యుడు" ద్విభాషా దినపత్రిక ఎడిటర్ యలమందరెడ్డి, "దళిత వికాసం" తెలుగు మాసపత్రిక ఎడిటర్ శ్యాం సుందర్, "వాగ్దేవి" తెలుగు మాసపత్రిక ఎడిటర్ కొల్లిపర నాగ కోటేశ్వరరావు, "ఈ సాయంత్రం" తెలుగు డైలీ ఎడిటర్ మాణిక్యరావు,"పవనిజం" తెలుగు దినపత్రిక ఎడిటర్ నజీర్ అహ్మద్ భాషా, "విజయ సారధి" తెలుగు దినపత్రిక ఎడిటర్ పి. వెంకటేశ్వర్లు, "కర్నూలు ప్రభ" తెలుగు దినపత్రిక ఎడిటర్ నజీర్ అహ్మద్ భాష, "సీమకిరణం" తెలుగు దినపత్రిక ఎడిటర్, "అప్ ల్యాండ్ టైమ్స్" ఎడిటర్ బండారు శ్రీనివాసరావు, "మాయావి" తెలుగు దినపత్రిక ఎడిటర్ కోలా లక్ష్మీపతి, "అఖండ భూమి" దినపత్రిక ఎడిటర్ ఎం. ఈశ్వరయ్య, "ఆదిత్య" దినపత్రిక ఎడిటర్ యార్లపాటి శ్రీధర్, "జనం ద విజన్" సాయంకాలం దినపత్రిక ఎడిటర్ వెంకటరమణమూర్తి, "న్యూస్ ఎక్స్ప్రెస్" తెలుగు దినపత్రిక ఎడిటర్ బాసూరి సాయి, "న్యూస్ ఫ్రెండ్" ఎడిటర్ మద్దినేని మానస, "యువతరం" తెలుగు దినపత్రిక ఎడిటర్ ఆర్. చంద్రశేఖర రావు. "రాయల్ స్టార్" తెలుగు దినపత్రిక ఎడిటర్ షేక్ అబ్దుల్ జలీల్, "మన తెలుగు పత్రిక" ఎడిటర్ జలీల్, "అక్షర కృష్ణ" ఎడిటర్ నాగేశ్వరరావు, "దూకుడు" మాస పత్రిక ఎడిటర్ విజయకుమార్, "తెలుగు వార్త" దినపత్రిక ఎడిటర్ ఎస్.కె జలీల్,"మహి" న్యూస్ ఎడిటర్ రామసుబ్బయ్య, విజయ సారథి స్టేట్ ఇన్చార్జి సిరివెళ్ల నాగరాజు, "జై జయం" సాయంకాల దినపత్రిక ఎడిటర్ వేణుగోపాలరావు "ఆంధ్ర రేఖ" బ్యూరో రాజేష్, ఎస్ కె న్యూస్ ఎడిటర్ సిరివెళ్ల గౌరీ పాల్గొన్నారు..

# అయ్యప్ప నామ స్మరణంతో మారు మ్రోగిన మదనంతపురం



అయ్యప్ప స్వామికి పూజలు చేస్తున్న స్వాములు

**తుగ్గలి నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** అయ్యప్ప నామ స్మరణముతో మదనంతపురం మారు మ్రోగిపోయింది. బుధవారం గ్రామంలో అయ్యప్ప స్వాములు "స్వామియే శరణం అయ్యప్ప" అని జపిస్తూ వినాయకుడికి, గురు స్వామికి అభిషేకం చేశారు. అయ్యప్ప స్వామి ను పండ్లతో, పూలతో అలంకరించారు. అప్పం, పాయసం వంటి పదార్థాలను నైవేద్యంగా పెట్టారు. అయ్యప్ప స్వామికి 16 రకాలైన అర్చనలతో పూజలు చేశారు.స్వామికి హారతి ఇచ్చి, ప్రదక్షిణలు చేసి పూజను ముగించారు. అనంతరం గ్రామంలో అయ్యప్ప స్వామి చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించారు. గ్రామానికి చెందిన అల్లాగే వల్లాగి భరత్ స్వామి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలో అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా గురు స్వామి కావలి నాగేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్ప స్వామి శరణం అంటూ నినాదాలతో భక్తులు ఊరేగింపులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురు స్వామి కావలి నాగేష్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని, అందువల్ల ప్రతి ఒక్కరు భక్తి భావాలు కలిగి అయ్యప్ప శరణం స్వామి అనే స్మరించుకుంటూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు అనుమన్న, గోవిందు, మహదేవ, భరత్, శేఖర్ స్వాములు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న అయ్యప్ప భక్తులు

# శ్రీ చైతన్యలో ఘనంగా ఫిట్ ఇండియా ప్రోగ్రాం.




**కాకినాడ నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ సర్పవరం శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఫిట్ ఇండియలో భాగంగా సి.పి.ఆర్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎ.జి.యం యం.వి.సురేష్ ఆధ్వర్యంలో కాకినాడ జోన్ రీజనల్ ఇన్చార్జ్ పి.గోపీనాథ్ అధ్యక్షతన ఐ.ఎస్.సి.సి.యం మరియు ఐ.ఆర్.సి.ఎఫ్ మరియు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీమాన్ వైద్యులు వై.కళ్యాణ చక్రవర్తి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ మరియు ట్రస్ట్ హాస్పిటల్ వైద్యులు ఎస్.సిహెచ్ రామ కృష్ణ,సాన ప్రవీణ్, స్వాతి మరియు నర్సింగ్ అసిస్టెంట్ మహాలక్ష్మి పాల్గొని విద్యార్థులకు సి.పి.ఆర్ చేసే విధానం మరియు దానియొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ప్రాణం యొక్క విలువ ఏంటి అనేది చక్కగా వివరించారు.అనంతరం విద్యార్థులు అందరూ సి.పి.ఆర్ ని చేసి నేర్చుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రాణం విలువ తెలుసుకోవాలని అది కాపాడడమే వైద్యులు భాద్యత అని మన పరిధిలో ఈ చిన్ని సి.పి ఆర్ లాంటి ప్రయత్నాలు చాలా అవసరం అని ఇలాంటి పరిస్థితుల్లో చాకచక్యంగా వ్యవహరించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డీన్ నవీన్ కుమార్,సీ బ్యాచ్ ఇంచార్జ్ సీతారాం,ఎస్ బ్యాచ్ ఇంచార్జ్ కృష్ణ, ఎ.ఒ.సురేంద్ర మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న సున్నిపెంట బండ్ల బజారుకు చెందిన యువతిని ఆదుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజన్న






**శ్రీశైలం నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** సున్నిపెంట బండ్ల బజారుకు చెందినయలకపాటి. రూతు మేరీగత కొంత కాలంగా అబ్డామినల్ మాస్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ గుంటూరులోని ఒమేగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆపరేషన్ అనివార్యం కావడంతో ఇప్పటికే ఆర్థిక పరిస్థితి అనుకూలించక ఇబ్బంది పడుతున్న చెందిన ఆ కుటుంబానిక శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అండగా నిలిచారు. మంగళవారం ఆత్మకూరు పార్టీ ఆఫీసు నందు గౌరవ ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారికి యలకపాటి. రూతు మేరీ తండ్రి యలకపాటి.ఆశీర్వాదం తమ ఆవేదనను వివరించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. తక్షణం స్పందించిన శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి %ూాజ% కోసం లెటర్ ఇచ్చి, వెంటనే అధికారులతో మాట్లాడి గంటల వ్యవధిలోనే ఆపరేషన్ కు అవసరమైన రూ.1.25 లక్షల ను ప్రభుత్వం తరపున మంజూరు చేయించారు. ఈ మేరకు ఆ కుటుంబమునకు విజయవాడలో శ్రీశైలం మండలం ఇంచార్జి అయినటువంటి %్%. యుగంధర్ రెడ్డి, %ూాజ% లెటర్ ను ఇప్పించారు. తమ ఆవేదనను అర్థం చేసుకొని గంటల వ్యవధిలోనే ఆపరేషన్ కోసం %ూాజ% మంజూరు చేసిన సీఎం నాయుడు తో, మంజూరు చేయించి ఆదుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారికి , మండల ఇన్చార్జి వై. యుగంధర్ రెడ్డి కి వై . రూతు మేరీ మరియు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. 11 వ బూత్ కన్వీనర్ అయినటువంటి చాట్ల.డేవిడ్ తన బూత్ లో అనారోగ్యంతో బాధపడుతున్న అమ్మాయిని , ఆ కుటుంబాన్ని తనే దగ్గర ఉండి %జవీ=ఖీ% ఫైల్ తయారు చేయించి, %మీూా% తో లెటర్ ప్యాడ్ ను ఇప్పించి విజయవాడ లోని సెక్రటేరియట్ నందు %జవీ=ఖీ% లెటర్ ను కూడా కూడా ఇప్పించడం జరిగింది.

# 76 వా భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం



**వెల్దుర్తి అక్టోబర్ 26 (అఖండ భూమి న్యూస్) :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో నిర్మాణమైన భారత వ్యవస్థకి దిశానిర్దేశాన్ని చూపిస్తూ ప్రపంచంలో అతి గొప్పదైన భారత 76 వా భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా వెల్దుర్తి మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులైన నాయకంటి గిడ్డయ్య మాదిగ . మాష పోగు బజార్ అన్న మాదిగ . వెల్దుర్తి మండల మాజీ జడ్పిటిసి ఐజయ్య మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతోపాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందగా.. జనవరి 26, 1950 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ సందర్భంగా ఏటా నవంబరు 26న రాజ్యంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారనీ తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు . వెల్దుర్తి మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జగ్గుల బజారు మాదిగ. వెంకటేశ్వర్లు. ఆటో దేవరాజు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ నందికొట్కూరులో ఏఐటీయూసీ నిరసన..

29 కార్మిక చట్టాల అమలుకు పోరాటం ముమ్మరం చేయాలి: ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వి. రఘురాం రఘు రామ్మూర్తి..




రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా రైతు%-%కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం నందికొట్కూరులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు భారీగా నిరసన చేపట్టారు. కార్మిక హక్కులను హరించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను తక్షణం రద్దు చేయాలని, రాజ్యాంగ బద్ధంగా పోరాడి కార్మికులు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు వి. రఘురాం మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమాన్ని దెబ్బతీసే విధంగా తీసుకొస్తున్న చట్టాలపై దేశవ్యాప్తంగా ప్రతిఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు.

# రైతన్నా మీకోసం కార్యక్రమంలో శాతన కోట గ్రామం లో పర్యటించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య..

అన్నదాత సుఖీభవ పథక లబ్ధిదారులను ఇళ్ల వద్ద కలసి ప్రభుత్వ మేలును వివరించిన ఎమ్మెల్యే..



**నవంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని శాతన కోట గ్రామంలో బుధవారం 'రైతన్నా మీకోసం' కార్యక్రమం వేడుకలా కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య గ్రామాన్ని సందర్శించి, రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అన్నదాతల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను గ్రామస్థులకు వివరించిన ఎమ్మెల్యే , ముఖ్యంగా అన్నదాత సుఖీభవ %-% నందికొట్కూరు పథకం, రైతు కుటుంబాలకు అందుతున్న మద్దతు, సబ్సిడీలు, వ్యవసాయ సంబంధిత సేవల మెరుగుదలకు చేస్తున్న కృషిని వివరించారు. గ్రామంలో ప్రతి రైతు ఇంటికి వెళ్లి వారి అభిప్రాయాలను ఆత్మీయంగా విన్న ఎమ్మెల్యే, పంట ఖర్చులు తగ్గించేందుకు, నీటి వనరుల అభివృద్ధికి, పంటల ధరల స్థిరీకరణకు ప్రభుత్వం ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులు చెప్పిన సమస్యలను సంబంధిత శాఖాధికారులకు వెంటనే తెలియజేసి పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, స్థానిక గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మీరు చిరంజీవిలా బంగీ జంపింగ్ చేయాలనుకుంటున్నారా.. మన దేశంలో బెస్ట్ ప్లేసెస్ ఇవే..







రోటీన్ లైఫ్ బోర్ కొడుతోంది.. డిఫరెంట్ గా జీవితంలో కొంత సమయం అయినా గడపాలని కోరుకుంటున్నారా... ఉత్తేజకరమైన సంఘటనలను అనుభవించాలనుకుంటే.. భారతదేశంలో మీకు అనువైన ప్రదేశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా దైర్యసాహస కార్యక్రమాలను ఇష్టపడేవారు బంగీ జంపింగ్ చేయాలనీ భావిస్తారు. అటువంటి వారు మన దేశంలో ఈ ప్రదేశాలను తప్పక సందర్శించాలి. ఇవి మీ ప్రయాణ ఆనందాన్ని రెట్టింపు చేస్తాయి. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు. అందరికీ కొత్త ప్రదేశాలకు వెళ్ళడానికి.. ప్రయాణం చేయడం అంటే ఇష్టమే. మీకు నచ్చిన ప్రదేశాలకు వెళ్ళడం వలన మీలోని ఒత్తిడిని, అలసటను తగ్గిస్తుంది. ప్రతి సంవత్సరం ప్రజలు వేసవి సెలవుల్లో కొత్త ప్రదేశాలకు ప్రయాణించాలని ప్లాన్ చేసుకుంటారు. కనుక మీరు కూడా ఈ సెలవులను చిరస్మరణీయంగా మార్చుకోవాలనుకుంటే.. భారతదేశంలో సాహసాలు చేసేందుకు అనువైన కొన్ని ప్రదేశాలను సందర్శించవచ్చు. అక్కడ మీ మనసును రిఫ్రెష్ చేయడమే కాకుండా..వాటిని గుర్తుచేసుకున్నప్పుడు మీ ముఖంలో చిరునవ్వు తెచ్చే అందమైన అనుభవాన్ని కూడా పొందుతారు.

1 / 7

భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది. భారతదేశంలో అనేక రకాల సాహస కార్యకలాపాలు నిర్వహించడానికి అనువైన ప్రదేశాలున్నాయి. పారాగ్లైడింగ్, రాఫ్టింగ్, బంగీ జంపింగ్, స్కూబా డైవింగ్ వంటి సరదా కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈరోజు మనం భారతదేశంలో బంగీ జంపింగ్ కోసం ఏ ప్రదేశాలను అన్వేషించవచ్చో తెలుసుకుందాం. భారతదేశంలోని ఈ 5 ప్రదేశాలు బంగీ జంపింగ్ కు ఉత్తమమైనవి. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ రిషికేశ్‌లో ఉంది.

2 / 7

రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు. రిషికేశ్ ప్రశాంతమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందడమే కాదు మీరు ఇక్కడ అనేక రకాల సాహస కార్యకలాపాలను కూడా చేయవచ్చు. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే మీరు ఇక్కడ బంగీ జంపింగ్‌ను కూడా ఆస్వాదించవచ్చు. భారతదేశంలోనే ఎత్తైన బంగీ జంపింగ్ ఇక్కడ జరుగుతుంది. దీని ఎత్తు 83 మీటర్లు. రిషికేశ్‌లో, శివపురి , మోహన్ చట్టి వంటి ప్రదేశాలలో బంగీ జంపింగ్ చేస్తారు.

3 / 7

లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు. లోనావాలా.. ముంబైలో నివసిస్తున్నా లేదా అక్కడికి వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే లోనావాలా పేరు ఖచ్చితంగా మీ పర్యటన జాబితాలో ఉండాలి. ఈ ప్రదేశం ఎంత అందంగా ఉంటుందో అంతే వినోద కార్యక్రమాలు కూడా జరుగుతాయి. ఈ ప్రదేశాన్ని సందర్శించడం ద్వారా మీరు ప్రశాంతతను అనుభవిస్తారు. మీరు ఇక్కడ బంగీ జంపింగ్ కూడా చేయవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ ఎత్తు 28 మీటర్లు. ఇక్కడ మీరు ఈ క్రీడను సురక్షితంగా ఆడేలా చేస్తారు. అందమైన దృశ్యాలను ఆస్వాదిస్తూ మీరు ఇక్కడ బంగీ జంపింగ్ చేయవచ్చు.

4 / 7

గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది. గోవాలో బంగీ జంపింగ్: గోవా బీచ్‌లు, పార్టీలకు ప్రసిద్ధి చెందింది. అయితే ఈ ప్రదేశంలో మీరు బంగీ జంపింగ్ కూడా ఆనందించవచ్చని మీకు తెలుసా. ఇక్కడ గ్రావిటీ జోన్‌లో, అంజునా బీచ్‌లో 35 మీటర్ల ఎత్తులో బంగీ జంపింగ్ జరుగుతుంది. దేశ విదేశాల నుంచి ప్రజలు బంగీ జంపింగ్ చేయడానికి ఇక్కడికి వస్తారు. ఈ బీచ్ బంగీ జంపింగ్ కు ప్రసిద్ధి చెందింది.

5 / 7

బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు. బెంగళూరులో సరదా బంగీ జంపింగ్: బెంగళూరు ఐటీ హబ్‌గా ప్రసిద్ధి చెందింది. అయితే ఆఫీసు సంస్కృతికి అతీతంగా, ఈ ప్రదేశం సాహస కార్యక్రమాలతో నిండి ఉంది. బంగీ జంపింగ్ కోసం పర్యాటకులు ఎల్లప్పుడూ ఇక్కడికి వస్తారు. ఇక్కడ బంగీ జంపింగ్ 25 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. ఇక్కడ బంగీ జంపింగ్ చేసే సరదా వేరు.

6 / 7

గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది. గురుగ్రామ్: గురుగ్రామ్‌లో కూడా బంగీ జంపింగ్ చేయవచ్చని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. గురుగ్రామ్‌లోని బ్యాక్‌యార్డ్ స్పోర్ట్స్ క్లబ్‌లో మీరు బంగీ జంపింగ్‌ను ఆస్వాదించవచ్చు. ఇక్కడ బంగీ జంపింగ్ 60 మీటర్ల ఎత్తులో జరుగుతుంది.

# ఈ టీ మీ ఆరోగ్యానికి సహజ సంజీవని.. ఉదయాన్నే తాగితే ఆ వ్యర్థాలన్నీ బయటకు



'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలవబడే ఏలకులు కేవలం వంటకాలకు రుచిని జోడించడమే కాకుండా, ఆరోగ్యానికి అమృతంలా పనిచేస్తాయి. పురాతన కాలం నుండి సాంప్రదాయ వైద్యంలో ఉపయోగించబడుతున్న ఈ సుగంధ ద్రవ్యం, టీ రూపంలో తీసుకుంటే శరీరాన్ని శుద్ధి చేసి, నోటి ఆరోగ్యం నుండి గుండె, కాలేయం వరకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఏలకుల టీ తయారీ విధానం, దాని అద్భుతమైన ఆరోగ్య లాభాలను తెలుసుకుని, మీ రోజువారీ జీవనంలో ఈ సహజ సంజీవనిని చేర్చుకోండి యాలకులను 'సుగంధ ద్రవ్యాల రాణి'గా పిలుస్తారు. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య అమెరికాలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. పురాతన కాలం నుండి వంట సాంప్రదాయ వైద్యంలో దీనిని ఉపయోగిస్తున్నారు. ఇది దాల్చిన చెక్క, జాజికాయ, లవంగాలు అల్లం వంటి వేడిని కలిగించే లక్షణాలను కలిగి ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తీపి రుచికరమైన వంటకాలకు రుచిని జోడిస్తుంది. అంతేకాదు ఈ కింది ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది.

**నోటి ఆరోగ్యానికి వరం**

ఏలకుల టీ నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది నోటి దుర్వాసనను తొలగించి, శ్వాసను తాజాగా, సుగంధంగా ఉంచుతుంది. యాంటీ బాక్టీరియల్ గుణాలు నోటిలో బ్యాక్టీరియా వృద్ధిని అడ్డుకుంటాయి, దంతాలు, చిగుళ్ల సమస్యలను తగ్గిస్తాయి.

**జీర్ణక్రియ సమస్యలకు పరిష్కారం**

ఈ టీ జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. భోజనం తర్వాత ఒక కప్పు టీ తాగితే కడుపు తేలికగా అనిపిస్తుంది.

**శరీర శుద్ధి, రోగనిరోధక శక్తి**

ఏలకుల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను నియంత్రించి, కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఈ టీ శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించి, కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు రోగనిరోధక శక్తిని పెంచి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి.

**బరువు నియంత్రణ, గుండె ఆరోగ్యం**

ఏలకుల టీ జీవక్రియను వేగవంతం చేసి, శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది, బరువు నియంత్రణకు సహాయపడుతుంది. అధిక పొటాషియం కంటెంట్ రక్తపోటును తగ్గించి, రక్తనాళాల ఒత్తిడిని నియంత్రిస్తుంది. రోజూ ఒక కప్పు టీ తాగడం హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**మానసిక ప్రశాంతతకు సహాయం**

ఏలకుల టీ మనసును ప్రశాంతంగా ఉంచుతుంది. ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారికి ఇది సహజ ఉపశమనం అందిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడి, మానసిక సంతోషాన్ని పెంచుతుంది.

**జాగ్రత్తలుజి**

ఏలకులు వేడి స్వభావం కలిగి ఉంటాయి కాబట్టి, అతిగా తీసుకోవడం వల్ల అసౌకర్యం కలగవచ్చు.

గర్భిణీ స్త్రీలు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడేవారు వైద్య సలహా తీసుకోవాలి.

అలెర్జీలు ఉన్నవారు తక్కువ మోతాదుతో ప్రారంభించి, శరీర స్పందనను పరిశీలించాలి.

# నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా



రాజ్యాంగ విలువలు ప్రతి పౌరుడి పద్ధతి%–%ప్రవర్తనకు దిశానిర్దేశం: ప్రిన్సిపల్ కే. రంగముని..

అయ్యప్ప స్వామికి పూజలు చేస్తున్న స్వాములు

నంద్యాల జిల్లా నందికొట్కూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ కే. రంగముని కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భారత రాజ్యాంగం ప్రపంచంలోని అత్యంత సమగ్ర, సమానత్వం%–%న్యాయం%–%స్వేచ్ఛలకు ప్రతీకగా నిలిచే గొప్ప రాజ్యాంగాలలో ఒకటి. ప్రతి పౌరుడు రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు తన విధులను నిజాయితీగా నిర్వర్తించడం సమాజ పురోగతికి ఎంతో అవసరం" అని అన్నారు. యువత రాజ్యాంగ విలువలను అర్థం చేసుకుని ఆత్మసాత్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజనీతి శాస్త్ర విభాగాధ్యక్షులు డాక్టర్ ఆర్. రఘుపతి రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ ప్రవేశిక ప్రాముఖ్యత, రాజ్యాంగ రూపకల్పన చారిత్రక నేపథ్యం, మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన అమూల్య సేవలను గుర్తుచేశారు. రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది రాయిలాంటిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం. అన్వర్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపల్ పి. రవి, చరిత్ర అధ్యాపకురాలు డాక్టర్ వి. చిట్టెమ్మ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, అంబేద్కర్ గారి సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, రాజ్యాంగ పరిరక్షణలో పౌరుల బాధ్యతలపై విశదీకరించారు. చివరగా ప్రోగ్రాం కన్వీనర్ అధ్యాపకులు, విద్యార్థులతో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ సమయంలో గోళ్లు కత్తిరిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే..!



మన ఇంట్లో పెద్దవాళ్లు తరచూ చెప్పే మాట.. రాత్రిపూట గోళ్లు కత్తిరించవద్దని.. ఇది ఒక సాధారణ సూచనలా అనిపించినా.. దీని వెనుక ఉన్న కారణాలు శాస్త్రం, ఆరోగ్యం, సంప్రదాయ విశ్వాసాలతో చాలా అనుబంధం కలిగి ఉంటాయి. ఈ అలవాటు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోవాలి. పురాతన నమ్మకాల ప్రకారం రాత్రిపూట కొన్ని చెడు శక్తులు ఎక్కువగా తిరుగుతాయట. ఆ సమయంలో గోళ్లు కత్తిరిస్తే ఆ శక్తులు మనకు కష్టాలు కలిగిస్తాయని అనుకునేవారు. కొందరు రాత్రిపూట చంద్రుడి శక్తి చాలా ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. గోళ్లు తీసేస్తే ఆ శక్తి తగ్గిపోతుందని కూడా భావించేవారు. శాస్త్రంలో కూడా రాత్రిపూట గోళ్లు కత్తిరించడం వల్ల శరీరం సమతుల్యత దెబ్బతింటుందని చెబుతారు. విద్యుత్ అందుబాటులో లేని రోజులలో రాత్రిపూట వెలుతురు చాలా తక్కువగా ఉండేది. అప్పుడు దీపాల వెలుతురులో గోళ్లు కత్తిరించడం ప్రమాదకరం. ఒక్కసారి తప్పుగా కత్తిరిస్తే వేళ్లకు గాయం అయ్యే అవకాశం ఉండేది. అందుకే రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదని చెప్పారు. ఇది పూర్తిగా భద్రతతో సంబంధం ఉన్న విషయం. సాయంత్రం అయ్యాక మన శరీరం నిద్రపోవడానికి తయారవుతుంది. రోజంతా పని చేసి అలిసిపోయిన శరీరం అప్పుడు రెస్ట్ తీసుకోవాలనుకుంటుంది. అలాంటి టైమ్‌లో పదునైన వస్తువులు పట్టుకోవడం, జాగ్రత్తగా చేయాల్సిన పనులు చేయడం మంచిది కాదు. గోళ్లు కత్తిరించడం అంటే చాలా శ్రద్ధగా చేయాల్సిన పని. అలసటగా ఉన్నప్పుడు సరిగ్గా చేయకపోతే ప్రమాదం జరిగే ఛాన్స్ ఉంది. గోళ్లు కత్తిరించినప్పుడు చిన్న చిన్న ముక్కలు కింద పడతాయి. వాటికి బ్యాక్టీరియా లేదా దుమ్ము అంటుకుని ఉండొచ్చు. పగటిపూట లైట్ లో అవి బాగా కనిపిస్తాయి కాబట్టి వాటిని తీసి పారేయొచ్చు. కానీ రాత్రిపూట మంచం మీద కూర్చొని గోళ్లు కత్తిరిస్తే అవి అక్కడే పడిపోతాయి. పొరపాటున అవి మనం తినే ఆహారంలో కలిసిపోయే ఛాన్స్ ఉంది. అలా జరిగితే ఆరోగ్యం పాడవుతుంది. అంతేకాదు ఆ గోళ్ల ముక్కలకు చీమలు, చిన్న పురుగులు కూడా వస్తాయి. రాత్రిపూట గోళ్లు కత్తిరించకూడదనే సలహా కేవలం మూఢనమ్మకం కాదు. దీనివెనుక భద్రత, పరిశుభ్రత, ఆరోగ్యం, శారీరక స్థితి అన్నీ మిళితమై ఉన్నాయి. పగటిపూట వెలుతురులో గోళు కత్తిరించడం వల్ల గాయాల ప్రమాదం తగ్గుతుంది. అదనంగా పరిశుభ్రంగా ఉండే అవకాశం కూడా ఎక్కువ. నేలపై కాగితం లేదా బట్టను పరచి ఆపై కత్తిరిస్తే గోళ్లు ఒక్కచోటే చేరుతాయి. మన పెద్దల సూచనను నిర్లక్ష్యం చేయకుండా వెలుతురు ఉన్న సమయంలో గోళ్లు కత్తిరించటం మంచి అలవాటు.

# జుట్టు రాలడం ఆగాలంటే ఈ నీళ్లు తాగాల్సిందే..! ఇది మంచి టానిక్ లా పని చేస్తుంది..!



ప్రతి ఒక్కరికి ఆరోగ్యంగా మెరిసే జుట్టు కావాలని ఉంటుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం, పెరగకపోవడం, బలహీనత వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో సహజమైన మునగ ఆకుల నీరు బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తాగడం వల్ల జుట్టు బలంగా మారుతుంది. మునగ ఆకులు విటమిన్ %ూ, జ, జు, దీ% లను అందిస్తాయి. ఇందులో ఐరన్, జింక్, అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. ఇవి అన్ని కలిసి జుట్టు మూలాలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఆకులలో ఉండే పోషకాలు జుట్టు ఎదుగుదలకు అవసరమైన సహజ మార్గం అందిస్తాయి. మునగ గింజలు కూడా శక్తివంతంగా పనిచేస్తాయి. మునగ ఆకుల నీటిని తాగడం వల్ల శరీరానికి శక్తి వస్తుంది. జీర్ణక్రియ మెరుగవుతుంది. తల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. జుట్టు బలంగా, మెత్తగా, ప్రకాశవంతంగా మారుతుంది. తలలో కొత్త జుట్టు మొదలవుతుంది. ఇది సాధారణంగా రసాయనాలు వాడకుండా చక్కగా పెరిగే సహజ మార్గం. గుప్పెడు తాజా మునగ ఆకులను తీసుకొని శుభ్రంగా కడగాలి. వీటిలో ఉండే మురికి తొలగించాలి. తరువాత రెండు కప్పుల నీటిని మరిగించాలి. నీరు మరిగిన తర్వాత అందులో ఆకులను వేసి 10 నిమిషాలు ఇంకా మరిగించాలి. తరువాత వడకట్టి నీరు చల్లార్చి తాగాలి. దీనిని ఖాళీ కడుపుతో తీసుకుంటే బాగా పని చేస్తుంది. మునగకాయలను చిన్న ముక్కలుగా రెండు కట్ చేసుకోవాలి. ఇప్పుడు రెండు కప్పుల నీటిని మరిగించి అందులో ఈ ముక్కలు వేసి 10 నిమిషాలు మరిగించాలి. తరువాత వడకట్టి చల్లబర్చాలి తాగాలి. ఉదయం ఖాళీ కడుపుతో తాగాలి. ఒక కప్పుతో మొదలుపెట్టి, క్రమంగా రెండు కప్పుల వరకు తీసుకోవచ్చు. రుచి సరిగా అనిపించకపోతే తేనె లేదా నిమ్మరసం కొద్దిగా వేసుకోవచ్చు. దీన్ని వారంలో మూడుసార్లు తాగినా సరిపోతుంది. క్రమంగా రెండు నెలలు తాగితే మంచి ఫలితాలు కనిపిస్తాయి. మునగ నీటిని తాగడమే కాకుండా.. తల కడుక్కోవడానికి కూడా వాడొచ్చు. తలపై ఈ నీటిని పోస్తే తల చర్మం చల్లగా ఉంటుంది. దీంతో తలలో రక్త ప్రసరణ మెరుగవుతుంది. జుట్టు బలంగా మారుతుంది. మునగ నీటిలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలో ఉన్న విషాలను బయటకు పంపుతుంది. చర్మానికి మెరుపు తీసుకువస్తుంది. జుట్టు ఎదుగుదల క్రమంగా మెరుగవుతుంది.

## ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు చెక్ పెట్టొచ్చు..!



అరటి పండు తిన్నాక మిగిలే తొక్కను చాలా మంది వ్యర్థంగా వదిలేస్తారు. కానీ అది జుట్టు సంరక్షణలో అద్భుత ఫలితాలు ఇస్తుంది. సహజంగా దొరికే ఈ తొక్కను సరైన రీతిలో వాడితే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. తల చర్మానికి పోషణ ఇస్తూ కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. అరటి పండు తిన్నాక మిగిలిపోయే తొక్కను చాలా మంది విసిరేస్తారు. కానీ అదే తొక్క జుట్టుకు అద్భుతంగా పనిచేస్తుంది. సరైన రీతిలో వాడితే ఇది జుట్టు రాలడాన్ని తగ్గించటమే కాకుండా కొత్త జుట్టు పెరగడంలో సహాయపడుతుంది. ఆరోగ్యంగా జుట్టు పెరగాలంటే దీన్ని ఉపయోగించడం మంచిది.

**అరటి తొక్కలో చాలా పోషకాలు**

పొటాషియం.. ఇది తలపై తేమను నిలుపుతుంది. తల చర్మం పొడి కాకుండా ఉండేలా చూస్తుంది.

**మెగ్నీషియం.. ఇది తల చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది.**

విటమిన్ ఇవి జుట్టు ఫోలికల్స్ కు బలం ఇస్తాయి.

ఇవి జుట్టు రాలే సమస్య తగ్గించడంలో సహాయపడతాయి.

**హెయిర్ మాస్క్**

పండిన అరటి తొక్క 1, కొబ్బరి నూనె 1 టీస్పూన్, తేనె 1 టీస్పూన్. ఈ మూడు పదార్థాలను బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు పట్టించి 30 నిమిషాలు ఉంచాలి. తర్వాత తల శుభ్రంగా కడగాలి. ఇది తలకు పోషణ అందించి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

**అరటి తొక్క వాటర్ వాష్**

అరటి తొక్క 1, నీరు 2 కప్పులు. అరటి తొక్కను నీటిలో 10 నిమిషాలు మరిగించాలి. చల్లారిన తర్వాత ద్రవాన్ని వడకట్టాలి. ఈ నీటిని చల్లార్చి తల కడిగిన తర్వాత చివరిగా తలపై పోయాలి. ఇది తల చర్మాన్ని తేమగా ఉంచుతుంది. జుట్టు మెత్తగా మారుతుంది.

**అరటి తొక్కతో ఆయిల్**

అరటి తొక్క 1, కొబ్బరి లేదా ఆలివ్ నూనె అర కప్పు. ఒక చిన్న పాత్రలో నూనె వేడి చేయాలి. అందులో తొక్క వేసి 10 నిమిషాలు మరిగించాలి. మరిగిన తరువాత వడకట్టి ఒక సీసాలో నిల్వ చేయాలి. ఈ నూనెను తలకు అప్లై చేసి అరగంట తర్వాత తల కడిగితే జుట్టు కాంతివంతంగా మారుతుంది. మీ తల చర్మం సున్నితంగా ఉంటే.. ఈ నూనెను మొదట కొద్దిగా పరీక్షించి చూడటం మంచిది. ఈ నూనెను ఉపయోగించే ముందు చల్లబరచాలి. సాధారణంగా వారానికి ఒక్కసారి ఈ నూనెను వాడితే సరిపోతుంది. అంతకంటే ఎక్కువగా ఉపయోగించాల్సిన అవసరం లేదు. కేవలం అరటి తొక్కతో ఇంట్లోనే తక్కువ ఖర్చుతో జుట్టు సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. దీనిలో రసాయనాలు లేవు, సైడ్ ఎఫెక్ట్లు కూడా ఉండవు. కొద్దికాలం పాటు క్రమంగా వాడితే జుట్టులో మంచి మార్పు కనిపిస్తుంది. ఈ పదార్థాలు సహజమైనవే అయినా..